Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 76 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 17-3-2025 పేజీలు : 12 వెల : 2/-

## నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం



నార్త్ మెసిడోనియాలోని తూర్పు ప్రాంత పట్టణం కొకానిలో ఆదివారం తెల్లవారు జామున ఒక నైట్‌క్లబ్‌లో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 51 మంది వ్యక్తులు దుర్మరణం చెందినట్లు, 100 మందికి పైగా గాయపడినట్లు దేశీయాంగ శాఖ మంత్రి పాంచె తొష్కోవ్స్కీ మీడియా గోష్ఠిలో వెల్లడించారు. పల్స్ నైట్‌క్లబ్‌లో ఒక స్థానిక పాప్ బృందం కచేరి సమయంలో తెల్లవారు జామున సుమారు 2.35 గంటలకు మంటలు ప్రజ్వరిల్లాయని తొష్కోవ్స్కీ తెలిపారు. మండే స్వభావం కలిగిన వస్తువులు వాడడం వల్లే సీలింగ్‌కు నిప్పు అంటుకుందని ఆయన చెప్పారు. క్లబ్‌లో గందరగోళ దృశ్యాలు వీడియోలో కనిపించాయి.

మిగతా 2లో



## గ్రూప్ 1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి:ఎంఎల్‌సి కవిత

గ్రూప్ 1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల్లో జరిగిన అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థుల ప్రతినిధులు ఆదివారం నాడు ఎంఎల్‌సి కవితను కలిసి చర్చించారు. శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు

మిగతా 2లో

# మాటిచ్చా.. ఎయిర్‌పోర్ట్ తెచ్చా



**ఉమ్మడి వరంగల్ : లోక్‌సభ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగానే వరంగల్ జిల్లాకు ఎయిర్‌పోర్ట్ తీసుకొచ్చామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రింగ్ రోడ్డుతో పాటు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా రప్పించుకోగలిగామని తెలిపారు. జయశంకర్ సార్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. "ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కెసిఆర్ నాపైకి పిల్లకాకులను ఉసిగొల్పుతున్నారు.. దమ్ముంటే నువ్వేరా.." అంటూ రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం జనగామ జిల్లా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం, శివునిపల్లి లో జరిగిన 'ప్రజాపాలన - ప్రగతి బాట' వేదిక నుంచి కెసిఆర్ గత పాలనపై ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రూ.800 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. కెసిఆర్ కుటుంబ పాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పుల ఊబిలో పడిందన్నారు. విద్యుత్ శాఖ, సింగరేణి సంస్థలకు బకాయిలు పెట్టారన్నారు.గత సర్కార్ చేసిన అప్పులకు అసలు, మిత్తి రూ.1.53 లక్షల కోట్ల అప్పు బ్యాంకులకు చెల్లించామని అన్నారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని వ్యాఖ్యానించారు. అధికారం పోయిందని మాజీ సిఎం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి రాకుండా 15 నెలల్లో రూ. 58 లక్షల జీతం తీసుకున్నారని అన్నారు. కెసిఆర్ పాపాల భైరవుడని, నోరు విప్పితే అబద్ధాలు చెప్పేటోడు, పీకలదాకా తాగేటోడు, లక్ష కోట్లు దోచుకున్నోడు జాతిపిత ఎలా అవుతాడని ఎద్దేవా చేశారు.**

గాంధీజీ సాధారణ జీవితాన్ని గడిపారని, కెసిఆర్ మాత్రం వందల ఎకరాల ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని దుయ్యబట్టారు. తెలంగాణకు జాతిపిత అయ్యే అర్హతలు కొండాలక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఉన్నాయని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ప్రారంభంలో గవర్నర్ ప్రసంగంలో చెప్పింది ఇంటర్వెల్ మాత్రమేనని, బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో కెసిఆర్ పాపాల చిట్టాను విప్పుతానని అన్నారు. సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు తాడిచెట్టులా పెరిగాడు కానీ ఆయనకు ఆవగింజంత తెలివిలేదని వ్యాఖ్యానించారు. కడియం శ్రీహరి తన కోరిక మేరకే కాంగ్రెస్‌లోకి చేరారని, ఆయనకు నియోజకవర్గ అభివృద్ధి తప్పా వేరే ఆలోచన లేదన్నారు. తన సొంత పనులకు పైరవీ చేయని నిజాయితీగల నాయకుడు కడియం శ్రీహరి అని అన్నారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నామని, రూ.46 కోట్లతో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, రూ.148 కోట్లతో దేవాదుల కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం, రూ.38 కోట్లతో పంచాయతీరాజ్ బిటి రోడ్ల నిర్మాణం, రూ.5 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం, స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామపంచాయతీని మునిసిపాలిటీగా అప్‌గ్రేడేషన్, రూ.24 కోట్లతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మారుమూల తండాలకు రోడ్లు, బంజారా భవన్ నిర్మాణం, రూ.102 కోట్లతో మహిళా శక్తి పథకం ద్వారా ఆర్‌టిసి బస్సులు, బ్యాంక్ లింకేజీ లోన్లు, రూ.12 కోట్లతో 5 సబ్‌స్టేషన్లు, డివిజనల్ ఆఫీస్ నిర్మాణం, రూ.250 కోట్లతో 5 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రూ.35 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపడుతున్నట్లు తెలిపారు. తాను ఓట్లు అడగటానికి ఇక్కడికి రాలేదని, అభివృద్ధి కోసమే వచ్చానని తెలిపారు. కడియం శ్రీహరిని బలపరచాలని ప్రజలను సిఎం పిలుపునిచ్చారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి గురించి ఎంత చెప్పినా తక్కువేనని, ఆయన పట్టువదలని విక్రమార్కుడని వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను అప్పుల్లో ముంచిందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడు ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని, కానీ కెసిఆర్ రెండుసార్లు అసెంబ్లీకి వచ్చి ఆయన మాట్లాడితే ముత్యాలు రాలుతాయన్నట్లు కనీసం నోరు తెరవకుండా వెళ్లిపోయారన్నారు. కెటిఆర్, హరీశ్‌రావు చెప్పే సొల్లు మాటలను ప్రజలు ఖాతరు చేయరన్నారు. ఎన్నికల్లో ప్రజలు చెంపపెట్టులాంటి తీర్పునిచ్చినా బిఆర్ఎస్ నాయకులకు సిగ్గురాలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయన్నారు. పంటలు ఎండిపోవడం కాంగ్రెస్ తప్పుకాదని, గత ప్రభుత్వానిదేనని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇంటింటికీ ఒక్కో ఉద్యోగం అని రంగుల ప్రపంచం చూపించిన కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశారని, కానీ తమ ప్రజా ప్రభుత్వం 15 నెలల వ్యవధిలోనే 57 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. పరీక్షలు రాయకుండానే పేపర్లు లీకైన చరిత్ర బిఆర్ఎస్‌ది అన్నారు. తాము ఉద్యోగాలిస్తుంటే కళ్లల్లో

మిగతా 2లో

- అసెంబ్లీలో కెసిఆర్ పాపాల చిట్టా
- విప్పుతా నాపై పిల్ల కాకులను ఉసిగొల్పుడు కాదు.. దమ్ముంటే
- నువ్వు రా.. లక్ష కోట్లు దోచుకున్నోడు జాతిపిత ఎట్లయితడు?
- బిఆర్ఎస్ వల్లే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం
- హరీశ్‌రావుకు ఆవగింజంత తెలివి లేదు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## విమర్శలు ప్రజాస్వామ్యానికి ఆత్మ.. స్వాగతిస్తా

**న్యూఢిల్లీ:** విమర్శలు అనేవి ప్రజాస్వామ్యానికి ఆత్మలాంటివని ప్రధాని నరేంద్ర మోడీ అభిప్రాయపడ్డారు. అందుకే తాను వాటిని ఎప్పటికీ స్వాగతిస్తానని, అయితే విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని తెలిపారు. అమెరికాకు చెందిన కృత్రిమ మేధ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ పాడ్‌కాస్ట్‌లో మోడీ అనేక అంశాలను స్పృశించారు. తన శక్తి ఈ దేశంలోని 140 కోట్ల మంది భారతీయులలో దాగి ఉందని, తాను ప్రపంచాధినేతలతో కరచాలనం చేసినప్పుడు 140 కోట్ల మంది భారతీయులు చేస్తున్నట్టుగానే భావిస్తానని తెలిపారు. తన బాల్యం మొత్తం పేదరికంలోనే గడిచిందని, నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలకు వెళ్లినప్పుడు బూట్లను తళతళా మెరిపించేందుకు స్కూల్లో వాడిపడేసిన సుద్ద ముక్కలను సేకరించి వాడుకునేవాడినని పేర్కొన్నారు. అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్‌తో తనకు పరస్పర విశ్వాసం ఉందని ప్రధాని మోడీ అన్నారు. తాము ఉభయులూ తమ జాతీయ ప్రయోజనాలను అన్నిటికంటే ఎక్కువగా భావిస్తున్నందువల్లనే ఇద్దరమూ బాగా కనెక్ట్ అవుతున్నామని మోడీ తెలిపారు. డోనాల్డ్ ట్రంప్ రెండో టర్మ్‌లో చాలా ధైర్యంగా అమెరికా ఫస్ట్‌సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని మోడీ ప్రశంసించారు. ట్రంప్‌ను ధైర్యవంతుడిగా, సొంతంగా నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా, అమెరికా పట్ల అచంచలమైన అంకితభావం ఉన్నవ్యక్తిగా కొనియాడారు. 2024 అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ట్రంప్ పై ఓ దుండగుడు కాల్పులు జరిపినప్పుడు కూడా ఇదే స్ఫూర్తి కన్పించిందని ఆయన అన్నారు. ట్రంప్‌కు స్పష్టమైన విజన్, రోడ్ మ్యాప్ ఉందని, ప్రతి ఒక్కటీ ఆయన కోరుకున్న లక్ష్యాల వైపు నడుపుతుందన్న విశ్వాసాన్ని మోడీ వ్యక్తం చేశారు. ట్రంప్ బలమైన, సమర్థులైన గ్రూప్ ను ఏర్పాటు చేసుకున్నారని వారంతా ట్రంప్ దార్శికతను అమలు చేసే సామర్థ్యం కలిగిన వారని తాను భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఇటీవల అమెరికా

మిగతా 2లో



## ఒయులో నిరసనలకు నిషేధ విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే: కెటిఆర్

ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలకు నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఉత్తర్వులు విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన అందిస్తామని ఏడో గ్యారెంటీగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే ఆ హామీని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరసన తెలిపే హక్కును రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఉస్మానియా

మిగతా 2లో

## ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ప్రభుత్వ టెండర్ల ఖరారులో నాలుగు శాతం రిజర్వేషన్లు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కర్ణాటక క్యాబినెట్ కర్ణాటక పారదర్శకత ప్రజా సేకరణ చట్టానికి సవరణను ఆమోదించింది. ఈ కొత్త సవరణలో ముస్లిం కాంట్రాక్టర్లకు టెండర్లలో నాలుగు శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టింది. ఈ విదానంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన ట్వీట్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. "కర్ణాటకలో

మిగతా 2లో

## తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది:మంత్రి బండి సంజయ్



తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్,

మిగతా 2లో

## డికె అరుణ ఇంట్లోకి చొరబడిన దుండగుడు



2

## అబద్ధాలకు రేవంత్ బ్రాండ్ అంబాసిడర్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు మండిపడ్డారు. కెసిఆర్ 10 ఏళ్లు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. రానే రాదు అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి చావు కోరే రేవంత్ రెడ్డికి సంస్కారం ఉందా..? అని ప్రశ్నించారు. కెసిఆర్‌ను మార్చురీకి వెళ్ళాలి అని కోరుకున్న రేవంత్ ఒక్కో రోజులోనే మాట మార్చి బిఆర్ఎస్ పార్టీని అన్నానని అన్నారని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ విషయంలో, ఫార్మా సిటీ భూముల విషయంలో రోజుకో మాట మార్చారని గుర్తు చేశారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్‌ను మార్చురీకి పంపుతా అనడం ఏంటి..? అని నిలదీశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని కెసిఆర్ గౌరవించారనే విషయాన్ని

మిగతా 2లో

# మాటిచ్చా.. ఎయిర్‌పోర్ట్ తెచ్చా

శ్రీహరి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో వరంగల్‌ను హైదరాబాద్‌తో సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. రాణి రుద్రమ, సమ్మక్క–సారక్క ఏలిన ప్రాంతమని, వరంగల్‌ను పర్యాటకపరంగా మరింత తీర్చిదిద్దాలని సిఎంను కోరారు. కాంగ్రెస్ ఎప్పుడూ ఇచ్చిన మాట తప్పలేదని, ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దృఢసంకల్పంతో ముందుకెళుతున్నారని అన్నారు.

ఎంఎల్ఎ కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రజల ఆదరాభిమానాలతో గెలిచిన తాను స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్షంగా కాంగ్రెస్‌లో చేరానని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క సంవత్సరంలోనే రూ.800 కోట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఈ పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, సిఎం ప్రత్యేక నిధులతో మరిన్ని ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. గత పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలే తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. రేవంత్‌రెడ్డికి టెస్ట్‌మ్యాచ్, వన్డే మ్యాచ్ అయిపోయిందని, బిఆర్ఎస్ నేతలతో టి20 మ్యాచ్ ఆడుతున్నారని వ్యాఖ్యానించారు.

వరంగల్ ఎంపికడియం కావ్య మాట్లాడుతూ.. క్రీమీలేయర్‌ను తిరస్కరిస్తూ తీర్మానాన్ని పంపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది అన్నారు. బూటకపు గుజరాత్ మోడల్ కాకుండా తెలంగాణను మోడల్‌గా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల స్కూల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ అంటే సిఎంకు ప్రత్యేక అభిమానం ఉందని, మామునూరు ఎయిర్‌పోర్ట్ తీసుకొచ్చారని, ఢిల్లీకి వెళ్లి ఒత్తిడి తీసుకొచ్చి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాధించుకున్నామని అన్నారు. 15 ఏళ్లలో స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కేవలం 15 నెలల్లోనే స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధికి పనులు తీసుకొచ్చి కడియం శ్రీహరి తన మార్క్‌ను చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బలరాంనాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్‌ఎలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు, యశస్వినిరెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, వేం నరేందర్‌రెడ్డి, ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఝాన్సీరెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్, జిల్లా అధికారులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విమర్శలు ప్రజాస్వామ్యానికి ఆత్మ.. స్వాగతిస్తా

పర్యటనలో ఆ బృందం సభ్యులను తాను కలిసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. తనపై కాల్పులు జరిగినా, ట్రంప్ చెక్కుచెదరకుండా తన జీవితం తన దేశం కోసమే అన్న అంకిత భావంతో ఉన్నారు. ఇది ఆయన అమెరికా ఫస్ట్ అన్న స్ఫూర్తికి అద్దం పట్టింది అన్నారు మోదీ. తాను భారతదేశము ముందు అనే భావనను నమ్మినట్లే ఆయన విశ్వాసం కన్పించిందని అందుకే తాము బాగా కనెక్ట్ అవుతామని ప్రధాని మోదీ తెలిపారు.

పొరుగు దేశమైన పాకిస్తాన్ తో శాంతి కోసం భారతదేశం చేసిన ప్రతి ప్రయత్నానికి అటునుంచి శతృత్వం, ద్రోహమే ఎదురైందని ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ముందైనా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగు పరచుకోడానికి ఆదేశ నాయకత్వం ప్రయత్నిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉభయదేశాల మధ్య సంబంధాలు కొత్తగా చిగురించాలనే భావనతోనే 2014లో ప్రధానిగా తన తొలి ప్రమాణ స్వీకార సభకు పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించానని గుర్తుచేశారు. పాక్‌తో శాంతి కోసం చేసిన ప్రతి ప్రయత్నానికి ద్రోహం, శతృత్వంతో కూడిన ఎదురు దెబ్బలే ఎదురయ్యాయన్నారు. పాకిస్తాన్ లో సామాన్యప్రజలు శాంతినే కోరుతున్నారని తాను నమ్ముతున్నానన్నారు. తాను సార్క్ దేశాల నేతలశిఖరాగ్ర సభ ఏర్పాటు చేసినప్పుడు ప్రపంచ దేశాలు హర్షించాయని, పాకిస్తాన్ మాత్రం మైత్రీ బంధాన్ని కొనసాగించేందుకు తగిన కృషిచేయలేదని ప్రధానిమోదీ పేర్కొన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తనకు జీవితం లో విలువలు నేర్పిందని,క్రమశిక్షణ నేర్పిందని, దీనిని తాను అదృష్టంగా భావిస్తున్నానని మోదీ అన్నారు. దేశమే అత్యున్నతమైనదని, దేశానికి, ప్రజలకు సేవ చేయడం దేవుడికి సేవచేయడం లాంటిదని ఆర్ ఎస్ ఎస్ బోధిస్తుందని. ఇంత పవిత్రమైన సంస్థలనుంచి విలువలు పొందడం తన అదృష్టమని ప్రధాని అన్నారు. ఆర్ఎస్ఎస్ వంటి గొప్ప, స్వచ్ఛంద సంస్థ ప్రపంచంలో మరొకటి లేదన్నారు. ఆర్ఎస్ఎస్‌కు అనుబంధ సంస్థ విద్యాభారతి 25 వేల స్కూళ్ల ద్వారా కోట్లాది మంది విద్యార్థులకు చాలా తక్కువ ఫీజుతో విద్యాబోధన చేస్తోందన్నారు. అలాగే సేవాభారతి, వనవాసి కల్యాణ్ ఆశ్రమం, భారతీయ మజ్దూర్ సంఘ్ వంటి సంస్థల కృషిని ప్రశంసించారు.

2002లో గోధ్రా ఉదంతం తర్వాత జరిగిన అల్లర్లపై తన వ్యతిరేకులు, అప్పట్లో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తనని శిక్షించాలనుకున్నాయన్నారు. అయితే కోర్టులు తనని నిర్దోషిగా తేల్చాయన్నారు. గోధ్రా కంటే ముందు గుజరాత్‌లో చిన్నచిన్న విషయాలకు కూడా అల్లర్లు జరిగేవి. గాలిపటాల పోటీలో, సైకిళ్లు ఢీకొన్నప్పుడు కూడా మత ఘర్షణలు జరుగుతుండేవి. గుజరాత్‌లో 1969లో జరిగిన మతఘర్షణలైతే ఆరు మాసాలపాటు కొనసాగయని అన్నారు. గుజరాత్ అసెంబ్లీకి తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన మూడు రోజులకే గోధ్రా రైలు దగ్ధం ఘటన జరిగిందన్నారు. గోధ్రాయే ఘోరమైన అల్లర్లు అనుకుంటే కాందహార్ హైజాక్, పార్లమెంటు మీద దాడి, ముంబై ఉగ్రదాడులు ఏమైనా తక్కువవా అని ఆయన నిలదీశారు.

ప్రతి ఒక్కరూ శాంతినే కోరుకుంటారు. అవాంఛనీయ ఘటనలు జరగాలని ఎవరూ కోరుకోరని మోడీ తెలిపారు. గత 22 ఏళ్లలో గుజరాత్‌లో అల్లర్లు జరుగకపోవడం మీరు చూడొచ్చన్నారు. అల్లర్ల తర్వాత తన ఇమేజ్‌ను దెబ్బతీయడానికి కుట్రలు జరిగినా, కోర్టులు తనను నిర్దోషినని తేల్చాయన్నారు. స్వతంత్రంగా, నిష్పాక్షింగా ఉండే భారతీయ ఎన్నికల సంఘాన్ని ప్రధాని మోడీ కీర్తించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన ఇండియాలో జరిగిన ఎన్నికల ప్రక్రియను గ్లోబల్ కమ్యూనిటీ విశ్లేషించాలి, అధ్యయనం చేయాలన్నారు. 2024 భారత సార్వత్రిక ఎన్నికల గురించి చెబుతూ ఉత్తర అమెరికా కన్నా రెట్టింపు జనాభా, యూరోపియన్ యూనియన్ మొత్తం జనాభా కన్నా ఎక్కువగా 98 కోట్ల మంది ఓటర్లు నమోదు చేసుకున్నారన్నారు. మే నెల మండు టెండలను కూడా లెక్కచేయకుండా కొన్ని ప్రాంతాల వారు బయటికి వచ్చి ఓటేశారన్నారు. దేశవ్యాప్తంగా 10 లక్షల పోలింగ్ బూత్‌లకు ఎన్నికల సంఘం సరంజామా సరఫరా చేయడాన్ని మోడీ కీర్తించారు. దేశంలో 2500 కన్నా ఎక్కువ రాజకీయ పార్టీలు పాల్గొన్నాయన్నారు. పేదలైన మన దేశ ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకున్నారన్నారు.

ఇండియా, చైనా మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారానే అధిగమించాలని, పరస్పర ప్రయోజనాల కోసం రెండు దేశాలు సహకరించుకోవాలని మోడీ అన్నారు. చైనా అధ్యక్షుడు జీతో తన ఇటీవలి సమావేశం సరిహద్దులో సాధారణ స్థితిని తీసుకొచ్చిందన్నారు. ఇండియా, చైనాల మధ్య సహకారం ఇరుదేశాలకే కాక ప్రపంచ సుస్థిరతకు, సౌభాగ్యానికి కారణం కాగలదన్నారు. చైనా, ఇండియా మధ్య ప్రాచీన కాలం నుంచే సాంస్కృతిక, నాగరికత సంబంధాలున్నాయన్నారు. శతాబ్దాల ప్రాచీన చరిత్రలోకి వెళితే ఇండియా, చైనా మధ్య ఘర్షణలే లేవని అర్థం కాగలదన్నారు. ఒక కుటుంబంలో కూడా అంతా సక్రమంగా ఉండదని మోడీ ఉదాహరించారు. చైనాతో చర్చల ద్వారానే సంబంధాలు మెరుగుపరుచుకుంటామన్నారు.ఇటీవలి ఫలితాలు పాక్ కన్నా భారత క్రికెట్ జట్టే మెరుగనిపించాయి'నేనేమి క్రికెట్ ఎక్స్‌పర్ట్‌ను కాకపోయినా ఇటీవలి ఫలితాల దృష్ట్యా భారత జట్టు, పాకిస్థాన్ జట్టు కన్నా మెరుగని రుజువు చేసిందని చెప్పగలను' అని మోడీ అన్నారు. 'అత్యుత్తమ ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎవరిని ఎంచుకుంటారు?' అని ప్రశ్నించినప్పుడు '1980 దశకంలో హీరోగా మన్ననలను అందుకున్న డియోగ మరడోనాను ఎంచుకుంటాను, కానీ నేటి తరంలో లియోనెల్ మెస్సీని ఎంచుకుటాను' అన్నారు. 'నా దృష్టిలో క్రీడలు ప్రపంచానికంతటికీ శక్తిని ఇస్తాయి. మానవ పరిణామ క్రమానికి క్రీడలు తోడ్పడతాయని నేను నమ్ముతున్నాను' అన్నారు. భారత్‌లో ఫుట్‌బాల్ ప్రజాదరణ గురించి ప్రశ్నించినప్పుడు, మధ్యప్రదేశ్‌లోని ఓ చిన్న గ్రామం ఫుట్‌బాల్ విషయంలో ఎంత క్రేజ్‌గా ఉందో వెల్లడించారు. 'షహదోల్ అనే జిల్లాలో ఓ గిరిజన ప్రాంతంలో చిన్నా పెద్ద అంతా కలిసి దాదాపు 80 నుంచి 100 మంది జెర్సీలు వేసుకుని మరీ ఫుట్‌బాల్ ఆడడాన్ని నేను చూశాను. అప్పుడు వారితో మీరెక్కడి వారని అడిగితే, వారు మినీ బ్రెజిల్ వారమని ఆశ్చర్చపరిచారు' అని మోడీ వివరించారు.

# ఓయులో నిరసనలకు నిషేధ విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే:కెటిఆర్

యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదంటూ అల్టిమేటం జారీ చేయడం,

ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని, ఇది ప్రజాస్వామిక హక్కులపై ఒత్తిడి తీసుకురావాలనే కుట్ర అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థులకు సరఫరా అవుతున్న భోజనంలో పురుగులు, బ్లేడ్లు లభించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనమని వ్యాఖ్యానించారు. అలాంటి దారుణాలు, ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన ప్రభుత్వం, నిరంకుశంగా విద్యార్థుల గొంతునొక్కే దారుణ చర్యలకు పాల్పడుతోందన్నారు. నిర్బంధ పాలనతో విద్యార్థులను అణచివేయాలనే ప్రభుత్వ యత్నాలను సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా యూనివర్సిటీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా నడిపించేందుకు చూస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కెటిఆర్ హెచ్చరించారు.

సింగరేణికి ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా..? : కెటిఆర్

కాంగ్రెస్,బిజెపి కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్ చెప్పిందే నిజమవుతోందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్లులను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని పేర్కొన్నారు. దేశంలోనే వందేళ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలే అని ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల పంట పండించి దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూలస్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన సింగరేణిని కాపాడుకునేందుకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని వెల్లడించారు. కార్మికుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చవిచూపిస్తామని హెచ్చరించారు.

# అబద్ధాలకు రేవంత్ బ్రాండ్ అంబాసిడర్

గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్ఎస్ నేతలతో కలిసి హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఫార్మా సిటీ భూముల విషయంలో తాము అధికారంలోకి వస్తే వారి భూములు తిరిగి ఇస్తామని రైతులకు చెప్పారని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మరో 15 వేల ఎకరాలు సేకరిస్తున్నారని ధ్వజమెత్తారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ నేతలను ఏమనాలని అడిగారు. ఫార్మా సిటీ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని, లేకపోతే ఫార్మా సిటీ నిర్మాణం చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని సూచించారు.

రాష్ట్రానికి కెసిఆర్ జాతిపిత అయితే రేవంత్‌రెడ్డి బూతుపితగా పేరు తెచ్చుకున్నారని హరీష్‌రావు ఎద్దేవా చేశారు. కెసిఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను శనివారం శాసనసభలో రేవంత్‌రెడ్డి మార్చారని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. దీనికి సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పెద్ద మనసుతో క్షమిస్తారన్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని పదేండ్లు నంబర్ వన్‌గా నిలిపి దేశానికి ఆదర్శంగా నిలిపారని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్, ఫాదర్ ఆఫ్ బాడీ షేమింగ్ అని మండిపడ్డారు.స్టేట్ ఫ్యూచర్ గురించి ఆలోచించేవారు ఇలాంటి పనులు చేయరు అని, ఇలాంటి వెకిలి మాటలు మాట్లాడరు అని పేర్కొన్నారు. కమీషన్ల కోసం బిల్లులు ఇచ్చి, మెయింటెనెన్స్‌కు డబ్బులు ఇవ్వక పంటలు ఎండబెడుతున్నారని, ఇదేనా స్టేట్ ఫ్యూచర్..? అని నిలదీశారు. స్టేట్ ఫ్యూచర్ పట్ల కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని స్పష్టం చేశారు. తలసరి ఆదాయంలో, విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేశామని, ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికి ఆదర్శంగా నిలిచామని తెలిపారు. తమకు స్టేట్ ఫ్యూచర్ పట్ల బాధ్యత ఉంది కాబట్టి పని చేశామని వివరించారు. సిఎం నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నాయి, రైతులు, చేనేత, ఆటో కార్మికులు రోజుకు ఒకరు పిట్టల్లా రాలిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.28 వేల కోట్ల రుణమాఫీ జరిగిందనీ, కాంగ్రెస్ మాత్రం రూ.18 వేల కోట్లు మాత్రమే చేసిందని హరీష్ రావు తెలిపారు. రుణమాఫీ విషయంలో మధిర, కొడంగల్‌కు పోదామా.. సిద్దిపేటకు పోదామా..? అంటూ సవాల్ విసిరారు. సంపూర్ణ రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని, లేదంటూ కాంగ్రెస్ నేతలు ముక్కు నేలకు రాస్తారా%ౌ%? అని అడిగారు. శనివారం సిఎం రేవంత్ ప్రసంగమంతా ప్రధాని మోదీ ప్రసన్నం కోసమేనని హరీష్ రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ముసుగు వేసుకున్న బిజెపి వ్యక్తి రేవంత్ రెడ్డి అని శనివారం సభలో బయటపడిందని తీవ్రస్థాయిలో ఆరోపించారు. రేవంత్ ప్రసంగం అంతా మోదీని ప్రసన్నం కోసమే అని పేర్కొన్నారు. మోదీ మంచోడు.. కిషన్ రెడ్డి చెడ్డోడని రేవంత్ అంటారని, అటు రాహుల్ గాంధీ మాత్రం మోదీ చెడ్డ వ్యక్తి అని అంటారని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో నిరుద్యోగులు రేవంత్ సర్కార్‌ను బండకేసి కొట్టారని, 15 నెలలకే రాష్ట్రానికి ఈ ప్రభుత్వం భారమైందని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటమి కాంగ్రెస్ పనితనానికి నిదర్శనమని చెప్పారు. ఏకపక్షంగా తమ పార్టీ ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేశారన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ భాష వల్ల తెలంగాణ పరువుపోతున్నదని హరీష్‌రావు అన్నారు. తిట్ల పోటీ పెడితే రేవంత్ రెడ్డికే మొదటి బహుమతి వస్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రానికి శనిలాంటి సిఎం రేవంత్ రెడ్డిని దించేదాకా.. తిరిగి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేదాకా తాను, కెటిఆర్ పోటీపడి పని చేస్తామని హరీష్‌రావు తేల్చిచెప్పారు. తమ మధ్య ఎలాంటి కుమ్ములాటలు లేవు అని స్పష్టం చేశారు. తాము ఉద్యమకారులం అని, కెసిఆర్ ఆదేశాలతో గతంలో తాను మంత్రి పదవికి, రెండుసార్లు ఎంఎల్ఎ పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. కెటిఆర్, తాను కెసిఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ గల కార్యకర్తలం అని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదానికి పోటీ పడుతామని వెల్లడించారు.

సిఎం రేవంత్ రెడ్డి బూతు ప్రసంగాలపై హరీష్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బూతులకు ఆద్యుడు రేవంత్‌రెడ్డి కాదా..? అని ప్రశ్నించారు. జర్నలిస్టులను పట్టుకుని బట్టలిప్పదీసి రోడ్డుమీద కొడుతాం అని సంస్కారహీనంగా మాట్లాడారని, రేవంత్ రెడ్డి భాష జుగుప్సాకరంగా ఉందని మండిపడ్డారు. ఆ బూతులు వింటే పిల్లలు చెడిపోతున్నారని తెలిపారు. ఎదుటి వారికి భార్యాబిడ్డలు, అక్కాచెల్లెళ్లు, కుటుంబ సభ్యులు ఉండరా%ౌ%ఆయన వరకు వస్తే కానీ నొప్పి తెల్వదా%ౌ%? అని ప్రశ్నించారు. గతంలో కెసిఆర్‌ను పట్టుకుని కాల్చి పారేయాలని, ప్రగతి భవన్‌ను పేల్చేయాలని మాట్లాడారని గుర్తు చేశారు. బాడీ షేమింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్‌రెడ్డి కాదా..? అని అడిగారు. మైనర్ బాలుడు అయిన కెటిఆర్ కుమారుడిని పట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లాడారని, తన ఎత్తు పొడవు గురించి కూడా మాట్లాడారని మండిపడ్డారు. రాజకీయాలలో బాడీ షేమింగ్ అవసరం ఏంటీ..? అని ప్రశ్నించారు. రాజకీయాలను కలుషితం చేసింది రేవంత్‌రెడ్డి అని, వంద ఎలుకలను తిన్న పిల్లి.. తాను శాఖహారిని అన్నట్టుగా రేవంత్ రెడ్డి నీతి సూత్రాలు వల్లిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని హరీష్‌రావు తెలిపారు. శాఖల వారీగా లెక్కలు చెప్పేందుకు తాను సిద్ధం అని, దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని చెప్పారు. కెసిఆర్ సాధించిన గొప్ప విజయం 95 శాతం లోకల్ రిజర్వేషన్లు అని, గ్రూప్– 1, 2, 3 పోస్టుల భర్తీలో అచ్చంగా తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు వస్తున్నాయంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితం అని పేర్కొన్నారు. కెసిఆర్ దూరదృష్టితో చేసిన ఫలితం అని తెలిపారు.

## నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం

దట్టంగా కమ్ముకున్న పొగ మధ్య యువజనులు పరుగులు తీయడం, సాధ్యమైనంత త్వరగా తప్పించుకు బయటపడాలని సంగీతకారులు జనాన్ని కోరుతుండడం వీడియోలో కనిపించింది. క్షతగాత్రులను రాజధాని స్కోప్జె సహా దేశవ్యాప్తంగా గల ఆసుపత్రులకు తరలించినట్లు, అనేక మందికి తీవ్రంగా కాలిన గాయాలు అయినట్లు అధికారులు తెలియజేశారు. అనేక వాలంటీర్ సంస్థలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. 118 మందిని ఆసుపత్రుల్లో చేర్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి అర్బెన్ తరవరి తెలిపారు. ఇరుగుపొరుగు దేశాల నుంచి సహాయ కార్యక్రమాలకు ప్రతిపాదనలు అందాయని ఆయన తెలిపారు. 'మేము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం. ఈ విషాద ఘటనలో యువజనుల సాయంతో సాధ్యమైనంత ఎక్కువ మందిని రక్షించేందుకు గరిష్ఠ స్థాయిలో యత్నిస్తున్నాం' అని మంత్రి విలేకరులతో చెప్పారు. 20 లక్షల కన్నా తక్కువ జనాభా కలిగిన మెసిడోనియాలో ఇటీవలి కాలంలో సంభవించిన అత్యంత విషాద ఘటన ఇది. 'మెసిడోనియాకు ఇది సంక్లిష్ట, అత్యంత విషాదకర దినం. అనేక మంది యువజనులు ప్రాణాలు కోల్పోవడం దుర్భరం' అని ప్రధాని హ్రిస్తిజన్ మిక్కోస్కి 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## గ్రూప్ 1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి:ఎంఎల్‌సి కవిత

అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని,తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నెంబరు, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నెంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. టిజిపిఎస్‌సి విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13వేల మందిని ఇన్వాలిడ్‌గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్య, గౌతమ్, విద్యార్థి సంఘాల జెఎసి నాయకులు ఎల్చాల దత్తాత్రేయ, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.ద

## ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి

ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీల పనులు, హక్కులు రాజ్యాంగ హామీలను కాంగ్రెస్ లాక్కుంటోంది.ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం రాజ్యాంగాన్ని స్పష్టంగా విస్మరించడమే. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మత ఆధారిత ఉద్యోగ రిజర్వేషన్ల నుండి ఇప్పుడు ప్రభుత్వ టెండర్లలో రిజర్వేషన్ల వరకు ప్రమాదకరమైన ఉదాహరణను సృష్టిస్తున్నాయి. ఈ మత ఆధారిత రిజర్వేషన్ అన్యాయమే కాదు, రాజ్యాంగ విరుద్ధం. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడమే"నని కిషన్‌రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. త్వరలో తెలంగాణలో కూడా ఇలానే చేస్తారేమో అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

## డికె అరుణ ఇంట్లోకి చొరబడిన దుండగుడు

హైదరాబాద్: బిజెపి ఎంపి డికె అరుణ ఇంట్లో కలకలం రేగింది. జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసంలోకి ఓ ఆగంతకుడు ప్రవేశించాడు. అర్ధరాత్రి మాస్కు, గ్లౌజులు ధరించి వచ్చిన దుండగుడు ఇంట్లో హాలు, కిచెన్‌లో ఉన్న కెమెరాలను ఆఫ్ చేశాడు. ఆ తర్వాత ఇంట్లోనే గంటన్నర పాటు ఉన్నాడు. అయితే ఆ సమయంలో డికె అరుణ ఇంట్లో లేరు.. ఎలాంటి దొంగతనమూ జరుగలేదు. దీంతో ఈ ఘటన వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందా అని కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డికె అరుణ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో ఏవైనా క్లూస్ దొరుతాయా అని క్లూస్ టీంతో విచారణ చేపట్టారు. ఎంపి డికె అరుణ తనపై కుట్ర చేస్తున్నారనే అనుమానంతో తన ఇంటకి భద్రత పెంచాలని కోరారు.

## తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది:మంత్రి బండి సంజయ్

అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అధిక భారం మోపుతోందని మండిపడ్డారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపాయన్నారు. అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అమ్మడానికి చూస్తోందన్నారు. కులగణన పేరుతో రాష్ట్ర ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను సేకరించి, అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి రాష్ట్రంలో తుపాకీ రాజ్యం తేవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు. బిజెపి ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ఆ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ చేసిన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కెసిఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదఏమైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తాము రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తామన్నారు. సిరిసిల్ల కార్యకర్తలు పోరాటయోధులని, కెటిఆర్ సిరిసిల్లకు వస్తుంటే ముందస్తు అరెస్టులు చేయించేవారని గుర్తు చేశారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతాలకు ద్రోహం చేస్తే తల్లికి ద్రోహం చేసినట్లేనని, అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించామని, ఇక ముందు రాబోయేవి కార్యకర్తల ఎన్నికలేనని అన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక లక్షంతో పనిచేసి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ఉపాధ్యక్షుడు శీలం రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యెమెన్‌లో అమెరికా దాడులు: 24 మంది మృతి

యెమెన్‌లో అమెరికా జరిపిన దాడుల్లో 24 మంది మరణించారు. ఆ దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, 'హౌతీల సమయం అయిపోయింది' అని స్పష్టం చేశారు. ఆయన ఈ సందర్భంగా ఇరాన్‌ను కూడా హెచ్చరించారు. హౌతీలకు మద్దతు తక్షణం ఆపాలని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక జారీ చేశారు. 'హౌతీ ఉగ్రవాదులు అందరికీ హెచ్చరిక. వారి సమయం ముగిసింది. ఇప్పటి నుంచి మీ దాడులకు ఫుల్‌స్టాప్ పెట్టవలసిందే. కాదంటే గతంలో ఎన్నడూ చూడనంతగా నరకం చూస్తారు' అని ట్రంప్ సోషల్ మీడియాచ పోస్ట్‌లో హెచ్చరిక జారీ చేశారు. హౌతీలు బలంగా ఉన్న యెమెన్ రాజధాని సానాలో అమెరికా జరిపిన దాడుల్లో 13 మంది పౌరులు, మరి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో నలుగురు చిన్నారులు, ఒక మహిళ ఉన్నారు. ఇది ఇలా ఉండగా, యెమెన్‌పై అమెరికా జరిపిన దాడుల్లో మహిళలు, పిల్లలతో సహా మృతుల సంఖ్య 31కి పెరిగినట్లు హౌతీ రెబెల్స్ అధీనంలోని ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

శనివారం రాత్రి దాడుల్లో మరి 101 మంది గాయపడినట్లు మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అనీస్ అల్ అస్బాహి తెలిపారు. అమెరికా బాంబు దాడులతో సానా చుట్టుపక్కల ప్రాంతాలో భూమి కంపించింది. దీనితో అందరూ భూకంపం వచ్చిందని భ్రమపడ్డారు

సత్యమేవ జయతే



## మాదిగ మేధావుల ఆవిష్కరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య...







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. ఆదివారం హైదారాబాద్ లక్డికాపూల్ లోని అశోక హొటల్ లో మాస్టర్స్ ఇంటలెక్చువల్ అసోసియేషన్ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ మేధావుల ఆవిష్కరణ సభమరియు మాదిగ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ గారితో కలిసి పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు..

ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ గార్ల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## అభిమాని నూతన టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్



సత్యమేవజయతే బినాగల్గిద్దానారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా మండల్ శిఖరఖాన్ గ్రామానికి చెందిన సోమనాథ్ గారు నారాయణఖేడ్ మున్సిపల్ కారాసగుత్తి రోడ్డు కి నూతన టిఫిన్ సెంటర్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ రిబెన్ కాట్ చేసి ప్రారంభించి అభినందనలు తెలిపారు


వారితో నాగల్గిద్దా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్ నారాయణఖేడ్ నియోజికవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్ మనూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పటేల్ దత్తు రెడ్డి నారాయణ రెడ్డి బక్షిరాం తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



సత్యమేవ జయతే/హత్నూర:
స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి,అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె కృష్ణ, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఎ హకీమ్, మాట్లాడుతూ దళిత స్పీకర్ పై చిన్నచూపు చూస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అందుకు వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో త్రికనివ్వమని కాంగ్రెస్ కార్యకర్త తలుచుకుంటే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కిష్టయ్య,ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ దుర్గా రెడ్డి,దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, యాద గౌడ్, అరిగే సాయికుమార్, శివరాజ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు - ఆహ్వానించిన ఆవుల రాజిరెడ్డి.





సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్నర్సాపూర్ పట్టణంలోని %ూ==% క్యాంప్ కార్యాలయంలో నర్సాపూర్ పట్టణం 1వ వార్డ్, 2వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో చేరికలు జరిగాయి. పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి సమక్షంలో నూతన సభ్యులు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ, నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశేషమైన ఆదరణ పెరుగుతోందని, ఇది రాష్ట్రంలో పార్టీ పునరుద్ధరణకు సంకేతమని అన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే తమ పార్టీ ధ్యేయమని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు.నూతన సభ్యులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం కాంగ్రెస్ పార్టీకే ఉందని నమ్మకంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. కుల, మత, వర్గ విభేదాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ సేవలను అందిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర ఖజానా తో పాటు దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్న పార్టీలు

### అప్పులు చేసి ఉచిత పథకాలు ఇచ్చుడు కాదు
### ప్రస్తుత సమాజానికి కావాల్సింది నాణ్యమైన విద్య
### ,వైద్యం, ఉపాధి,
### విద్య పైన పెట్టుబడులు పెడితే దేశ అభివృద్ధి సాధ్యం
### గాజుల కృష్ణ కొండాపురం
### తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ విద్యకు 15% కేటాయించాలి




సత్యమేవ జయతే//జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల కొండాపురం గాజుల కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 15% బడ్జెట్ విద్యకు కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ 2024-25 తొలి బడ్జెట్లో కేవలం 7.6% మాత్రమే కేటాయించింది ఈ కేటాయింపులు వివిధ విద్య కమిషన్ల సిఫారసులు చేసిన 20 శాతం నిధులు చాలా తక్కువ అని తెలిపారు తక్కువ నిధులు కేటాయించిన కారణంగా విద్య ప్రమాణాలు మరింత దిగజారుతున్నాయి అన్నారు పాఠశాల విద్య నేషనల్ పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ దేశంలోనే 36 రాష్ట్రాల్లో 35 స్థానానికి పడిపోయింది ప్రభుత్వం గమనించాలని కృష్ణ తెలిపారుప్రభుత్వ కాలేజీలు మరియు విశ్వవిద్యాలయాలు కూడా బోధన మరియు బోధనేతర సిబ్బంది కొరత ఉందన్నారుఅదేవిధంగా మౌలిక వసతు కొరత పరిశోధన నిధులు కొరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి అని గాజుల కృష్ణ అన్న అన్నారు తగిన నిధులతో నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ చట్ట బద్ధ బాధ్యత అని తెలిపారు గద్వాల లో విద్యా వ్యవస్థ దుస్థితి నీ గుర్తించి విద్యను అభివృద్ధి మార్గంలో పెట్టేందుకు రాష్ట్ర బడ్జెట్లో 15% శాతం విద్యకు కేటాయించాలి విద్యా విధానంలో వెనుకబడినటువంటి మా గద్వాల ప్రాంతంకు కు ప్రత్యేక నిధులు కేటాయించాలి గాజుల కృష్ణ కొండాపురం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## డంపింగ్ యార్డ్ రద్దు చేయకపోతే హైదరాబాదులో ధర్నాకు సిద్ధం....







### డంపింగ్ యార్డ్ వద్దని విస్తృతంగా గ్రామాలలో సంతకాల సేకరణ...
### ్ర ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే రాజయ్య, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు...

సత్యమేవ జయతే - గుమ్మడిదలగుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలో డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయకపోతే జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు హైదరాబాద్లో ధర్నా చౌక్ వద్ద మండల ప్రజలతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నామని ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే రాజయ్య, జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి జయరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఆదివారం మండల జేఏసీ ఆధ్వర్యంలో కానుకుంట, అనంతారం, గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, మంబాపూర్, గ్రామల ప్రజలతో సంతకాలు సేకరణ ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే రాజయ్య మాట్లాడుతూ... డంపు యార్డ్ రద్దు చేయాలని ప్రజలు నేటికి 40 రోజులనుండి ఉద్యమిస్తుంటే ప్రభుత్వంలో ఏ మాత్రం కదిలిక రావడం లేదన్నారు ఇకనైనా ప్రభుత్వంలో కదిలిక రాకపోతే పెద్ద ఎత్తున పోరాడుతామన్నారు ప్రజలు ఉద్యమిస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమాన్నారు ఈ అసెంబ్లీ సమావేశాలలోనే డంపింగ్ యార్డ్ ఎత్తివేసే దిశగా ముఖ్యమంత్రి ప్రకటన చేయాలన్నారు రెండు జిల్లాలు రెండు నియోజకవర్గాలు సుమారు 50 గ్రామాల కాలుష్య సమస్యలని అన్నారు చివరికి డంపింగ్ యార్డ్ వస్తే మంజీరాల కూడా కాలుష్యం నీరు కలుస్తుందన్నారు ప్రజలు లేని చోట ఎవరికి హాని కలగని ప్లేసును గుర్తించి అక్కడ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు ప్రభుత్వము ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని ముందుకు పోకూడదన్నారు ప్రజాభిప్రాయ సేకరణ చేసిన అనంతరం ఇలాంటివి తీసుకోవాలని హితుపలికారు అన్ని గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేశారు అలాగే ఫారెస్ట్ అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఇచ్చినా అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ రెండు శాఖలు కళ్ళు మూసుకుని నిద్రపోతున్నాయని ప్రశ్నించారు ప్రభుత్వము డంప్ యార్డ్ పెట్టడం ద్వారా ఈ ప్రాంతంలో భూములని పంటలు పండే అస్తిత్వాన్ని కోల్పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు కాలుష్యంపై రెండు నియోజకవర్గ ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు వస్తాయన్నారు జవహర్ నగర్ లో ఇలాగే జరిగిందన్నారు పశువులు కూడా నీళ్లు తాగ లేని దుస్థితి ఏర్పడుతుందన్నారు స్నానాలకు బట్టలకు పశువులకు అన్ని సౌకర్యాలకు నీరు కొనుక్కునే పరిస్థితి వస్తుందన్నారు భవిష్యత్తు తరాలకు తీవ్రమైన ముప్పుగా వాటిల్లే పరిస్థితి ఉందన్నారు అలాగే మనుషులు జీవించే కాలము తగ్గుతుందన్నారు ఏ రకంగా చూసిన డంపింగ్ యార్డ్ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం సరికాదన్నారు రాంకీ సంస్థ అన్ని అబద్ధాలనే ప్రచారం చేస్తుందని ఆయనను ప్రతిదీ వ్యాపారం చేసుకొని లాభాలు తప్ప వీళ్ళకు ప్రజల ప్రయోజనాలు సంక్షేమం ఏమాత్రం పట్టదన్నారు రాంకీ చెప్పింది ఏ ఒక్కటి కూడా సరికాదన్నారు చెత్త ద్వారా డబ్బులు సంపాదించుకుంటుందన్నారు విద్యుత్తు ఎరువులు బ్యాగులు ఇనుప ముక్కలు అమ్మడం ప్రతి దాన్ని కూడా వ్యాపారం చేస్తుందన్నారు అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయకపోతే నేను హైదరాబాద్ కి వస్తామని హెచ్చరించారు వెంటనే డంపింగ్ యార్డ్ ఎత్తివేసే దిశగా ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలలోనే ప్రకటించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో అత్తిమేలి మాణిక్యం, నర్సింలు, నాగేశ్వరరావు, రాజయ్య, యాదగిరి, విద్యాసాగర్, అశోక్ ,ప్రవీణ్ ,ప్రభు, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్శంకరంపేట్ (ఆ) పట్టణ కేంద్రంలో ఈరోజు మండలంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి...శంకరంపేట్(ఆ)మండలంలోని అన్ని గ్రామాలకు గత ప్రభుత్వంలో జమ్మికుంట, చీలపల్లి, ఆరేపల్లి, గోపన వెంకటాపూర్, కోళ్లపల్లి బూరుగుపల్లి నుండి దానం పల్లి వరకు, మాడిశెట్టిపల్లి, శివాయ పల్లి, వీరోజిపల్లి, కొత్తపేట గ్రామాలకు బీటి రోడ్లు మంజూరు చేయించామని కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటన్నిటినీ క్యాన్సల్ చేసిందని ఒక్క కొత్తపేట కు మాత్రం మళ్ళీ కొత్త గా మంజూరు చేశారని చెప్పారు. మండలంలోని. కమలాపూర్, బూరుగుపల్లి, మల్కాపూర్ తండాలకు కూడా వ
బీటి రోడ్లు మంజూరు చేయగా వాటన్నింటినీ కూడా క్యాన్సల్ చేశారని చెప్పారు కట్టెల వెంకటాపూర్ కు ఎన్నో సంవత్సరాల నుండి ఎవరు కూడా బీటి రోడ్డు మంజూరు చేయకున్న తాను మంజూరు చేసిన బీటీ రోడ్డు పనులను ఆపివేశారని చెప్పారు.
దళితులకు గతం ప్రభుత్వంలో దళిత బంధు వచ్చి వారి అకౌంట్లో కొంత అమౌంటు మంజూరు అయి ఉన్న కానీ ప్రస్తుత ప్రభుత్వం దళితులకు చిన్న చూపు చూస్తుందని వాటిని వెంటనే విడుదల చేయాలని చెప్పారు
గత ప్రభుత్వంలో ప్రభుత్వ పట్టాలు పొందిన గృహలక్ష్మి పథకం కింద మంజూరు అయిన నిరుపేదల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని చెప్పారు
ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని .. మహిళలకు పూర్తిగా మోసం చేసిందని దుయ్యబట్టారు..

సత్యమేవ జయతే

సోమవారం17 మార్చి 2025

# స్పీకర్ పై జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరం







### స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానపరిస్తే బిఆర్ఎస్ లీడర్లను తరిమికొడతాం

### -ప్రభుత్వంపై ఇష్టానుసారంగా మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులను తిరగనివ్వం

### -మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

### జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతలు

సత్యమేవ జయతే:మెదక్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని, స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైనటువంటి స్థానంలో ఉందని, స్పీకర్ చైర్‌ను ఒక వ్యక్తిలాగా కాకుండా వ్యవస్థ లాగా చూడాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో స్పీకర్ ను అవమానించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పై ఇష్టానుసారంగా మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో తిరగనివ్వమని ఆయన హెచ్చరించారు.

అధికారంలో ఉన్నప్పుడు అట్టడుగు వర్గాలను అవమానించే విధంగా మాట్లాడారన్న విషయాని వాళ్ళు మర్చిపోయారని ఎద్దేవ చేశారు. జగదీశ్ రెడ్డి మాటలపై అన్ని రికార్డులు ప్రభుత్వం పరిశీలించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక నిబంధనలు కొత్తగా తీసుకురావడమే కాకుండా.. ఆనాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను పోడియం వద్దకు కూడా రానివ్వకుండా అడ్డుకున్నారన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దళిత వర్గాలకు చెందిన స్పీకర్‌ను టార్గెట్ చేయడం మంచిది కాదని సూచించారు. జగదీశ్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలి ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా కౌన్సిలర్ లు మేడి మధుసూదన్, బొద్దుల రుక్మిణి క్రిష్ణ, ప్రవీణ్ గౌడ్, ఆవారి శేఖర్, దాయర లింగం, దుర్గప్రసాద్, లక్ష్మినారాయణ, మహ్మద్ షమీ, రాగి అశోక్, గోదల సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, డిజె రితీష్, మహిపాల్, జిలకరి రాజలింగం, ముంజాబిల్, ప్రవీణ్, చింతల శ్రీను, శివరామక్రిష్ణ, పోచేందర్, బాని, మొండి పద్మారావు, ఆదిల్, శ్రీను, గూడూరి క్రిష్ణ, గూడూరి అరవింద్ గౌడ్, మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్, మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరుశురాం గౌడ్, సాదిక్, మందుగుల గంగాధర్, మైసన్, ఉమర్, అమీర్, ప్రభాకర్, ప్రవీణ్, వెంకటనారాయణ, కొండ శ్రీను, ఎస్.డి. క్రిష్ణ, దేవులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**స్వప్న జనరల్ స్టోర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

మెదక్ పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పట్టణంలోని పాత లైబ్రెరీ వద్ద నూతనంగా పెట్టిన స్వప్న జనరల్ స్టోర్స్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం యాజమాన్యం ఎమ్మెల్యే కు జ్ఞాపికతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు.

**రంజాన్ పండుగకు నిధులను మంజూరు చేయండి.**

మెదక్ పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కు పట్టణ ముస్లీం సోదరులు విజ్ఞప్తి పత్రాని అందజేశారు. రంజాన్ పండుగ ను పురస్కరించుకోని నవాపేట ఈద్గ వద్ద చేసే ప్రార్థనలకోసం ఏర్పాట్ల నిమిత్తం నిధులను మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, ప్రపంచాన్ని జయించాలి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి..






. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ ఎం ఎన్ వి ఫాక్స్ కాన్ వారి సౌజన్యంతో తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్ గారి ఆధ్వర్యంలో జరిగిన"మహిళ మెగా జాబ్ మేళాలో ముఖ్య అతిథిగా హాజరై, జాబ్ మేళా కు వచ్చిన మహిళలను ఉద్దేశించి ప్రసంగించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ఈ జాబ్ మేళాలో నియోజకవర్గం నుండి 400 మంది మహిళలు రావడం సంతోషకరం.

అందులో 200 మంది ఉద్యోగానికి సెలెక్ట్ అవ్వడం జరిగింది.

రోజుకు 8గంటల ఉద్యోగం.

ఇష్టంతో ఉద్యోగం చేయండి.

మహిళలు ముందుకెళితే వారి ఇళ్లు బాగుపడుతుంది.

మన ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దిపీట.

ఫాక్స్ కాన్ కంపెనీ పై పూర్తి అవగాహన నాకు ఉంది.

శంకుస్థాపన కార్యక్రమంలో స్వయంగా నేను పాల్గొన్నాను.

ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మా తాండూరు నియోజకవర్గానికి విచ్చేసిన కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించి, జాబ్ మేళా కు తీసుకువచ్చిన ప్రతిఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు..తెలిపారు

# మండిపోతున్న పసిడి ధర! రానున్న కాలంలో బంగారం ధర తగ్గుతుందా?

బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి, ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్‌లో ఇది సామాన్యులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లోని అస్థిరత, అమెరికా టారిఫ్‌లు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి అంశాలు ధర పెరుగుదలకు కారణమవుతున్నాయి. భవిష్యత్తులో ధరలు తగ్గుతాయా లేదా అనేది అనిశ్చితంగానే ఉంది. ఆభరణాల వ్యాపారం కూడా దీని ప్రభావానికి గురవుతోంది.బంగారం ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. రానున్న రెండు, మూడు నెలల్లో భారీ సంఖ్యలో పెళ్లిళ్లు జరగనున్నాయి. ఈ క్రమంలో బంగారం ధరలు సామాన్యులను భయపెడుతున్నాయి. ఇంత ధర ఉంటే పెళ్లిళ్ల సమయంలో ఎలా కొనాలంటూ తలలు పట్టుకుంటున్నారు. భారతీయ సంప్రదాయంలో బంగారు ఆభరణాలకు ఉన్న ప్రాముఖ్యత గురించి తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లలో వధూవరులకు బంగారు ఆభరణాలను కచ్చితంగా అలంకరిస్తారు. పెళ్లి కూతురికి అయితే ఎక్కువ మొత్తంగా బంగారు ఆభరణాలు అవసరం. కానీ, ప్రస్తుతం ఉన్న ధరలు చూస్తుంటే.. పెళ్లి పెట్టుకున్న వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మన దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.90,000కు మించిపోయింది.అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం 3,000 డాలర్లను తాకింది. ఇంత భారీగా పెరిగినా.. త్వరలోనే ధరలు తగ్గుతాయనే ఆశ ఉండేది. కానీ, ప్రస్తుతం ఏమీ చెప్పలేని పరిస్థితి నెలకొంది. ధర ఇప్పట్లో తగ్గదేమో అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పైగా పెళ్లిళ్ల సీజన్ వచ్చేసింది. రోజురోజుకూ ధర పెరగడం చూసి పెళ్లి సంబంధాలు కుదుర్చుకున్న వధూవరుల తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. ధర పెరిగి కొనేవాళ్లు కరవయ్యారని, ఆభరణాల వర్తకులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల క్రితం వరకూ ధర ఇంకా పెరగకపోవచ్చని నిపుణులు అంచనా వేశారు. కానీ డొనాల్డ్ ట్రంప్, అమెరిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత టారిఫ్‌లు పెంచడంతో అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలు బలహీనపడ్డాయి.కొన్ని దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగింది. దీంతో ఎంతో భద్రమైన ఆస్తిగా భావించే బంగారానికి డిమాండ్ పెరగడంతో ధర పెరిగింది. 2008లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం సందర్భంగా ఔన్సు బంగారం ధర 1,000 డాలర్లకు చేరింది. నాలుగేళ్ల క్రితం కొవిడ్ ముప్పు ముంచుకొచ్చినప్పుడు 2,000 డాలర్లు పలికింది. మళ్లీ ఇప్పుడు 3,000 డాలర్లకు చేరుకుంది. ఆర్థిక సంక్షోభం ముంచుకొచ్చినప్పుడు బంగారం ధర రికార్డు స్థాయికి చేరుతున్నట్లు స్పష్టమవుతోంది. దీనికి తోడు గత కొంతకాలంగా వివిధ దేశాల్లోని కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొని నిల్వ చేస్తున్నాయి. 2022 నుంచి ఏటా 1,000 టన్నులకు పైగా బంగారాన్ని కేంద్ర బ్యాంకులే కొనుగోలు చేశాయి. ఇందులో భారత రిజర్వు బ్యాంకు ముందుంటోంది. చైనాలో రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిని అక్కడి మదుపర్లు ఇటీవల పసిడిని ఎక్కువగా




కొంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 3,000 డాలర్ల దగ్గర ఎన్నాళ్లు ఉంటుంది, ఇంకా పెరుగుతుందా, లేక తగ్గుతుందా? అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది.బులియన్ వర్తకులు, పెట్టుబడి నిపుణులు ఎవరూ దీనికి సమాధానం చెప్పలేకపోతున్నారు. అమెరికా టారిఫ్‌లు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇతర ప్రతికూల పరిస్థితులు కొనసాగినంత కాలం ధర తగ్గదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బంగారం ధర భారీగా పెరగడంతో ఆభరణాల వ్యాపారం తగ్గింది. బంగారు ఆభరణాల అమ్మకాలు 70 శాతం తగ్గినట్లు సమాచారం. పాత బంగారం ఇచ్చి కొత్త ఆభరణాలు తీసుకోవడం పెరిగిందని, ఎంతో తప్పనిసరి అయితే తప్పించి కొత్త ఆభరణాలు కొనుగోలు చేయడం తెలుస్తోంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా బంగారం ధర తగ్గే సూచనలైతే కనిపించడం లేదని నిపుణులు అంటున్నారు.బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. మనం కనీవినీ ఎరుగని రీతిలో ధరలు పెరుగుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం బంగారం వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి..

%+శీశ్రీ్శ్రతీఅఎవ%: నాన్‌స్టాప్‌గా పెరుగుతున్న పసిడి ధరలకు %బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. మనం కనీవినీ ఎరుగని రీతిలో ధరలు పెరుగుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం బంగారం వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. కొన్నిసార్లు ధరలు పెరిగితే, మరికొన్నిసార్లు తగ్గుతుంటాయి.. ఇటీవల 24 క్యారెట్ల బంగారం 90వేలకు చేరువైంది.. వెండి ఏకంగా లక్ష మార్కును దాటి పరుగులు తీస్తోంది.. తాజాగా.. పెరుగుతున్న ధరలకు బ్రేక్ పడింది.. (17 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.82,190, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.89,660 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,02,900 గా ఉంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,190, 24 క్యారెట్ల ధర రూ.89,660 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,190, 24 క్యారెట్ల ధర రూ.89,660

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.82,340, 24 క్యారెట్ల ధర రూ.89,810 గా ఉంది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన కీఎఎశే వడ్ల సుభాష్ కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, నాయకులు నరేష్ రావు, విశ్వనాథ్ రావు, సమ్మీ, విఠల్, లతీఫ్,ఇస్మాయిల్, రఫీ, సంగన్న, ఈశ్వర్, రవి, విజయ్ తదితరులు ఉన్నారు.

## మనూర్ లో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..



సత్య మేవ జయతే. మనూర్ దళితులను చిన్నచూపు చూస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని, వీటన్నిటినీ కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరని మనూరు మండల కాంగ్రెస్ నాయకులు దిగంబర్ పాటిల్, న్యాయవాది సంగన్న, మాజీ సర్పంచు లు బ్రహ్మానందరెడ్డి, రాజు లు అన్నారు. ఆదివారం మనూరులో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని మర్యాద లేకుండా , ఆయన హోదాకు గౌరవించకుండా ఏకవచనంతో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి లు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. గతంలో వారు కూడా ఒక హోదాలో ఉన్నారని, సభాపతితో ఎలా మాట్లాడాలో తెలియదా అని ప్రశ్నించారు. ప్రజలలో టిఆర్ఎస్ నాయకులు ఆదరణను కోల్పోయారని, ఆ ప్రెస్ స్టేషన్ లో ఏం మాట్లాడుతున్నారో వారికి తెలియడం లేదన్నారు. దళితుల పట్ల ఇలా చిన్న చూపు చేసి మాట్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అన్నారు. ఇలాంటి నాయకులు మరో మారు కించపరిచే విధంగా మాట్లాడితే తాము సహించబమన్నారు. అనంతరం కేటీఆర్ , జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ రావు పాటిల్ , రాఘవాచారి ,జగదీశ్ రెడ్డి, దత్తు ,సాయిలు , శ్రీకాంత్ రెడ్డి, శివాజీ పటేల్ , విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి , నగేష్ , విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకాష్ రావు పాటిల్, తదితరులు ఉన్నారు.

## స్పీకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు.. నవాబ్ పేటలో మాజీ మంత్రుల దిష్టిబొమ్మలు దహనం...






సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ స్పీకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు నవాబ్ పేట్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ మండల సభ్యులు, నాయకులు,కార్యకర్తలు ధర్నాలో పాల్గొని మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతేగాక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,శివ ప్రసాద్,రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్,మాజీ సర్పంచ్ వడ్డె రాములు,మాజీ ఎంపిటిసి ఏక్బాల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ బిసి సెల్ ప్రెసిడెంట్ శ్రీధర్,మాజీ ఉప సర్పంచ్ గోపాల కృష్ణ,సీనియర్ నాయకులు లక్ష్మణ్,సంగమేష్,మహేందర్ రెడ్డి,యాదగిరి,మల్లేశం, ప్రభాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, నర్సిములు,భూగంగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.వికారాబాద్పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్

రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా వికారాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త తస్వర్ అలీ ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి ఆదివారం ఉపవాస దీక్షను విరమింపచేసారు.

స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ హాఫీజ్.తదితరులు పాల్గొన్నారు..

## కోట్ పల్లి విజేత టాలెంట్ స్కూల్లో వార్షికోత్సవానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...ఆదివారంకోట్ పల్లి మండల కేంద్రంలోని విజేత టాలెంట్ స్కూల్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వదువరులను ఆశీర్వదించిన బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు..



సత్యమేవ జయతే - ములుగు ములుగు : ఆదివారం రోజు ములుగు జిల్లా,ఏటూరునాగారం మండలం, కొండాయి గ్రామంలో (మాజీ సర్పంచ్), (శ్రీ మేడారం సారలమ్మ ప్రధాన పూజారి), కాక వెంకటేశ్వర్లు వారి ప్రధమ కుమారుడి పెళ్ళికి విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించిన..

బీ.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు, బీ.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి గారు,

పాల్గొనడం జరిగిందిఈ

కార్యక్రమంలో

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి గారు,మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ గారు,పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ గారు కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు,పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా,ఈసం రామ్మూర్తి,మాధరి రామయ్య,కుమ్మరి చంద్రబాబు,మెరుగు వెంకటేశ్వర్లు, జాడి బోజారావు, కాళ్ళ రామకృష్ణ,మాదరి రాంబాబు,పెంచికల లక్ష్మీనారాయణ,మందపెల్లి సాగర్,పాయం రాకేష్, పదిదెల మహేందర్,పరికి వేణు గోపాల్, అజ్మీర తులసి రామ్,కొగిల రాంబాబు, కుర్సం వెంకటేష్, మందపెల్లి సత్యం,అమిరిశెట్టి రాజుకుమార్,ఆలం ప్రసాద్,అందె ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# జగదీశ్వర్ రెడ్డి పై భగ్గుమన్న కాంగ్రెస్

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ టిపీసీసీ పిలుపుమేరకు మెదక్, సిద్దిపేట్ జిల్లాల వ్యాప్తంగా అన్ని మండల కేంద్రలల్లో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని శాసనసభలో అవమానపరిచినందుకు కేటీఆర్ %ు% జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన నిరసన తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి గార్లు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత నాయకుల పట్ల మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిగారు ఏకవచంతో మాట్లాడిన సభ మర్యాదను మంటగలిపారు గతంలో లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమారి గారు తెలంగాణ వచ్చి కెసిఆర్ గారిని అపాయింట్మెంట్ అడుగుతే ఇవ్వలేదు నేరెళ్ళకు వెళితే అరెస్టు చేశారు. దళిత ముఖ్యమంత్రి ఇస్తానని మోసం చేశారు ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంశ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తరుణ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ నర్సాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా రుస్తుంపేట మాజీ ఎంపీటీసీ అశోక్ మాజీ ఎంపీపీ లు నరేందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ లలిత నర్సింగ్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ యువజన కాంగ్రెస్ నర్సాపూర్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చార్ల సందీప్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ మాజీ కౌన్సిలర్ నగేష్ మాజీ కో ఆప్షన్ నెంబర్ హబీబ్ ఖాన్ మాజీ సర్పంచ్లు యాదా గౌడ్ నర్సింలు దాడిగా నరేష్ అజ్మత్ భాయ్ సాగర్ మోహన్ దాస్ గౌడ్ కృష్ణ గౌడ్ చార్ల ఆంజనేయులు మనోరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## ప్రతి ఇంట్లో పూజ గదితో పాటు,పుస్తకాల గది ఉంచుకోండి

**- గురుత్వాకర్షణకు విరుద్ధంగా ఆకాశమే హద్దుగా సాగేదే స్వేరోయిజం**

**- స్వేరోయిజాన్ని ఖండాంతరాలకు విస్తరిస్తాం**

**-డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**స్వేరోస్ ఫౌండర్ ప్రెసిడెంట్.**

**సత్యమేవ జయతే - ఖమ్మం** ఖమ్మం : మాన్యశ్రీ కాన్షీరాం జయంతి నుండి అంబేడ్కర్ జయంతి వరకు జరిగే స్వేరోల పవిత్ర మాసంలో స్వేరోలు పాటించే భీమ్ దీక్షలో భాగంగా,అందరి ఇంట్లో పుస్తకాల గదితో పాటు పుస్తకాల గది ఏర్పాటుచేసుకోవాలన్నినం సాయంతో గురుత్వాకర్షణకు వ్యతిరేకంగా కాంతి వేగంతో ముందుకు సాగాలని స్వేరోస్ ఫౌండర్ చైర్మెన్ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈ ఫీజు నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన భీమ్ దీక్ష ప్రారంభించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భూమ్ దీక్ష కేవలం నెల రోజులు మాత్రమే కాకుండా జీవితాంతం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

సమాజంలో పేద వర్గాలపై ఉన్న అణిచివేతను ్ఞనంతోనే కాంతివేగంతో గాలివేగంతో పోటీ పడి ఎదురించాలన్నారు.

స్వేరోలంతా ఏ పని చేసిన ఆ రంగంలో అందరికంటే గొప్పగా రాణించేలాకష్టపడి చేయాలని తెలిపారు.భీమ్ దీక్షలో భాగంగా కుటుంబం అంతా కలిసి వారానికి కనీసం మూడు రోజులైన




పుస్తకపఠనం చేయాలన్నారు. ఈ నెల రోజులు ఫోన్లకు దూరంగా ఉండి,పుస్తకాలకు దగ్గరగా ఉండాలన్నారు.

ప్రపంచంలో గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు గెలీలియో, మేడం క్యూరీ,ఎలాన్ మస్క్,జుకర్ బర్గ్,స్టీవ్ జాబ్స్ వంటి విజేతల గురించి చదవి వారి గురించి పిల్లలకు బోధించాలని సూచించారు. గొప్పగొప్ప ప్రదేశాలను సందర్శించి,సంపద ఉన్నచోటికి మన పిల్లలను తీసుకెళ్లడం వల్ల పిల్లలు భవిష్యత్ లో ఉన్నతమైన వ్యక్తులుగా,బిజినెస్ మెన్ గా తయారయ్యే అవకాశం ఉందన్నారు.

భీమ్ దీక్షలో భాగంగా అప్పులు చేసి పెళ్లిళ్లు చేయడం కాకుండా,డౌరీ వాపస్ కార్యక్రమం చేపట్టాలన్నారు.

మద్యపానం,ధూమపానం దగ్గరికీ రానివ్వకుండా,గంజాయి వంటి డ్రగ్స్ కి దూరంగా ఉండాలన్నారు.పిల్లలను క్రీడాకారులుగా తీర్చిదిద్దడం ద్వారా, విద్యార్థులు ఆత్మహత్యలకు దూరంగా ఉంటారన్నారు.మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని గొప్ప వ్యక్తులుగా ఎదగాలని,

మహనీయులు చెప్పిన అధికారం, ఆత్మగౌరవంతో బతకాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం ముఖ్యమన్నారు. భీమ్ దీక్ష లో భాగంగా పేద వ్యాపారస్తులను కలిసి సత్కరించి ప్రోత్సహించాలన్నారు.స్వేరోలు వ్యాపార రంగంలో రాణించాలన్నారు.ఇంగ్లీష్ భాష,కోడింగ్ భాషలు నేర్చుకోవాలని,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ఉద్యోగాలు పొందే అవకాశం కూడా లేదన్నారు.

ఇంట్లో అన్ని పనులను స్వయంగా చేయగలిగే ఆప్టిమస్ రోబోను ఎలాన్ మస్క్ తయారు చేస్తున్నాడని, డ్రైవర్ లేకుండానే కారు నడిపే టెక్నాలజీ వచ్చిందని,అందుకు అనుగుణంగానే మన ్ఞనం పెంచుకోవాలన్నారు. అంతేకానీ ఇంకా మొబైల్ వద్దే ఆగిపోవద్దని స్పష్టం చేశారు.

షేర్ మార్కెట్ క్రిప్టో కరెన్సీ గురించి కూడా తెలుసుకోవాలన్నారు.

భీమ్ విద్యా నిధి కింద సంపాదించే సొమ్ములో కొంత భాగం పేదల కోసం పక్కకు పెట్టాలన్నారు.ముగింపు సభ రోజు ఆ సొమ్ము అందించాలని తెలిపారు.

మనకు తెలియకుండానే మనలో ఉండే భయాన్ని ఏప్రిల్ 13న భీమ్ దీక్ష ముగింపు రోజు తతతీసివేయాలన్నారు. వారంలో పదహారు గంటలు ఉపవాసం ఉంటే ఆరోగ్యానికి మంచిదని భీమ్ దీక్షలో ఇది పాటించాలని సూచించారు. రాబోయే రోజుల్లో స్వేరోయిజాన్ని అన్ని ఖండాలకు విస్తరిస్తామన్నారు.

కాల్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరభ్యాసం్ఞన ఖడ్గధారణ,పిల్లల కాళ్లు కడగడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఒక గంట పాటు పుస్తకపఠనం చేశారు.

## తెలంగాణలో బిసి ఎస్సి ఎస్టి ల రాజ్యస్థాపనకై డాక్టర్ విశారదన్ మహరాజ్ లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రను విజయవంతం చేయండి

**- ధర్మ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సాయి మహరాజ్**

**సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ : ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ గారు చేపట్టబోయే లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర ను విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా సమావేశం కల్వకుర్తి కేంద్రంగా నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు సాయి మహరాజ్ గారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ పీడిత ప్రజానీకానికి కావలసింది రాజ్యాధికారం. ఆ రాజ్యాధికారం ఈ ప్రజలకు దక్కడానికి అందుకోసం, ఈ ప్రజలను చైతన్యపరచి అగ్రకుల కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలలో నుండి మా వారిని విముక్తి పరిచి తమ సొంత కాలపై రాజ్యాన్ని సాధించుకోవడానికి లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రను ఏప్రిల్ 14న ఆదిలాబాద్ నుండి ప్రారంభించబోతున్నాం. ఈ రథయాత్ర ద్వారా కాంగ్రెస్ అగ్రవర్ణ రెడ్డి ప్రభుత్వం యొక్క ప్రజావ్యతిరేక విధానాలన్నిటిని ప్రజలకు వివరించి ఆ బందిఖానా నుండి బయటకు తీస్తాం అదే సమయంలో బ్రాహ్మణ బనియ బిజెపి నుండి టిఆర్ఎస్ వెలమల దొరల ఆధిపత్యం నుండీ మా ప్రజలను బయటకు తీసేందుకే ఈ రథయాత్ర.

మొన్న కులగన లెక్క తేలింది అందులో ఐదు శాతమే రెడ్లు ఉన్నారని తెలిసింది 80% %దీజ ాజ ాు% ప్రజలు ఉన్నారని తేలింది వీరంతా పేద మధ్యతరగతి వారని తేలింది. అలాంటప్పుడు ఈ ఐదు శాతం ఉన్న రెడ్డి ముఖ్యమంత్రి దిగిపోయి 80 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు ముఖ్య మంత్రి పీఠం అప్పజెప్పాలి ఈ పని కుల గణన సామాజిక న్యాయమని చెబుతున్న ఈ కాంగ్రెస్ పార్టీ చేస్తుందా...?? చేయదు. అందుకే ఈ పార్టీ యొక్క నయవంచిన విధానాన్ని ఈ రథయాత్ర ద్వారా ప్రజల ముందు ఎండగడతాం. %దీజ ాజ ాు% ప్రజల్ని రాజ్యంలోకి ప్రవేశించకుండా వీరి చేతికి అధికారం అందకుండా భూమిలో సంపదలో రాజ్యంలో భాగస్వామ్యం లేకుండా ఎంతటి స్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయో ఈ యాత్రలో వివరిస్తాం.



కాంగ్రెస్ 420 వాగ్దానాల వైఫల్య కథను చెప్తాం.

విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 80 శాతం రిజర్వేషన్లను బీసీ ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ అంశాన్ని చేర్చి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పోరాటం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ అంశంపై తీవ్ర చైతన్యానికి తీసుకొస్తాం.

బడ్జెట్లో 30% నిధులు విద్యకు కేటాయించాలి 30% నిధులు వైద్యానికి కేటాయించాలి 30% నిధులు ఉపాధి రంగానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆ విధంగా చేయకపోతే ప్రభుత్వాలను నడి బజార్లో నిలదీస్తాం.

మాభూమి రథయాత్ర ద్వారా తెలంగాణలో 33 జిల్లాలు 612 మండలాలు దాదాపు 12,000 గ్రామాలలో మూడున్నర కోట్ల బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను చైతన్యపరిచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం ఆ దిశగా ఈ యాత్ర కొనసాగిస్తుందని... భూమి మానవుడికి ఆత్మ గౌరవాన్ని అధికారాన్ని ఆహారాన్ని ఆత్మవిశ్వాసాన్ని ఆత్మ ధైర్యాన్ని ఇస్తుంది కరెక్ట్ గా అదే లేకుండా చేసింది ఈ అగ్రకుల రాజ్యం అని రాజ్యాంగం వచ్చాక కూడా అలాగే కొనసాగిస్తున్నాయని అది మా ప్రజలకు తెలియాలనే ఈ “మా భూమి” అనే పేరుతో యాత్రను డాక్టర్ విశారదన్ మహరాజ్ గారు చేస్తున్నారని జిల్లా అధ్యక్షులు వివరించారు.

కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మహారాజ్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు రాజు, చంద్రశేఖర్, సైదులు, రవి, శ్రీకాంత్ మహారాజ్ మరియు నాయకులు మురళి విజయ్ మల్లేష్ రమేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మిళ్ల నీటి విడుదల ఎప్పుడు.. పంటలు ఎండుతున్నాయి.

**12 రోజులు అవుతున్నా చివరి ఆయుకట్టుకు నీటి తడులు అందడం లేదు.**

**నీటి తడులు అందకపోతే రైతులు నష్టపోతారు.**

**- ఎదురుచూస్తున్న రైతులు.. పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, పాలకులు, ప్రజాప్రతినిధులు.**



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో వరప్రదాయినిగా ఉన్న ఆర్డీఎస్ ఆయకట్టు కింద రైతులు సాగు చేసిన పంటలకు చివరి దశలో నీళ్లు అందక ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏపీ తెలంగాణ జాయింట్ ఉమ్మడి ఇండెంట్ నీటి విడుదల మార్చి 5 నుంచి 13 వరకు కొనసాగింది. తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదల ఆగిపోయి మూడు రోజులు అవుతున్నా తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నుంచి నీటి విడుదల కొనసాగడం లేదు, నీటి విడుదల కోసం రైతులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. యాసంగిలో 37వేల ఎకరాల పై చిలుకు సాగు చేసిన పంటలకు నీటి తడులు అందించాలని టీబీ డ్యాం నుంచి వచ్చిన వరదలకు ఆర్డీఎస్ ఆయకట్టుకు 5.896 టీఎంసీల నీటిని ఆర్డీఎస్ ఆయకట్టు కింద వాన కాలంలో సాగుచేసిన పంటలకు అలాగే యాసంగిలో సాగుచేసిన పంటలకు ఐదు విడతలుగా టీబీ డ్యాం నుంచి నీటి విడుదల చేయించారు. మార్చి 13 నాటికి నీటి వాటాను పూర్తిగా వినియోగించుకోవడం జరిగింది. కానీ 12 రోజులవుతున్న ఆర్డీఎస్ ఆయకట్టు చివరి వరకు నీటి తడులు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగిలో వరి మొక్కజొన్న, వేరుశనగ, కొర్ర, కూరగాయల పంటలతో పాటు తదితర పంటలు రైతులు సాగు చేసుకోవడం జరిగింది. వరి సాగు చేసుకున్న రైతులకు దాదాపు నీటి తడులు ఏప్రిల్ రెండో వారం వరకు తడులు అందాల్సి ఉంది. టీబీ డ్యాం లో ఇంకా 22 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం తో టీబీ డ్యాం కలిగి ఉంది. అదనంగా మరో రెండు టీఎంసీల నీటి విడుదల కొనసాగితే ఏప్రిల్ రెండో వారం వరకు నీటి తడులు అంది పంటలు పూర్తిగా చేతికి వచ్చే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు, ప్రజా ప్రతినిధులు రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని మరో రెండు టీఎంసీల నీటి విడుదల జరిగే విధంగా చర్యలు తీసుకోని, వీలైనంత తొందరలో తుమ్మెళ్ళ ఎత్తిపోతల నుంచి నీటి విడుదల చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# రైతులు తిరగబడితే కాంగ్రెస్ సర్కారు గల్లంతే : జాన్‌వెస్లీ



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడంతో పాటు, వారి నోట్లో మట్టికొట్టే విధంగా వ్యవహరిస్తోందని, రైతులు తిరగబడితే కాంగ్రెస్ సర్కారు గల్లంతవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. రంగనాయకసాగర్ ఎల్ఎం6 కెనాల్ కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో రిలేనిరాహారదీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అంతకు ముందు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నా సాగునీళ్ళు లేక రైతులు భూములను పడావుపెట్టి అడ్డామీది కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, కాల్వ కోసం రైతుల పోరాటం న్యాయమైందని, ఎల్ఎం 6 కెనాల్ తవ్వేంత వరకు రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. కాల్వ నిర్మాణం కోసం కనీసం రూ.10 కోట్లు ఖర్చుపెట్టలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. రైతు రుణమాఫీ పూర్తి కాలేదని, ఇంకా రూ.10 వేల కోట్లు మిగిలి ఉందని, రైతు భరోసా ఊసేలేదని, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల హామీని ప్రభుత్వం విస్మరించిందన్నారు. మహిళలకు రూ.2500లు, దళితులకు రూ.12లక్షల హామీ మట్టిలో కలిసిపోయిందని, 2 లక్షల ఉద్యోగాల ఇస్తామని ఇప్పటి వరకు చడీ చప్పుడు లేదన్నారు. హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పతనం తప్పదని హెచ్చరించారు.
కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి చూపుతున్నదని, కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్రాక్టరీ ఊసేలేదని, బయ్యారం ఉక్కుకర్మాగారంపై నోరుమెదపడం లేదని మండిపడ్డారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసేలా ఉందని, ఉత్తరాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు పెంచేలా మేలు చేస్తోందన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గన్నారం నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

# యూట్యూబర్స్ క్రిమినల్సా?

**జర్నలిస్టుల జాబితాలో లేకుంటే నేరస్థులే**

**తోడ్కలు తీస్తా.. బట్టలిప్పించి రోడ్డుపై తిప్పిస్తా**

**సోషల్ మీడియాలో పిచ్చి ప్రచారం చేస్తున్నరు**

**అవసరమైతే ఉక్కు చట్టం తెస్తం: సీఎం రేవంత్**

**ఇది పాత రేవంత్ మాట**

సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : అక్రమ నిర్బంధాలు జర్నలిస్టులకు కొత్త కాదు. ఈ రాష్ట్రంలో ఈ దేశంలో ఇలాంటివి చాలా చూసినం. జర్నలిజాన్ని పూర్తిగా తమ దొడ్లో కట్టేసుకోవాలనో.. లేకుంటే పాత్రికేయులందరినీ తమ బానిసలుగానో లేకుంటే ఉపాధి హామీ కూలీలుగానో చూడాలనుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే ప్రయత్నం చేస్తున్నదో.. దానిపై కచ్చితంగా మీడియా మిత్రులు అందరూ ఆలోచన చేయాల్సిన సందర్భం వచ్చింది. మీరు మౌనంగా ఉంటే ఇయ్యాల జరిగింది రేపు మీకూ జరుగొచ్చు.
%-% 2019 అక్టోబర్ 8న మీడియాతో రేవంత్
హైదరాబాద్, మార్చి 15(నమస్తే తెలంగాణ): యూట్యూబర్స్ క్రిమినల్సా? యూట్యూ బ్, సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడించేవాళ్లంతా నేరస్థులా? అవుననేలా సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అసెంబ్లీలో వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి అభిప్రాయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. శనివారం సీఎం అసెంబ్లీలో మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎవరో లిస్టు ఇవ్వాలని సంఘాలను కోరారు. ఆ లిస్టులో పేరు లేనివాళ్లను క్రిమినల్స్‌గా చూస్తాం.. వారికి ఎలా జవాబు చెప్పాలో తమకు తెలుసని అన్నారు. యూట్యూబ్ చానళ్లు సోషల్ మీడియాలో పిచ్చి ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేం భాష అంటూ అసహనం వ్యక్తంచేశారు. అసలు ఎవరు జర్నలిస్టులని ప్రశ్నించారు. ఐ అండ్‌పీఆర్ ఐడీ కార్డులు ఉన్నవారా? ఎవరు? అని ప్రశ్నించారు. ఎవరు పడితే వాళ్లు ఏదో యూట్యూబ్ పెట్టుకొని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.
కుటుంబ సభ్యులను అంతేసి మాటలు అంటుంటే బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 'మీ అమ్మనో, చెల్లినో అంటే పడతారా? అంటూ ప్రశ్నించారు. ఆడవాళ్లను అనే సంస్కృతి



ఎక్కడి నుంచి వచ్చిందని నిలదీశారు. 'సీఎంగా చెబుతున్నా%%% ఏది పడితే అది మాట్లాడితే చెల్లిపోతుందని అనుకుంటున్నారేమో. కోర్టుకు వెళ్తే బెయిల్ వస్తదని అనుకుంటున్నారేమో.. తోడ్కలు తీస్తా.. బట్టలు విప్పించి రోడ్డుపై తిప్పిస్తా. ఓపిక పడుతున్నా.. లేదంటే లక్ష మంది బయటకొచ్చి బట్టలు విప్పించి కొడతరు' అని ఆగ్రహంతో ఊగిపోయారు.
అవసరమైతే చట్టాన్ని సవరిస్తామని, వీటిని క్షమించే పరిస్థితే లేదని చెప్పారు. జర్నలిస్టుల జాబితాలో పేరు లేనోళ్లను క్రిమినల్స్‌గా చూస్తాం, వారికి జవాబు ఎలా చెప్పాలో తెలుసని పేర్కొన్నారు. ముసుగు వేస్తే ఊడదీసి కొడతామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'నేనూ మనిషినే. నాకు చీము నెత్తురు ఉంది. ప్రతి దానికి ఒక శిక్ష ఉంటుంది. దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే ఉక్కు చట్టం తీసుకొస్తాం. ఇది తన ఒక్కరి ఆవేదన కాదు. అందరి ఆవేదన. ఆ వీడియోలో నా పేరు తీసి మీ పేరు పెట్టుకోండి. ఎలా ఉంటుందో' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
– కట్టడి చేయటం సాధ్యమా?
అక్రెడిటేషన్ కార్డులు ఉన్నవాళ్లే జర్నలిస్టులు అనేలా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అంటే ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉంటేనే జర్నలిస్టా? ఓ వ్యక్తి శిక్షణ పొందితే జర్నలిస్టా అనే చిక్కుప్రశ్న ఇప్పుడు ఎదురవుతున్నది. ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉన్నవాళ్లే వార్తలు రాయాలనే నిబంధనను తీసుకొచ్చేలా రేవంత్ మాట్లాడారు. అవసరమైతే చట్టాన్ని సవరిస్తామని కూడా చెప్పుకొచ్చారు. అంటే మీడియాపై నియంత్రణ తీసుకొచ్చి, వ్యతిరేక వార్తలు రాయకుండా కట్టడి చేయాలనే ప్రయత్నమా? మీడియాను గుప్పిట్లో పెట్టుకొనే ఎత్తుగడా?
వాస్తవానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం వాక్ స్వాతంత్ర్యపు హక్కు ప్రజలందరికీ ఉన్నది. దాని ఆధారంగానే ప్రచార, ప్రసార మాధ్యమాలు కొనసాగుతున్నాయి.
మీడియాకు స్వీయ నియంత్రణ ఉంటుందే తప్ప, రాజ్యాంగ నియంత్రణ లేదు. అందుకే మీడియాను ఫోర్త్ ఎస్టేట్‌గా గుర్తించారు. రాజ్యాంగపు హక్కును హరిస్తామనేలా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీస్తున్నాయి. ప్రజాస్వామ్యంలోని ప్రాథమిక హక్కుకు తాళం వేద్దామనే దుస్సాహసం సాధ్యమవుతుందా? ఇదే ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జర్నలిస్టులంటే ఎనలేని ప్రేమ ప్రదర్శించారు. 'ఈ ప్రభుత్వాన్ని చూసి ప్రజలే భయపడే పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో వచ్చింది. మనం ఎన్నుకొన్న ప్రభుత్వానికి మనమే భయపడే పరిస్థితులు తెలంగాణ రాష్ట్రంలో వస్తే, ఇయ్యాల జర్నలిస్టులు కూడా.. ఏదైనా మాట్లాడాలంటే అటూ ఇటూ చూసుకొనే పరిస్థితి వచ్చింది'అని ఓ సందర్భంలో ఉన్నారు. అలాంటి దృక్పథం అధికారంలోకి వచ్చేసరికి తిరగబడింది.
– ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉంటేనే జర్నలిస్టా?
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలపై పాత్రికేయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. యూట్యుబర్లు క్రిమినల్స్ అనేలా మాట్లాడటంపై జర్నలిస్టులు భగ్గుమంటున్నారు. ఒకప్పుడు కేవలం వార్తాపత్రికలు మాత్రమే ఉండేవి. కాలక్రమే ణా టీవీ చానళ్లు వచ్చాయి. పత్రిక ల్లో పనిచేసినవాళ్లే టీవీ చానళ్లలో పనిచేస్తున్నారు. టెక్నాలజీ పెరిగిపోవటంతో ఇంటర్నెట్ ఆధారంగా అనేక ప్లాట్‌ఫామ్స్ పుట్టుకొచ్చాయి. యూ ట్యూబ్, ట్విట్టర్(ఎక్స్), ఫేస్‌బుక్, వాట్సాప్, ఈ పేపర్.. ఇలా అనేక ఆవిష్కరణలు వెలుగుచూశాయి. వాటికి అనుగుణంగా కొత్త మీడియంలోకి జర్నలిస్టులు మారిపోయారు.
ఇంటర్నెట్ ఆధారంగా పనిచేసే ప్లాట్‌ఫామ్స్‌ను జర్నలిస్టు స్వతంత్రంగా నిర్వహించే అవకాశం ఉండటంతో అనేకమంది సొంతంగా వీటిని ఆపరేట్ చేస్తున్నారు. అలాగని ఇవి మీడియా గొడుకు కిందికి రాకుండాపోతాయా? ప్రభుత్వ పనితీరును, ప్రజల్లో సర్కారుపై ఉన్న వ్యతిరేకతను సోషల్‌మీడియా నడిబజారులో నిలబెడుతున్నది. హామీలు అమలుచేయలేని ఫ్రస్టేషన్‌లో ఉన్న ముఖ్యమంత్రికి డిజిటల్ మీడియా జోరు పుండుమీద కారం చల్లినట్టుగా మారటమే ప్రస్తుత అసహనానికి కారణం.

## ఈ కాలపు మానవుని సందిగ్ధావస్థ పుస్తకావిష్కరణ




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : విశ్వనాథ సాహిత్య పీఠం పక్షాన పీఠం చైర్మన్ వెలిచాల కొండలరావు తెలుగులోకి అనువదించిన 8 గ్రంథాల ఆవిష్కరణ ఆదివారం అమీర్‌పేట డీకే రోడ్‌లోని సిస్టర్ నివేదిత స్కూల్ ఆడిటోరియంలో జరిగింది. ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి హాజరై తెలుగులోకి అనువదించిన 'ఈ కాలపు మానవుని సందిగ్ధావస్థ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.
దీంతోపాటు హర్ రూమ్, గాలిబ్స్ కప్లేట్స్, మోచిరామ్, రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలు గీతాంజలి వంటి ప్రసిద్ధ పుస్తకాలను అనువదించిన విశ్వనాథ సాహిత్య పీఠం చైర్మన్ డాక్టర్ వెల్చాల కొండలరావు సాహితీ సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హరి గోపాల్, బి నర్సింగ్ రావు, నలిమెల భాస్కర్, ప్రొఫెసర్ కె వీరారెడ్డి ప్రొ.వి విశ్వనాథం ప్రొ.యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎయిర్ ఏషియా విమానం అత్యవసరంగా ల్యాండింగ్




సత్యమేవ జయతే - శంషాబాద్ శంషాబాద్ : సాంకేతిక సమస్యతో ఎయిర్ ఏషియా విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. కౌలాలంపూర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన విమానంలో గాల్లో ఉండగానే సాంకేతిక సమస్యను గుర్తించి పైలెట్ శంషాబాద్ ఏటీసీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే స్పందించిన ఏటీసీ అధికారులు ఎయిర్ ఏషియా విమానం ల్యాండింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పైలెట్ సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 73 మంది ప్రయాణికులు ఉన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సురక్షితంగా ల్యాండింగ్ చేయడంతో అటు ప్రయాణికులు, ఇటు ఎయిర్‌పోర్టు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కాని జీఎంఆర్ అధికారులు మాత్రం అత్యవసరంగా ల్యాండింగ్ కాదు సాధారణంగానే ల్యాండింగ్ చేశారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా ఆ వాస్తవమని ప్రకటించారు.

## కిడ్నీ వ్యాధులపై అవగాహన బైక్ ర్యాలీ



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ప్రపంచ మూత్రపిండ దినోత్సవం పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్స్, హార్లీ డేవిడ్సన్ బైకర్స్ సంయుక్తంగా మూత్రపిండ వ్యాధులపై అవగాహన పెంచేందుకు హైటెక్ సిటీలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూత్రపిండ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, ప్రజల్లో కిడ్నీ సమస్యలపై చైతన్యం పెంచేందుకు బైక్ ర్యాలీ నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ కమల్ కిరణ్ మాట్లాడుతూ.. మూత్రపిండాలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలను పట్టించుకోకపోవడంతో దీర్ఘకాలిక సమస్యగా మారి, మూత్రపిండాలు పూర్తిగా పాడయ్యే వరకు తెచ్చుకుంటున్నారన్నారు. సమస్యను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్సలు చేసి నయం చేయగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, బైకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హింసాత్మకంగా మారిన హెూలీ పార్టీ.. మద్యం మత్తులో ఘర్షణ, ముగ్గురు మృతి

సత్యమేవ జయతే - బెంగళూరు బెంగళూరు: హోలీ సందర్భంగా నిర్వహించిన పార్టీ హింసాత్మకంగా మారింది. ఒక మహిళపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో మద్యం మత్తులో కొందరు వ్యక్తులు ఘర్షణ పడ్డారు. ఒకరినొకరు కొట్టుకున్నారు.హింసాత్మక దాడిలో ముగ్గురు మరణించారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. బీహార్‌లోని ఒకే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బెంగళూరు శివారులోని అనేకల్‌లో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌లో పనులు చేస్తున్నారు.
కాగా, హెూలీ రోజున రాత్రి వేళ ఆరుగురు కూలీలు మందు పార్టీ చేసుకున్నారు. ఒక మహిళ గురించి అనుచిత వ్యాఖ్యలపై వారి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో కర్రలు, ఇనుప రాడ్లను ఒకరినొకరు కొట్టుకున్నారు. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు.
మరోవైపు ఘర్షణ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. రక్తం మడుగుల్లో వేర్వేరు చోట్ల పడి ఉన్న ముగ్గురు బీహార్ కూలీల మృతదేహాలను గమనించారు. పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు మృతులను 22 ఏళ్ల అన్ను, 23 ఏళ్ల రాధే శ్యామ్‌గా గుర్తించారు.
సంఘటనా స్థలంలో గాయాలతో పడి ఉన్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు మృతికి కారణమైన పరారీలో ఉన్న ఇద్దరు వ్యక్తుల కోసం వెతుకుతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురుషుల్లో లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆకు ఇది.. కనిపిస్తే విడిచిపెట్టకండి..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
మన ఆరోగ్యానికి ఆకుకూరలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. కనుకనే వైద్యులు సైతం రోజూ ఒక ఆకుకూరను కచ్చితంగా తినాలని సూచిస్తుంటారు. ఈ క్రమంలోనే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఆకుకూరల్లో పొన్నగంటి కూర కూడా ఒకటి. ఈ ఆకుకూరలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ ఆకుకూరను తింటే పురుషులకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. పొన్నగంటి ఆకులో విటమిన్లు బి6, సి, విటమిన్ ఎ తోపాటు రైబో ఫ్లేవిన్, ఫోలేట్, మెగ్నిషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

రోగ నిరోధక శక్తికి..

పొన్నగంటి ఆకులను తింటే శరీర రోగనిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే ఈ ఆకు కూరను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. బ్రాంకైటిస్, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు ఈ ఆకులను తింటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా పొన్నగంటి ఆకుల రసంలో తేనె కలిపి తీసుకుంటే ఆయా శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎముకల పెరుగుదలకు కూడా ఈ ఆకుకూర ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ ఆకుల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు ఉన్నవారు ఈ ఆకులను తింటే ఎంతో మేలు జరుగుతుంది.

పురుషుల లైంగిక శక్తికి..


పొన్నగంటి ఆకులను తింటే శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి ఈ ఆకులకు ఉంటుంది. పొన్నగంటి ఆకులను తరచూ తింటుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అలాగే ఈ ఆకులను తినడం వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. పురుషులకు కావల్సినంత శక్తిని అందించడంలో ఈ ఆకులు ఎంతో పనిచేస్తాయి. పొన్నగంటి కూరను పురుషులు తరచూ తింటుంటే లైంగి సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. అలాగే పురుషుల్లో ఏర్పడే జీవక్రియా లోపాలు కూడా సవరించబడతాయి. దీంతో మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు.

బరువు తగ్గేందుకు, పెరిగేందుకు..

పొన్నగంటి ఆకు సన్నగా ఉండే వారిని లావుగా చేస్తుంది. లావుగా ఉండే వారు బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఈ ఆకులను నేరుగా తింటే బరువును తగ్గించుకోవచ్చు. అదే నెయ్యి, కందిపప్పుతో కలిపి తింటే బరువు పెరుగుతారు. ఇలా రెండు రకాలుగా ఈ ఆకులు పనిచేస్తాయి. శరీరంలోని కొవ్వును ఈ ఆకులు నియంత్రిస్తాయి. పొన్నగంటి ఆకులను తినడం వల్ల దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. కంటి కలకలు, కురుపులతో బాధపడేవారు ఈ ఆకులను బాగా కడిగి కళ్ల మీద పెట్టుకుంటే ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పొన్నగంటి ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఉలవలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..? తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
ప్రాచీన కాలం నుంచి ఉలవలను మనం ఆహారంగా ఉపయోగిస్తున్నాం. ఉత్తర భారత దేశంలోనూ చాలా మంది ఉలవలను తింటుంటారు. దీంతో పలు రకాల వంటకాలను చేయవచ్చు. ఉలవలతో చేసే చారు ఎంతో రుచిగా ఉంటుంది. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, కార్బొహైడ్రేట్లు, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఉలవలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. షుగర్ ఉన్నవారికి ఉలవలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఉలవలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ కూడా తగ్గుతుంది.

మూత్రాశయ సమస్యలకు..

ఉలవలు మనకు పలు రకాల రంగుల్లో లభిస్తాయి. అయితే ఎరుపు రంగులో ఉండే ఉలవలను చాలా మంది వాడుతుంటారు. నవ ధాన్యాల్లో ఉలవలు కూడా ఒకటిగా పేరుగాంచాయి. ఉలవలతో కషాయం లేదా చారు చేసి తాగుతుంటే మూల వ్యాధి తగ్గుతుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. శరీరంలో ఉన్న కఫం అంతా కరిగిపోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి హితకరంగా ఉంటుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. స్త్రీలకు నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఉలవలతో నీళ్లను లేదా చారును తయారు చేసి తింటుంటే గాల్ స్టోన్స్, కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. ఇవి ఆకలిని పుట్టిస్తాయి. అజీర్తి సమస్యను తగ్గిస్తాయి.

కంటి చూపు పెరుగుతుంది..

ఉలవలను తింటుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు ఉండవు. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఉలవల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక ఎదిగే పిల్లలకు ఇవి చక్కని ఆహారంగా పనిచేస్తాయి. ఉలవల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం తయారయ్యేలా చేస్తుంది. ఉలవల్లో మాలిబ్డినం అనే ఖనిజం కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది రోగాల నుంచి మనల్ని రక్షిస్తుంది. ఉలవలను ఉడకబెట్టి లేదా మరిగించి నీళ్లను లేదా కషాయం వంటివి చేసుకుని తాగాల్సి ఉంటుంది. ఉలవలను పొట్టు తీయకూడదు, వేయించకూడదు. అలా చేస్తే వాటిల్లో ఉండే పోషక విలువలు నశిస్తాయి..

ఉలవలను మొలకెత్తించి తింటే వాటిల్లో ఉండే పోషకాలు గణనీయంగా పెరుగుతాయి. ఉలవలను తింటే ఆకలి పెరుగుతుంది. ఏ ఆహారం కూడా తినాలనిపించని వారు ఉలవలను తింటుంటే నాలుకకు రుచి తెలుస్తుంది. వీటిని తింటే కఫం పలుచగా మారి బయటకు వస్తుంది. దీంతో దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం పోతుంది. కళ్లు నీరు కారడం తగ్గుతుంది. కళ్లలో వచ్చే పుసులు తగ్గుతాయి. మూత్రాశయంలో తయారయ్యే రాళ్లను కూడా ఉలవలు బయటకు పంపిస్తాయి. తరచూ వెక్కిళ్లు వస్తుంటే ఉలవలను తింటే తగ్గిపోతాయి. ఉలవలను తింటే మల విసర్జన సాఫీగా జరుగుతుంది. ఉలవలు సహజంగానే శరీరంలో వేడిని పుట్టిస్తాయి. కనుక వేడి శరీరం ఉన్నవారు వేసవిలో వీటిని తింటే వీటికి తోడుగా మజ్జిగను కూడా తీసుకోవాలి. దీంతో శరీరం అతి వేడి చేయకుండా ఉంటుంది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# పొట్ట చెత్తబుట్ట కాదు



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. అందుకే.. 'ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం' అన్న స్పృహతో ఉండాలి. మన పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. పౌష్టికాహార నిపుణుల సూచనలతో ముందుకు సాగాలి. జీవిత రథయాత్ర సాఫీగా సాగిపోవడానికి అనుసరించాల్సిన ఆహార నియమాల గురించి అవగాహన ఉండాలి. దీపూ, ఎలా ఉన్నావు?"

"బానే ఉన్నాను డాక్టర్".

"నేను చెప్పినట్టు చేశావా? ఉదయం నాలుగు చపాతీలు, సాయంత్రం నాలుగు చపాతీలు తీసుకోమన్నాను. తీసుకున్నావా? అలాగే తాజా పండ్ల రసం ఒక గ్లాసు తీసుకోమన్నాను. దాంతోపాటు రోజుకు కనీసం నాలుగు లీటర్లు నీళ్లు మరిచిపోకుండా తాగమన్నాను. నేను చెప్పిన ఆరోగ్యసూత్రాలను పాటించావా?"

" ఆ.. పాటించాను డాక్టర్..".

"వారం దాటిందనుకుంటాను. నువ్వు ఏమైనా బరువు తగ్గావా?"

" లేదు డాక్టర్.."

"అదేంటి?"

"లేదు డాక్టర్. మరి కాస్త పెరిగాను. ఇప్పుడు నేను.." తను పెరిగిన బరువు గురించి చెప్పింది దీపు.

" అదెలా? చాలామందికి ఇదే సిఫారసు చేశాను. మంచి రిజల్ట్‌తో తిరిగి వచ్చారు. ఇంతకూ నేను చెప్పిన ప్రణాళికను అమలుచేశావా?"

"ఆ డాక్టర్%ౌ% ఉదయం నాలుగు చపాతీలు, రాత్రి నాలుగు చపాతీలు తీసుకోమన్నారు. దానితో లంచ్‌కి ముందు ఒకసారి, డిన్నర్ తర్వాత ఇంకోసారి తీసుకున్నాను. స్విగ్గీలో ఆర్డర్ పెట్టాను. టైమ్‌కి వచ్చేసేవి".

ఈ మాటలకు స్పృహ తప్పి పడిపోవటం డాక్టర్ వంతయ్యింది.

ఇది సరదాకు అల్లిన కథయినా చాలామంది వ్యక్తులు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. తగిన ఆహార నియమాలను పాటించటం లేదు. శరీరాన్ని క్రమబద్ధంగా ఉంచుకోవటం లేదు. డైటింగ్‌లు, ఉపవాసాలు అంటున్నారు. అవైనా సరిగ్గా చేస్తున్నారా అంటే సంతృప్తికరమైన సమాధానం కనిపించదు.

ప్రజలు తమ వ్యక్తిగత అభిరుచుల మేరకు వివిధ ఆహారాలను ఇష్టపడతారు. కొంతమంది రోజువారీ ఆహారాన్ని ఎక్కువ తీసుకుంటే, మరికొంతమంది ఆహారం తక్కువ తీసుకుని చిరుతిళ్లు ఎక్కువ తింటారు. బరువు పెరిగిపోతామన్న భయంతో ముద్ద ముద్ద లెక్కపెట్టుకుని తినే వాళ్లూ ఉంటారు. కొంతమంది గిర్నీలో మాదిరిగా నోట్లో ఏదో ఒకటి వేసుకుని ఎప్పుడూ నములుతూ కనిపిస్తారు. తినే పదార్థం ఏమిటనే అంశంపైన వాళ్లకు పెద్దగా పట్టింపు ఉండదు.

కానీ, ఎవరైనా తాము తినే పదార్థాన్ని ఎంచుకోవటంలోనూ, దాన్ని సరిగ్గా తినటంలోనూ ఓ పద్ధతిని, మర్యాదని పాటిస్తే ఆరోగ్యానికి పూచీ లభిస్తుంది.

ఎంత తింటున్నామనే కంటే ఏం తింటున్నామనేది ముఖ్యం. ఇది నిపుణులు మనకు చేస్తున్న సూచన కాదు. హెచ్చరిక! కొంతమంది జీవించటానికి తింటే, తినటం కోసమే జీవించే వాళ్లు ఉన్నారు. కొంతమంది ఏది తిన్నా బాగా ఇష్టంగా తింటారు. దాంతో అది వారికి బాగా వంటపడుతుంది. రకరకాల హోటళ్లు, రెస్టారెంట్‌లతో మార్కెట్లో కొత్త కొత్త రుచులు ప్రవేశిస్తున్నాయి. ఇందులో ఆరోగ్యానికి మేలుచేసే వాటికంటే రకరకాల మసాలాలతో కూడి ఆరోగ్యానికి చేటు చేసేవే ఎక్కువ. ఈ మధ్య కాలంలో యూట్యూబర్లు రకరకాల ఆహార పదార్థాలపై విశ్లేషణలు చేస్తూ ప్రజల జిహ్వాకు సవాలు విసురుతున్నారు.

చిన్న చిన్న భోజనాలు

శరీరం సమతుల్యంగా ఉండటానికి అందులో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, మినరల్స్, లవణాలు, విటమిన్లు అనే ఐదు భాగాలు సరైన మొత్తంలో ఉండాలి. ఒక వ్యక్తి ఎంత ఆహారం తీసుకోవాలనేది ఆ వ్యక్తి బరువు, ఎత్తు, జెండర్, అతను చేసే పనిపైన ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ చేసేవాళ్లు కొంచెం అధికంగా ఆహారం తీసుకుంటారు. సాధారణమైన అంచనాల ప్రకారం రోజూ పురుషులు 2,500 క్యాలరీలు, స్త్రీలు 2,000 క్యాలరీలు, పిల్లలు 1200 నుంచి 1400 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. ఒకేసారి భారీగా తినటం కంటే చిన్న చిన్న భోజనాలు రోజులో ఎక్కువసార్లు తినటం వల్ల శరీరంలో కొవ్వు పెరగకుండా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య ఆరుగంటల విరామం ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయటం వల్ల ఆహారం జీర్ణం కావటానికి తగినంత సమయం దొరుకుతుంది.

సంప్రదాయ విధానాలు


గతంలో ఆహారం తినటానికి అరటి ఆకులను, తామర ఆకులను, మోదుగు ఆకులను వాడేవాళ్లు. ఈ ఆకుల్లో తినటం వల్ల అవి పరోక్షంగా లాలాజాలాన్ని ఉత్పత్తి చేసేవి. ఫలితంగా జీర్ణక్రియ వృద్ధి అయ్యేది. అలాగే ఇప్పటి మాదిరిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని భోజనం చేయటం ఉండేది కాదు. అందరూ హాయిగా నేల మీద కూర్చుని భోజనం చేసేవాళ్లు. దీనివల్ల పొట్టలో మూడింట రెండు వంతుల భాగం వంగుతుంది. ఫలితంగా మన ఉదరం నాలుగు లీటర్ల నీటిని తనలో ఇముడ్చుకోగలుగుతుంది. ఉష్ణగతికశాస్త్రం.. అంటే లా ఆఫ్ థెర్మోడైనమిక్స్ ఇక్కడ పనిచేస్తుంది. అది అద్భుతాలను చేస్తుంది. దానివల్ల కొవ్వు దూరమవుతుంది. ఊబకాయం తగ్గుతుంది. కాబట్టి, పద్మాసనం వేసుకుని భోజనం చేయాలి.

ఏడు తెల్లటి పదార్థాలకు దూరం

రకరకాల కాయగూరలతో ఆహారాన్ని రంగుల మయంగా చేసుకోవాలి. అన్నట్టు ఏడు రకాలైన తెల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనం దూరం పెట్టాల్సిన ఆ ఏడు తెల్లటి పదార్థాలు ఏవంటే.. చక్కెర, ఉప్పు, పాస్తా, మైదా, చక్కెరలు జోడించిన పాల పదార్థాలు, బాగా మరపట్టిన బియ్యం, ఆలుగడ్డ చిప్స్. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, ఇతర సెలెబ్రిటీలు ఎక్కువ కార్బొహైడ్రేట్లు కలిగిన పాలిష్డ్ బియ్యానికి దూరంగా ఉంటారు. ఉదాహరణకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎక్కువగా కూరగాయలు, కినోవా, పాలకూర ఉన్న ఆహారం తింటాడు. ఉడికించి, ఆవిరిలో వండిన మిరియాలపొడి, ఉప్పు, నిమ్మరసంతో కూడిన ఆహారం ఎక్కువగా తింటాడు.

మొలకలు మంచివేనా?

గోధుమలు, మక్కజొన్న, రాగి, ఇతర రకాల పప్పులు, తృణధాన్యాలు, బార్లీ, పెసర, శనగ, పల్లీ, బటానీ, సోయాబీన్ వంటి వాటిని మొలకలుగా ఉపయోగించుకోవచ్చు. ఆల్ఫాల్ఫాను మొలకలన్నిటిలో రారాజుగా చెప్పుకోవచ్చు. ఇందులో అత్యధికస్థాయిలో ఖనిజాలు, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. మొలకలు తయారు చేసుకోవడం చాలా సులువైన ప్రక్రియ. మనం ఎంచుకున్న





గింజలను శుభ్రమైన నీరున్న పాత్రలో నానబెట్టాలి. తగినంత గాలి పోయే విధంగా ఏర్పాటుచేసి మూతపెట్టాలి. దాదాపు 8 నుంచి 12 గంటల తర్వాత, నీటిని మొత్తం తొలగించాలి. అంతే మొలకలు సిద్ధం. పోషక విలువలు యథాతథంగా అందాలంటే మొలకలను పచ్చిగానే తీసుకోవాలి.

రోజుల్లో కిలోలు కరుగుతాయా?

పదిహేను రోజుల్లో 2 నుంచి 5 కిలోల బరువు తగ్గే చిట్కా ఉంది. 'ఇది శాస్త్రీయమా? ఆయుర్వేదం లేదా అలోపతి వైద్యవిధానాలు సిఫారసు చేశాయా?' అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే, దీని వెనక ప్రాచీన భారతీయ సంప్రదాయ రుజువులు ఉన్నాయి. కొన్ని తరాల వారు దాన్ని ఆచరించి మంచి ఫలితాలను అందుకున్నారు. అవసరమైన వాళ్లు ప్రయత్నించి చూడొచ్చు. ప్రకృతి మనకు 32 దంతాల అమరికను ఊరకే ఇవ్వలేదు. కానీ, మనం దాని ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాం. జంతువులా ఆహారాన్ని గబుక్కున మింగేస్తున్నాం. దానివల్ల అది అరగటానికి ఎక్కువ శక్తిని వెచ్చిస్తున్నాం. జంతువులకు నెమరువేసుకునే వెసులుబాటు ఉంది. మనుషులకు ఆ సౌలభ్యం లేదు. కానీ ఆహారాన్ని బాగా నమిలి తింటే అది బరువు తగ్గటానికి ఉపకరించే ప్రక్రియగా మారుతుంది. మీరు నోట్లో పెట్టుకునే ప్రతి ముద్దనూ దవడలకు రెండు వైపులకీ తీసికెళ్లి 32 సార్లు నమలాలి. ఆ తర్వాతే ఆహారాన్ని ఒక్క గుటకలో మింగేయాలి

.

ఊబకాయం తగ్గించుకోవచ్చా?

మనం తినే ఆహారంపైన పరిమితి విధించుకునే సందర్భంలో మన మనసు దానికి అంగీకరించదు. అయితే, మన బుద్ధి పూర్తిగా సహకరించకపోతే మనం పనీ చేయలేం. అందుకే చాలామంది బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతారు. కొన్ని సందర్భాల్లో మునుపటి కంటే ఎక్కువ కొవ్వు వాళ్లలో చేరుతుంది. అందుకే మనస్ఫూర్తిగా ఆహార నియంత్రణ పాటించటానికి సిద్ధం కావాలి. డైటింగ్ చేస్తున్న సమయంలో మనసులో ఆయా ఆహారపదార్థాల గురించిన చింతనను పక్కన పెట్టాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తించాలి.

ఎలాంటివి తినాలి?

గతంలో అతిథులను ఇంటికి ఆహ్వానించినప్పుడు వారికి షడ్రసోపేతమైన విందు ఇచ్చామని చెప్పుకొనేవారు. అంటే, షడ్రుచులతో కూడిన భోజనం వారికి అందించారని దీని అర్థం. అసలు షడ్రుచులు అంటే ఏమిటి? తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటువు), చేదు (తిక్తం), వగరు (కషాయం). తరతరాలుగా ఆయుర్వేద నిపుణులు పోషకవిలువలను కాపాడుకునేలా ఆహారపదార్థాలను స్వీకరించాలని, జీర్ణప్రక్రియని ఉత్తేజపరిచేలా శిక్షణ ఇవ్వాలని చెబుతూ వస్తున్నారు. అందుకు వారంలో కనీసం ఒక రోజైనా మీ భోజనంలో ఈ ఆరు రుచులు ఉండేలా చూసుకోవాలి.

ఈ ఆరు రుచులు అదనంగా ఉండే వాత, కఫ, పిత్తాలను తొలగించటానికి పరిష్కారం చూపుతాయి. ప్రతి మనిషి శరీరం వాత, కఫ, పిత్తాల సమాహారం. కాబట్టి, మీ శరీర తత్వానికి అనుగుణంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి.

32 సార్లు నమిలితే%ౌ

%దవడలు రెండు వైపులా ఆహారాన్ని నములుతున్నప్పుడు, ఎడమ భాగం మెదడులో కుడివైపుని, కుడి భాగం మెదడులో ఎడమవైపుని చైతన్యపరుస్తాయి. అంటే.. మెదడు రెండు వైపులా చైతన్యానికి గురవుతుంది. మరే సందర్భంలోనూ ఇది సాధ్యం కాదు. 32 సార్లు నమలకుండా ఏ ఒక్క చిన్న భాగం లోపలకు వెళ్లకూడదన్న విధానం వల్ల మొత్తం ఆహారం అంతా గుజ్జు మాదిరిగా తయారవుతుంది. దానికి లాలాజలం కూడా జత కూడుతుంది. లాలాజలంలో జీర్ణశక్తిని పెంచే 'టయలిన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇలా చేయడం వల్ల మనకు తెలియకుండానే తిన్న ఆహారం 30 శాతానికి వచ్చేస్తుంది. దాంతోపాటు 200 మిల్లీ లీటర్ల లాలాజలంతో కూడి ఆహారం పొట్టలోకి వెళుతుంది. జీర్ణప్రక్రియ తేలికగా, తక్కువ శక్తితో పూర్తవుతుంది. దీనివల్ల మలబద్ధకం అన్న సమస్య ఉత్పన్నం కాదు.

మొబైళ్లు, టీవీలకు దూరంగా%ౌ

%భోజనం చేసే సమయంలో దిక్కులు చూడటం, ఇతరులతో మాట్లాడటం, చదవటం, వినటం లాంటివి చేయకూడదు. వీడియోలు, ఆడియోల ద్వారా వినోదం పొందాలని చూడొద్దు. భోజనం చేయటానికి ముందు మనసును పూర్తిగా దానిపైనే లగ్నం చేయాలి. లక్షలాది మంది తినటానికి తిండి లేక పస్తులు ఉంటున్న పరిస్థితిలో మనకు ఆహారం వండి, వడ్డించిన వ్యక్తులకు కృతజ్ఞత చూపాలి. భారతీయ సంస్కృతి కూడా 'అన్నదాతా సుఖీభవ' అని దీవిస్తుంది. అలాగే తినేటప్పుడు మంచినీళ్లు తాగే అలవాటును పూర్తిగా పక్కన పెట్టాలి. భోజనం అయ్యాక ఓ అరగంట తర్వాత నీరు సేవించండి. అప్పుడే మన శరీరం ఆహారాన్ని వేగంగా శోషించుకుంటుంది.

ఉపవాసం ప్రయోజనం

జంక్ ఫుడ్ విపరీతంగా తినడం, వేళాపాళా లేని ఆహారపు అలవాట్లు అనారోగ్య కారకాలు. వారానికి ఓసారి ఉపవాసం ఉండటం మంచిదే. అప్పుడప్పుడు కడుపును ఖాళీ చేయటానికి మన పెద్దవాళు ఉపవాసాన్ని సిఫారసు చేసేవారు. పాత రోజుల్లో చంటి పిల్లలతో ఆముదం తాగించటం ఇందులో భాగమే. ఉపవాసం పేరుతో భోజనం చేయకుండా ఇష్టమైన ఫలహారాలను దండిగా లాగించటం

మంచి పద్ధతి కాదు. ఉపవాసం.. అంటే దైవానికి సమీపంగా ఉండటం. తక్కువ తిని మనసును భగవంతునిపైన లగ్నం చేయటానికి ఇదో మార్గం.

పండ్లరసాల చికిత్స

జ్యూస్ థెరపీగా పిలిచే ఈ విధానంలో వారానికి ఓసారి ఆయా వ్యక్తులకు అనుకూలంగా ఉండే విధంగా, ఆహారం స్వీకరించకుండా పొట్టకు పూర్తి విశ్రాంతి ఇవ్వాలి. అది దాని శక్తిని కోల్పోకుండా పండ్లరసాలను అందించాలి. 24 గంటల జ్యూస్ థెరపీలో, నిద్రపోయే సమయాన్ని పక్కన పెట్టి.. ప్రతి రెండు గంటలకోసారి వివిధ రకాల పండ్లరసాలను స్వీకరించాలి. ఎవరికి వారు స్వయంగా దీనిపైన నిర్ణయాలు తీసుకోవటం కాకుండా, వారివారి ఆరోగ్య పరిస్థితి ప్రకారం తగిన వైద్య సలహాలను పొందిన తర్వాతే జ్యూస్ థెరపీ ఆచరించటానికి సిద్ధం కావాలి.

పోషకాల సలాడ్

సంపూర్ణ పోషకాలతో ఉండే సలాడ్‌లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆహార నిపుణుల మాట. ఇందుకు సంబంధించిన వివరాలు మీకు ఆన్‌లైన్‌లో ఎక్కడైనా లభిస్తాయి. సలాడ్ తయారీకి అవసరమైన పదార్థాలు%ౌ% మిరియాలు, పల్లీలు, తురిమిన క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, కరివేపాకు, దానిమ్మ, నిమ్మ, తేనె, ఎండుద్రాక్ష, శొంఠి, పచ్చిమిర్చి, పిస్తాపప్పు, ఖర్జూరం, తురిమిన కొబ్బరి, వాల్‌నట్, బాదం మొదలైనవి. మరో రకం సలాడ్‌కి అవసరమైన పదార్థాలు%ౌ% తాజా కీరదోసకాయ, పెద్ద ఉల్లిపాయ, పల్లీలు, మొలకెత్తిన పెసలు, శొంఠి, కాప్సికం (ఎరుపు/ఆకుపచ్చ), ఆలివ్ ఆయిల్.

తినే ఆహారాన్ని ఔషధంలా భావించాలి. సరైన పోషక విలువలతో కూడిన పదార్థాలను స్వీకరించాలి. అప్పుడే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుస్థితి నుంచి బయట పడతాం. ఆ సత్యాన్ని గ్రహించి ఆహారంలో తగిన మార్పులు చేర్పులు చేసుకోవాలి.

పెద్దలు చెప్పిన ఆహార సూత్రాలు

1 సరైన సమయంలో తినాలి. ఎక్కువగా పండ్లు, తాజా కూరగాయలు తీసుకోవాలి. చిరుతిండ్లు వద్దు.

2 ఆకలి వేసినప్పుడే భోజనం చేయాలి. అలాగని తప్పనిసరి తంతుగా ఏదో మొక్కుబడిగా మెక్కకూడదు.

3 ఆహారాన్ని దుర్వినియోగం చేయొద్దు. అవసరమైన మేరకే తినాలి. అదనపు ఆహారాన్ని పొట్టలోకి నెట్టకండి.

4 వారంలో ఒక్క రోజైనా తప్పనిసరిగా ఉపవాసం ఉండాలనే నియమాన్ని ఆచరించాలి.

5 డైటింగ్‌ను పాటించాలని అనుకుంటే పౌష్టికాహార నిపుణుడిని, వైద్యుడిని సంప్రదించాలి.

6 ప్రతిరోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే కాలకృత్యాలు తీర్చుకుని అర లీటరు నీళ్లు, లేదా నిమ్మరసం కలిపిన నీటిని తాగాలి.

7 భోజనం సమయంలో మీ ఆలోచనలన్నీ తినటంపైనే కేంద్రీకరించాలి.

8 రోజూ భోజనం పూర్తయ్యాక కనీసం ఒక పండైనా తినటానికి ప్రయత్నించాలి.

9 పడుకోవటానికి కనీసం రెండు గంటల ముందే భోజనం ముగించాలి.

10 తినే సమయంలో మీ ఒత్తిళ్లను, విచారాలను దూరంగా పెట్టాలి. అవి తిండిపైన ప్రభావం చూపకూడదు.

11 రాత్రి సమయంలో మాంసాహారానికి దూరంగా ఉండాలి.

మొలకలు చేసే మేలు ఎంత?

శక్తి తగ్గుదల 5 %
కార్బొహైడ్రేట్ల తగ్గుదల 5 %
ప్రొటీన్ల పెరుగుదల 30 %
క్యాల్షియం పెరుగుదల 35%
పొటాషియం పెరుగుదల 80 %
సోడియం పెరుగుదల 700%
ఐరన్ పెరుగుదల 40%
ఫాస్ఫరస్ పెరుగుదల 55 %
విటమిన్-ఎ పెరుగుదల 300 %
థయమిన్ (విటమిన్-బి1) పెరుగుదల 200 %
రిబోఫ్లోవిన్ (విటమిన్- బి2) పెరుగుదల 500 %
నియాసిన్ (విటమిన్ -బి3) పెరుగుదల 250 %
ఎస్కార్బిక్ యాసిడ్ (విటమిన్- సి) పెరుగుదల చాలా ఎక్కువ

ఊబకాయం- శాకాహారం

ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులైన పైథాగరస్, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, లియానార్డో డా విన్సీ, ఐజాక్ న్యూటన్, వోల్టేర్, హెన్రీ డేవిడ్ థోరో, జార్జి బెర్నార్డ్ షా, బెంజమిన్ ఫ్రాంక్లిన్, థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఆల్బర్ట్ ష్వైట్జర్, మహాత్మాగాంధీ వీళ్లందరిలో ఉమ్మడిగా కనిపించే లక్షణం ఒకటి ఉంది. వాళ్లంతా శాకాహారులు. వాళ్లందరినీ ప్రపంచం ఆదర్శవ్యక్తులుగా కొలుస్తుంది. ఊబకాయం తగ్గాలనుకునే వారు శాకాహారం తినడం వల్ల కొంతమేరకు ప్రయోజనం పొందుతారు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య లీల!





పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్య వరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

**గోష్టే దామోదర ఇతి గోపీభిః పరిగీయత....**

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

**భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?**

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లనూ 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

**కన్నీటి పర్యంతమైన కృష్ణుడు....**

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు.

కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు. యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది. కానీ, తాను తన ప్రియమైన తల్లిముందు బాల్యచేష్టలను ప్రదర్శించాలని శ్రీకృష్ణుడు తలచడం వల్ల ఆ విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేశాడు.

**ఎంతటి అదృష్టవంతురాలో....**

ఆ తల్లి తనయుల నడుమ వాత్సల్య భావన అక్షరాలకు అందనిది. అత్యంత సహజాతి సహజంగా అది వెల్లడైంది. ఈ సంఘటనను తలచుకున్న కుంతీదేవి మోహపరవశురాలైంది. ఆ తల్లీ తనయుల ప్రేమను కీర్తించడం కన్నా మరొకటి చేయలేకపోయింది.


సర్వశక్తి సంపన్నుడైన శ్రీకృష్ణుడినే ప్రియపుత్రునిగా అదుపులో వుంచగలిగిన యశోదమ్మ ప్రేమస్థితి అద్వితీయం, అనిర్వచనీయం. చరాచర జగత్తులోని సమస్త ప్రాణులకూ ముక్తిని ప్రసాదించేవాడైన ఆ దేవదేవునితో బ్రహ్మదేవుడు గాని, పరమశివుడు గాని, చివరకు అర్ధాంగి సాక్షాత్తు లక్ష్మీదేవి గాని పొందని దుర్లభమైన కృప తల్లి యశోద పొందింది (శ్రీమద్భాగవతం: 10.9.20). శ్రీల ప్రభుపాదవంటి గొప్ప విశుద్ధభక్తుని మార్గనిర్దేశకత్వంలో 'మనమూ శ్రీకృష్ణునిపై అంతటి గొప్పభక్తిని కలిగివుందాం'. అంతటి నిర్మల భక్తుడు మాత్రమే కృష్ణభక్తిని జాతి, కుల, మత బేధాలకు అతీతంగా సమస్త మానవాళికీ ప్రసాదించగలడు.

**భగవంతుడు ఒక్కడే....!**

ఎంతోమంది తాము భగవంతుడవ్వాలనే కోరికతో ఆధ్యాత్మికంగా అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి చివరకు మిగిలేది వట్టి ప్రయాస మాత్రమే. ఎందుకంటే, జీవాత్మ ఎన్నటికీ భగవంతుడు కాలేడు గనుక. భగవంతుడనేవాడు ఎన్నటికీ ఒక్కడే. జీవాత్మలమైన మనమంతా భగవంతుని అంశా స్వరూపులం. పరమాత్మ ముందు జీవాత్మ అత్యంత అల్పం. కేవలం మనలోని అహంకారమే మనం పరమాత్మతో సమానమనే భావనను కలిగిస్తుంటుంది. ఇది మానవుని అతిపెద్ద భ్రమ. కానీ, భక్తులు మాత్రం తమకుగల విశుద్ధమైన ప్రేమతో యశోదమ్మలా భగవంతుణ్ణే జయిస్తుంటారు. ఇది శ్రీకృష్ణుడు తన భక్తులపై చూపే కారుణ్యవర్షం. యశోదమ్మ పొందిన ఈ మహద్భాగ్యాన్ని శుకముని కొనియాడిన తీరు అపురూపం.

# అభ్యాస నిష్ఠతోనే ఆధ్యాత్మిక పరిమళం!

అభ్యాసమంటే ఉద్దేశపూర్వకంగా, నియమబద్ధంగా పదేపదే చేసే ప్రయత్నం. మనిషి జీవితం సంస్కృతి, నాగరికతలతో నిర్మితమయ్యేది కాబట్టి, మారే వ్యావహారిక విలువలను, సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అలవరచుకొని సమర్థ జీవనం గడపవలసి ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఈ మార్పుల వేగం పెరుగుతుండటం వల్ల వాటికి అనుగుణంగా మనిషి తన అభ్యాస నేర్పునూ పెంచుకోవలసి వుంటుంది. ప్రాతఃకాలంలో చేసే అభ్యాసం అనతికాలంలో సత్ఫలితాన్నిస్తుందన్నది అనుభవజ్ఞుల మాట. ఇతర జీవులలో సహజాతాల పాత్ర ఎక్కువకానీ, మనిషి జీవనంలో అభ్యాసానిదే ప్రధానపాత్ర. అది ఐహిక విషయమైనా, ఆముష్మిక విషయమైనా. సాధారణంగా ఐహిక విషయాలలో ఒకటి నేర్చుకొనడానికి చేసే చక్రీయకృషిని 'అభ్యాసం' అంటాం. ఆముష్మికాంశాలలో ఒక దిశలో స్వభావగతంగా ఎదగడానికి చక్రీయంగాగానీ, నిరంతరంగాగానీ చేసే కృషిని 'సాధన' అంటాం. ఏదేని విషయాన్ని నేర్చుకొనడంలో, నేర్చుకొన్నది దోషాలు తొలగి బలపడటంలో, బలపడింది అవగాహనలో వికసించడంలో, అట్లా వికసించింది మన స్వభావంగా మారడంలో 'అభ్యాసమే' కీలక ఊతమై నిలుస్తుంది. అప్పుడు మనం నేర్చుకొన్నది సందర్భోచితంగా, సహజంగా, సమర్థంగా, అప్రయత్న ప్రవర్తనగా ప్రకటితమవుతుంది. 'అభ్యాసం కూసు విద్య' అన్న నానుడికి అసలు అర్థం ఇదే. ఇంగ్లీషులో దీన్నే 'సెకండ నేచర్' అంటారు. అభ్యాసానికి ముందు నిర్ధారిత విషయ పరిజ్ఞానం, ప్రయోగ మార్గదర్శనం అనుభవజ్ఞులైన గురువుల నుండి తప్పనిసరిగా పొందవలసిందే. లేకుంటే కృషి సరైన దిశలో సాగక సత్ఫలితాలకు బదులు దుష్ఫలితాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే అంటారు మనవాళ్ళు, 'గురువు లేని విద్య గుడ్డివిద్య' అని. సాధారణంగా అభ్యాస స్థాయి వ్యక్తి వయసు, మానసిక పరిణతి, పట్టుదలపైన ఆధారపడి ఉంటుంది. మనకు అందే, మనం పొందే ప్రేరణాబలం వాటి



పరిమితులను కొంతవరకు చెరుపగలుగుతుంది. అభ్యాసం కుంటుబడకుండా సవ్యంగా, సబలంగా సాగడానికి తదనుకూలమైన ఆహార అలవాట్లు, పరిసరాలు, సాంగత్యం వంటివీ అత్యవసరం. ఈ విషయంలో జాగ్రత్తపడకుంటే తగు స్థాయి ఫలితాలు సంప్రాప్తించకపోగా, వైఫల్యమూ ఎదురవవచ్చు. అభ్యాస నాణ్యతను, ఉన్నతిని నిర్ణయించే ఇంకొక అతి ముఖ్యమైన విషయం 'అభ్యాసకుడి వైఖరి' (ఆటిట్యూడ్). ఇది స్వార్థపూరితమైతే అభ్యాసం తీవ్ర ఏకాగ్రతతో సాగినా, ఆశించిన ఫలం సంపూర్ణంగా లభించినా, ఆ ఫల వినియోగం పరహితాన్ని మరచి అహంకారంతో, అత్యాశతో, భయక్రోధాదులతో సాగి పాపాన్ని మూటకడుతుంది. పర్యవసానంగా అది సాధకుని వినాశనానికే దారితీస్తుంది. ఒకవేళ ఈ వైఖరి పరహితార్థమైందైతే ఆ ఫల వినియోగం సకల సజ్జన సుఖాపేక్షతో, ప్రేమ, సంతోషం, తృప్తి వంటివాటితో సాగి పుణ్యాన్ని మోసుకొస్తుంది. ఈ నిస్వార్థ వైఖరే నిరంతరం అంతఃప్రేరణగా ప్రజ్వలిస్తూ అభ్యాసాన్ని పవిత్రనిష్ఠగా, నిరవధికంగా కొనసాగింపజేస్తుంది. అలాంటి అభ్యాసమే జీవన కౌశలాలను పదునుపరచి, మూల్యాలను మెరుగుపరచి, సమర్థతతో సమాజంలో ఆదర్శప్రాయునిగా నిలిపి, అనుభూతిలో సంతృప్తిని నింపి, సంస్కారాలకు పుణ్యబలాన్నిచ్చి జన్మను సార్థకం చేస్తుంది. మన జీవన విధానంలోకానీ, పలు రకాల అభ్యాసాలలోకానీ ఆధ్యాత్మిక ప్రభను అంటే ప్రకృతిపట్ల, సమాజం పట్ల, వాటి శాసనసూత్రమైన ఈశ్వర శక్తిపట్ల ఆర్ద్ర, అభేద, ఆత్మీయ, అనన్య భావనను ప్రతిష్ఠింపజేయాలి. దీంతో దక్కే ఏ ఫలాన్నైనా 'ఈశ్వర ప్రసాదం'గా స్వీకరించినప్పుడు జీవితమే కర్మయోగమవుతుంది. ఏ కర్మాసక్తులూ కట్లు బిగించవు. అప్పుడు జీవితం 'మోక్ష పథగామి'గానూ సాగుతుంది. అభ్యాస జీవనాన్ని ఇలా ఆధ్యాత్మిక పరిమళంతో నింపుకోవడం ద్వారా భౌతిక జీవనాన్ని ధర్మబద్ధంగా సంపన్నమయం చేసుకోగలం. ఫలితంగా పుణ్యగంధాల ఆత్మానందంతో మానవజన్మ ధన్యమవుతుంది.



# సకల ఐశ్వర్య ప్రదాయకం ఓం శ్రీం శ్రియై నమః

సువర్ణవృద్ధిం కురు మే గృహే శ్రీః
సుధాన్యవృద్ధిం కురు మే గృహే శ్రీః
కళ్యాణవృద్ధిం కురు మే గృహే శ్రీః
విభూతి వృద్ధిం కురు మే గృహే శ్రీః

ధనం, ధాన్యం, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనాలు, భృత్యులు, దాసీజనం మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు' అని పూర్వకాలంలో అనేవారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యం, సంతోషం, సంతృప్తి, ప్రశాంతత, ధైర్యం, జ్ఞానం, విద్య, శక్తి మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు'గా గుర్తించాల్సి ఉంది. మొదటివి కనిపించే ఐశ్వర్యాలు కాగా, తర్వాతివి కనిపించకుండా మనలోనే ఉండి మనలను ప్రేరేపించి, మన స్థాయిని పెంచే ఐశ్వర్యాలు. ఇవన్నీ మనలో, మనతోనే ఉండాలంటే మనం వాటికి మూలమైన పాంచభౌతిక శక్తితో కలిసి ఉండాలి. కనిపించే సంపదలన్నీ అనుభవిస్తుంటే అయిపోతుంటాయి. కనిపించని సంపదలు ఎంత అనుభవించినా తరగకుండా ఉంటాయి. సంతోషం, ధైర్యం, ఆరోగ్యం, జ్ఞానం మొదలైన వాటన్నిటికీ లెక్కలు కట్టడం అసాధ్యం. ఇవి తరగని సంపదలు. ఇంకా పెరుగుతూనే ఉంటాయి. వాటిని ఇంకా పెంచుకుంటూ పోవాలి. అవి పెరుగుతుంటేవ్యక్తిలో శక్తి పెరిగి, నందాత్ముడవుతుంటాడు. మనలోని, మన చుట్టూ వున్న పాంచభౌతిక శక్తికే 'శ్రీం' అని పేరు. ఆ శక్తితో మనం ఎంత ఎక్కువసేపు గడిపితే అంతగా మనలోకి ప్రసరించి, మన మానసిక, భౌతిక శరీరాలను సమన్వయం చేస్తుంది. ఈ లోకంలో మనం శక్తివంతులం అనిపించుకోవాలంటే శరీరానికి, మనసుకు రెండిటికీ శక్తి ఉండాల్సిందే. పార్వతిగా, లక్ష్మిగా, సరస్వతిగా భావించే మూలరూపమైన ఆ 'శ్రీమాత'ను నిరంతరం ఉపాసిస్తే ఈ కనిపించే, కనిపించని సంపదలు, ఐశ్వర్యాలన్నీ మనతోనే ఉంటాయి. పాంచభౌతిక శక్తిలోనే సంపదలన్నీ ఇమిడి ఉంటాయి. అందుకే ఆ శక్తి స్వరూపిణి అయిన శ్రీమాతను 'ఓం శ్రీం శ్రియై నమః' అనే మంత్రంతో ఆరాధిద్దాం. ధన కనక వస్తు వాహన పుత్ర పౌత్రాది దృశ్య సంపదలు అపరిమితంగా మనతో చేరడానికి శక్తి, జ్ఞానం, ధైర్యం, సంతృప్తి మొదలైన అదృశ్య సంపదలు మనతోపాటే ఉండటానికి కనీసం ఒక గంట ఈ జపం చేద్దాం. అవసరాన్నిబట్టి దీక్షతో లక్షల సంఖ్యలో జపిస్తే సర్వ దారిద్ర్యాలు దూరమవుతాయి.

# రాశిఫలాలు



**మేషం :** ఇతరులతో గౌరవించబడే ప్రయత్నంలో సఫలమవుతారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. ప్రతిపని ఆలస్యంగా పూర్తిచేస్తారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**వృషభం :** విందులు, వినోదాలకు దూరంగా ఉండట మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**మిథునం :** తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**కర్కాటకం :** ప్రయాణాలు ఎక్కువగా చేయాల్సి వస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. అనవసరంగా డబ్బు ఖర్చవడంతో ఆందోళన చెందుతారు. విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించక తప్పదు.

**సింహం :** నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి.

**కన్య :** ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

**తుల :** ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ప్రయత్నకార్యాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పొందుతారు. శాశ్వత పనులకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం :** మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శత్రుబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**ధనుస్సు :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**మకరం :** కుటుంబ కలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**కుంభం :** కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులెదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**మీనం :** కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది.

# సమస్యా నీదే.. పరిష్కారమూ నీదే!

- గీతా వాక్యం - న కాంక్షే విజయం కృష్ణ! న చ రాజ్యం సుఖానిచ!

- కింనో రాజ్యేన గోవింద! కిం భోగైర్జీవితేన వా? (భగవద్గీత - 1- 32)


'కృష్ణా! నాకు విజయంపై కోరికలేదు. ఓ! గోవిందా.. నాకు ఈ రాజ్యంతో గానీ, భోగాలతో గానీ, జీవితంతో గానీ ఏ విధమైన ప్రయోజనం లేదు!' అంటూ కురుక్షేత్రంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. అది కురుక్షేత్రం. అంటేనే కార్యక్షేత్రం. అక్కడ కర్తవ్యాన్ని నిర్వహించాలే కానీ, సొంత భావనలకు అవకాశం ఉండదు. క్షత్రియుడిగా అర్జునుడి కర్తవ్యం ధర్మహాని జరుగుతున్న సమయంలో, అధర్మాన్ని నిగ్రహించి ధర్మాన్ని సంస్థాపించడం. నిర్దేశిత ధర్మాచరణకు సిద్ధమై కురుక్షేత్రానికి వచ్చిన అర్జునుడు.. ఇరుసైన్యాలలో తనవారిని చూసి, విమోహియై అస్త్రసన్యాసం చేస్తున్నాడు. కార్యాచరణవేళ సమర్థుడైన వ్యక్తి అస్త్రసన్యాసం చేయడం అవాంఛనీయం. లక్ష్యం నిర్దేశితమైంది. వనరులు సమకూర్చుకున్నారు. యోజనా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఎవరి బాధ్యతలు వారికి అప్పగించడం జరిగింది. అర్జునుడి కార్య నిర్వహణా దక్షత, ధైర్య సాహసాలు, ప్రజ్ఞాపాటవాలు, గతంలో తాను సాధించిన విజయాలు ప్రాతిపదికగా.. అతణ్ని పూర్తిగా నమ్మి ఏడు అక్షౌహిణులతో పదకొండు అక్షౌహిణుల సైన్యాన్ని ఎదిరించడానికి రంగం సిద్ధమైంది. ఆ సమయంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. ఇక్కడ కృష్ణా, గోవిందా అనే రెండు సంబోధనలు ముఖ్యమైనవి. 'కృష్..' అనేది భూవాచకం. భూమి ఫలితాన్నిస్తుంది. భూమి కృషికి, కర్తవ్యపాలనకు సంకేతం. 'ణ' కారం నివృత్తి మార్గం. ఫలితాపేక్షతో చేసే కృషి వల్ల మోక్షం రాదు. ఫలితాపేక్షలేకుండా ఎవరైతే కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తారో వారికి మోక్షం వస్తుంది. 'నేను చంపుతున్నాను' అనే కర్తృత్వ భావన అర్జునుడిలో ఉంది. గోవిందా అనడంలో 'గో' శబ్దం ఇంద్రియాలకు ప్రతీక. ఇంద్రియాలను జయించిన వారికి శాశ్వతమైన ఆనందాన్ని ఇచ్చేవాడు గోవిందుడు. ఇంద్రియాలను జయించడం అంటే ఇంద్రియాల పని విధానాన్ని అవగాహన చేసుకొని, వాటిని ప్రభావవంతంగా ఉపయోగించుకోవడం మాత్రమే. జీవితమనే మరొక పదం ఉన్నది ఇందులో. బతకడం వేరు, జీవించడం వేరు. జీవించడంలో ప్రయోజనం ఉంది. అర్థవంతమైన, ప్రయోజనకరమైన, ఆనందకరమైన, అభ్యుదయకారకమైనది జీవితం. సుఖభోగాలు రెండూ భౌతిక జీవితానికి సంబంధించినవే. ప్రలోభానికి గురిచేసేవే. రాజ్యమూ శాశ్వతం కాదు. 'అశాశ్వత రాజ్యభోగాల కోసం, అయినవారిని అంతమొందించడం యుక్తమా?' అని సంశయిస్తున్నాడు అర్జునుడు. అర్జునుడు ఇప్పుడు తన సమర్థత కన్నా తక్కువ స్థాయి భావాలని ప్రదర్శించి అవే ఉదాత్తమైనవిగా భ్రమపడుతున్నాడు. తనకు యుద్ధాలు కొత్తనా? ఎన్నో యుద్ధాలలో పాల్గొని జైత్రయాత్రలు చేశాడు. ఆ యుద్ధాలలో ఎందరు చనిపోలేదు? పిరికివాడా.. అంటే కాలకేయ నివాత కవచాది రాక్షసులను నిగ్రహించాడు. ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించాడు.

ఎడిటోరియల్

# పాత్రికేయానికి సరిహద్దురాళ్లు పాతాలా?

సరిగ్గా 20 సంవత్సరాల క్రితం 2005లో హైదరాబాద్ జూబ్లీహాల్‌లో ఒక జాతీయ సదస్సు జరిగింది. ఆనాటి కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి సూదిని జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో 'న్యూస్ మీడియాకు లక్ష్మణ రేఖ ఉండాలా వద్దా?' అనే అంశం మీద ఏర్పాటు చేసిన ఈ సదస్సులో జైపాల్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ, వార్తాపత్రికలు, ఇతర మీడియా సంస్థలు తమ విశ్వసనీయతను కోల్పోయినప్పుడు వాటికి వేరే శిక్షలు వేయవలసిన అవసరం ఏమీ ఉండదని, విశ్వసనీయత కోల్పోవడమంటేనే తనను తానే ఉరితీసుకున్నంత ఘోరమైన నేరమని అన్నారు. అదే సభలో మరో ముఖ్య అతిథి, అప్పటి ప్రెస్‌కౌన్సిల్ అధ్యక్షుడు జస్టిస్ జీఎన్ రే మాట్లాడుతూ 'లక్ష్మణ రేఖ అనేది రామాయణ కాలంలో సీత కోసం లక్ష్మణుడు గీసినది, ఇవాళ మీడియాకు ఇతరులు ఎవరైనా ఇలాంటి రేఖను గీయవలసిన అవసరం ఉన్నదా? స్వీయ నియంత్రణకు మించిన లక్ష్మణ రేఖ ఏం ఉంటుంది? అందుకని మీడియా ఈ రేఖను తానే గీసుకోవాలి. దాన్ని దాటి పోకుండా తనను తాను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి' అన్నారు. ఈ 20 ఏళ్లలో జరిగిన, జరుగుతున్న పరిణామాలను చూసినట్లయితే మళ్లీ ఒకసారి 2005 నాటికంటే కూడా తీవ్రమైన మేధోమథనం జరగవలసిన అవసరం ఉన్నది అనిపిస్తుంది. శనివారంనాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ మీడియా పోకడలమీద సభలో చర్చకు అనుమతించాలని, ఇది చట్టాలు చేసే సభ కాబట్టి ఒక చట్టం తీసుకురావాల్సిన అవసరం కూడా ఉన్నదని తాము భావిస్తున్నామని చెప్పారు. అయితే జర్నలిస్టులు ఎవరో, జర్నలిస్టులు కానివారు ఎవరో నిర్ధారించేందుకు జర్నలిస్టు సంఘాల నాయకులతో కూర్చొని మాట్లాడాల్సిందిగా సమాచార శాఖ మంత్రికి ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో 'జర్నలిస్టులు ఎవరో నిర్ధారించండి, వారు తప్పులు చేస్తే ఏ శిక్ష వేయాలో మీరే నిర్ణయించండి. కాని జర్నలిస్టులు కానివారు ఆ ముసుగులో వస్తే మాత్రం కఠినమైన చర్యలు చట్టపరంగానే తీసుకుంటాం' అని హెచ్చరించారు. ఇవాళ ముఖ్యమంత్రి ఇంత తీవ్రస్థాయిలో మాట్లాడవలసిన పరిస్థితి ఎందుకొచ్చింది? 2005లో ప్రెస్ అకాడమీ లక్ష్మణ రేఖ అవసరమా లేదా/అనే అంశం మీద జాతీయ సదస్సు నిర్వహించిన నాటికి ఈ రాష్ట్రంలో, ఆ మాటకొస్తే దేశంలోనే ప్రస్తుతం మనం చూస్తున్న సామాజిక మాధ్యమాలనేవి లేవు. మళ్ళీ మాట్లాడితే, అప్పటికీ ఇంకా ఎలక్ట్రానిక్ మీడియాలోని 24 గంటల న్యూస్ ఛానళ్లు కూడా శైశవ దశలోనే ఉన్నాయి. 20 ఏళ్లలో పరిస్థితి చూసినట్లయితే ప్రింట్ మీడియా వెనకపడిపోయి ఎలక్ట్రానిక్ మీడియాలోని 24 గంటలు న్యూస్ ఛానళ్ళు వాటికి మించి వందలు వేలు, మళ్లీ మాట్లాడితే లక్షల సంఖ్యలో వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానళ్ళు, ఇతర డిజిటల్ ప్లాట్ ఫారాలు తామరతంపరగా వచ్చేశాయి. వీటిని నియంత్రించడానికి ఎటువంటి చట్టాలు లేవు. ఇవి ఏ చట్టపరిధిలోకీ రావు. ఇవాళ ముఖ్యమంత్రి మాట్లాడుతున్నది బహుశా అటువంటి వాటిని ఉద్దేశించికావచ్చు. ఎందుకంటే యూట్యూబ్ చానళ్ళలో లేదా ఇతర సామాజిక మాధ్యమాల్లో ఏ కట్టడి, సంయమనం లేకుండా ఏదిబడితే అది రాస్తున్న, మాట్లాడుతున్న వాళ్ళందరూ జర్నలిస్టులు అవుతారా? యూట్యూబ్ ఛానళు ళ, వెబ్‌సైట్లు కాకుండా ఏ విలువలూ, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవస్థలను, వ్యక్తులను అప్రతిష్ఠపాలు చేస్తున్న, రాజకీయ వ్యాపార ప్రయోజనాల్ని ఆశించి తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్న 24 గంటలు న్యూస్ ఛానళ్ళకు కూడా కొదవలేదు ఇవాళ. అసలు ఇన్ని యూట్యూబ్ ఛానళ్ళు రావడానికి కారణం– ప్రింట్ మీడియా ఏదో ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాయడం, ఎదుటిపక్షానికి జనంలోకి వెళ్లేందుకు చోటులేకపోవడం కూడా కారణమేమో. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉచ్చరించలేని భాషలో బూతులు తిడుతూ తనది మహబూబాబాద్ అని చెప్పుకుంటున్న ఒక వ్యక్తి 'పోలీసు రక్షణ లేకుండా వచ్చిఉంటే రేవంత్ రెడ్డిని చంపేసేవాణ్ణి' అన్నమాట ఒక యూట్యూబ్ ఛానల్ ప్రసారం చేసింది. ఆ ఛానల్ ఒక రాజకీయ పార్టీ ప్రేరేపిత ఛానల్ అని విమర్శ ఉంది. మొన్నటిదాకా దాదాపు పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఆ పార్టీ ముఖ్యనాయకుడు ఒకరు సొంతంగా నిధులు సమకూర్చి ప్రస్తుతం అధికారంలో ఉన్న పక్షానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం కొనసాగించడానికి ఇటువంటి పలు ఛానళ్ళను ఏర్పాటు చేయించారనే విమర్శ ఉంది. అది నిజమా కాదా అన్న విషయం తేలాల్సి ఉంది. అయితే ఆ ఛానల్లో, ఆ వార్త ప్రసారం చేసిన అనంతరం, దాని అధినేతను అరెస్ట్ చేసిన అనంతరం పోలీసులు చెప్పిన సమాచారమే మన వద్ద ఉంది. సరే, ఎవరో ముఖ్యమంత్రిని దూషిస్తే, ఆయనని చంపుతామని బెదిరిస్తే ఇద్దరు జర్నలిస్టులను, అందునా మహిళలను అదీ తెల్లవారుజామున అరెస్టు చేయడం సబబేనా అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నిన్నమొన్నటి దాకా అధికారంలో ఉండిన పక్షం విమర్శల దాడి చేసింది. వాళ్ళు జర్నలిస్టులే కావాల్సిన అవసరం లేదు, మహిళలైతే చాలు అటువంటి సమయంలో అరెస్టు చేయడం సరికాదు. జర్నలిస్టులు అయినంతమాత్రాన అరెస్టు చేయకూడదా అన్న ప్రశ్నకు ఇక్కడ జైపాల్ రెడ్డి గారు అన్న మాటను ఒకసారి గుర్తు చేసుకుని 'విశ్వసనీయతను కోల్పోవడం అంటే వారికి వారు ఉరి వేసుకోవడం లాంటిదే' అని రేవంత్ రెడ్డి కూడా వదిలేయవచ్చు. కానీ ఈ ధోరణిని అరికట్టకపోతే ఎంత దూరంపోతుంది? ప్రధాన స్రవంతి మీడియా దీన్ని జర్నలిజం అని ఒప్పుకోడానికి సిద్ధంగా లేదు. ఈ కేసులో అరెస్ట్ అయిన మహిళను పోలీసులు అరెస్టు చేయడం ఇది రెండోసారి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓ పారిశ్రామికవేత్త, రియల్ ఎస్టేట్ వ్యాపారికి వ్యతిరేకంగా ఒక టీవీలో కథనాలు ప్రసారం చేశారని తనపై బిఆర్ఎస్ నేతలు కక్షగట్టినట్లు అప్పట్లో ఆమె తెలిపారు. 2019 జనవరిలో ఆమె మీద ఒక వ్యక్తి ఎస్సి, ఎస్టి వేధింపుల కేసుపెట్టగా, జులైలో ఆమెను ఇలాగే ఇంటికొచ్చి మరీ బలవంతంగా అరెస్టు చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిన బిఆర్ఎస్ నాయకులే ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో జరిగితే దాన్ని ఫాసిజం అనడం హాస్యాస్పదంగా ఉన్నది. ముఖ్యమంత్రి ఇవాళ శాసనసభలో తన ప్రసంగంలో 'విశృంఖలత్వాన్ని ఆపాలి' అని అన్నారు. ఈ విశృంఖలత్వం ఎవరివల్ల జరుగుతున్నది? ఇటువంటి ధోరణి అసలు జర్నలిజం అవుతుందా? మీడియాకి 'గేట్ కీపింగ్' ఉంటుంది. ఒక విలేఖరి రాసే వార్త లేదా వీడియో బయటికి రావడానికి ముందు అది సరైన వార్త అవునా కాదా, దాన్ని ప్రచురించవచ్చునా, ప్రసారం చేయవచ్చునా లేదా అని చూడవలసిన బాధ్యతను నిర్వర్తించేవాళ్లే గేట్ కీపర్లు. ఇప్పుడు అటువంటివి లేవు. తామరతంపరగా వచ్చిన యూట్యూబ్ ఛానళ్ళపైన పర్యవేక్షణ లేదు. ఇది మంచి, ఇది చెడు అని చెప్పేవాళ్ళు లేరు. అలాగని, అన్ని యూట్యూబ్ ఛానళ్లను ఒకేగాటన కట్టలేం. ఎంతో మంచి కంటెంట్‌ను ఇస్తున్న వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానళ్లు కూడా ఉన్నాయి. ఉదాహరణకు రవీష్ కుమార్, ధ్రువ రాథోడ్, శేఖర్ గుప్తా, సిద్ధార్థ వరదరాజన్ వంటివారు నిర్వహిస్తున్న కొన్ని యూట్యూబ్ చానళ్ళు చక్కటి కంటెంట్ ఇస్తున్నాయి. ఇద్దరు మహిళా జర్నలిస్టుల అరెస్టుకు దారితీసిన మహబూబాబాద్ రైతు అని చెప్పుకుంటున్న వ్యక్తి మాట్లాడిన మాటల వీడియో ప్రత్యక్ష ప్రసారం ఏమీ కాదు%ఔ% ఎడిట్ చేయడానికి వీలులేకపోయింది అని సమర్థించుకోడానికి. అంతేకాదు, ముఖ్యమంత్రిని ఉద్దేశించి అలా మాట్లాడకూడదు అన్న మహిళ తానే స్వయంగా ఆ వార్త మొత్తాన్ని తన ట్విట్టర్‌లోనో, ఇంకెక్కడో పోస్ట్‌చేసి బహుళ ప్రచారం కల్పించారు. సావకాశంగా ఎడిట్ చేసుకొని ప్రసారం చేయగలిగినంత సమయం ఉన్నా, ఆ ఛానల్ వారు అభ్యంతరకరమైన భాషను తొలగించే ప్రయత్నంకానీ, 'ముఖ్యమంత్రినే చంపేసేవాళ్ళం' అనే మాటని తొలగించే ప్రయత్నం కానీ చేయకుండా పైగా తమ మీద కేసులు పెడతారేమో అని కూడా చెప్పుకున్నారు. అడ్డగోలుగా, అసభ్యకరమైన మాటలను జనంలోకి వదలడమే కాకుండా దీని పర్యవసానంగా ప్రభుత్వం తమపైన చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్టయితే హీరోలమైపోతాం అనుకున్నారు. అదేం జరగలేదు. బాధ్యత కలిగిన జర్నలిస్ట్ సంఘాలు గాని, మీడియా సంస్థలు గాని దీన్ని పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. పైగా ఇంత జుగుప్సాకరమైన వీడియోలను జనంలోకి వదిలిన విశృంఖలత్వాన్ని చీదరించుకున్నారు కూడా. ఈ కారణంవల్లనే కదా ముఖ్యమంత్రికి శనివారంనాడు శాసనసభలో ఒక చట్టం తెస్తాం అనే అవకాశం లభించింది. 2005 నాటి జాతీయ సదస్సులో స్వీయ నియంత్రణ లేకపోతే ఇంకెవరో వచ్చి నియంత్రిస్తారు, అక్కడిదాకా తెచ్చుకోవద్దు అని రామోజీరావు, ఎంజె అక్బర్, కుల్దీప్ నాయర్, రాజ్దీప్ సర్దేశాయి, స్వామి అగ్నివేశ్, శాంతాసిన్హా, కేజీ కన్నబిరాన్ వంటి ప్రముఖులు హెచ్చరించారు. ఇవాళ సామాజిక మాధ్యమాల పేరిట కొందరు యూట్యూబర్లు సంచలనాలకోసమో, ఇతరేతర ప్రలోభాలకు లొంగి లేదా ప్రయోజనాలు ఆశించో రాస్తున్న, ప్రసారం చేస్తున్న చెత్త కారణంగా, అక్కడిదాకా తెచ్చారనిపిస్తున్నది. 20 సంవత్సరాల తర్వాత ఇప్పుడు మళ్ళీ ఒకసారి వార్తా మాధ్యమాలకు లక్ష్మణ రేఖ అవసరమా అన్న అంశాన్ని కొద్ది మార్పులు చేసి వార్తామాధ్యమాలకు ఇటువంటి యూట్యూబ్ ఛానళ్ళు, ఇతర వెబ్ సైట్లకు మధ్య ఒక స్పష్టమైన గీత గీయవలసిన అవసరం చాలా ఉందనిపిస్తుంది. ప్రస్తుతం జరుగుతున్నదంతా జర్నలిజానికి, ప్రభుత్వానికి మధ్య వివాదం కాదు, ఇది ఒక యూట్యూబ్ ఛానల్‌కు, అధికారులకు మధ్య జరుగుతున్న వివాదం. ఈ యూట్యూబ్ ఛానళ్ళకు ఎటువంటి నిబంధనలు లేవు, ఎటువంటి చట్టాలు వర్తించవు కాబట్టి వీరి చర్యల్ని సమర్థించవలసిన అవసరం లేదు. వాటిమీద జరిగే చట్టపరమైన చర్యలను వ్యతిరేకించవలసిన అవసరం లేదు. శాసనసభలో శనివారంనాడు ముఖ్యమంత్రి అన్నట్టు జర్నలిజాన్ని పునర్ నిర్వచించుకోవాల్సిన సమయం వచ్చిందా? "వార్తాపత్రికలు, ఇతర మీడియా సంస్థలు తమ విశ్వసనీయతను కోల్పోయినప్పుడు వాటికి వేరే శిక్షలు వేయవలసిన అవసరం ఏమీ ఉండద ని, విశ్వసనీయత కోల్పోవడమంటేనే తనను తానే ఉరితీసుకున్నంత ఘోరమైన నేరమని జైపాల్ రెడ్డి అన్నారు. అదే సభలో మరో ముఖ్య అతిథి, అప్పటి ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షుడు జస్టిస్ జీఎన్ రే మాట్లాడుతూ 'లక్ష్మణ రేఖ అనేది రామాయణ కాలంలో సీత కోసం లక్ష్మణుడు గీసినది, ఇవాళ మీడియాకు ఇతరులు ఎవరైనా ఇలాంటి రేఖను గీయవలసిన అవసరం ఉన్నదా? స్వీయ నియంత్రణకు మించిన లక్ష్మణ రేఖ ఏం ఉంటుంది? అందుకని మీడియా ఈ రేఖను తానే గీసుకోవాలి. దాన్ని దాటి పోకుండా తనను తాను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి' అన్నారు.

# పర్యాటకులపై పైశాచికత్వం



దేశంలో కశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు ఎన్నో చారిత్రక పర్యాటక ప్రాంతాలున్నాయి. వీటిని సందర్శించడానికి విదేశాల నుంచి కొన్ని వేల మంది పర్యాటకులు వస్తుంటారు. భారత పర్యాటకరంగం ప్రస్తుతం 250 బిలియన్ డాలర్ల ఆదాయంతో వర్ధిల్లుతుండగా, మరో పదేళ్లకు 523 బిలియన్ డాలర్ల వరకు వృద్ధి చెందుతుందని అంచనా. 2023లో విదేశీ పర్యాటకులు 9.24 మిలియన్ల మంది వరకు అరుదెంచగా, 2028 నాటికి ఈ సంఖ్య 30.5 మిలియన్లకు చేరుతుందని అంచనా. 2034 నాటికి జిడిపికి రూ. 43,25,000 వరకు ఆదాయం సమకూరుతుందని చెబుతున్నారు. ఈ అద్భుతమైన అంచనాలు సాకారం కావాలంటే స్వదేశీ, విదేశీ పర్యాటకులకు తగిన ఆతిథ్యం నుంచి భద్రత వరకు వివిధ సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ఎలాంటి భయాందోళనలకు, అఘాయిత్యాలకు గురికాకుండా పర్యాటకులు స్వేచ్ఛగా, నిర్భయంగా చారిత్రక, సుందర ప్రదేశాలను సందర్శించే ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే పర్యాటకులు తమ జీవితాంతం ఈ జ్ఞాపకాలను గుర్తు పెట్టుకోగలుగుతారు. కానీ గత రెండు మూడేళ్లుగా విదేశీ పర్యాటకులపై ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుండడం భారత పర్యాటక రంగాన్ని అప్రతిష్ఠపాలు చేస్తున్నాయి. దక్షిణాదిలోని హంపీ విజయనగర సామ్రాజ్య చారిత్రక ఆనవాళ్లు ప్రపంచ చరిత్రలో చెప్పుకోదగినవి. 14 వ శతాబ్దం నుంచి 16 వ శతాబ్దం వరకు విజయనగర వైభవం వర్ధిల్లింది. ఆ సామ్రాజ్య పరిపాలకుల్లో శ్రీకృష్ణదేవరాయలు కీర్తి చిరస్మరణీయం. ఆనాటి కట్టడాల శిథిలాలను సందర్శించడానికి విదేశాల నుంచి విశేష సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో మార్చి 6 వ తేదీ రాత్రి టూరిస్టులపై జరిగిన అఘాయిత్యం సంచలనం కలిగించింది. ఇజ్రాయెల్ నుంచి వచ్చిన టూరిస్టు యువతి, అమెరికా టూరిస్టు డేనియల్, నాసిక్‌కు చెందిన టూరిస్టు పంకజ్, ఒడిశాకు చెందిన బిబ్బాస్, స్థానిక హోమ్‌స్టే యజమానురాలు హంపీ సమీపంలో అనెగొంది ప్రాంతంలో మార్చి 6 వ తేదీ రాత్రి నక్షత్రాలను సందర్శించడానికి వెళ్లగా వీరిపై దుండగులు దాడి చేశారు. ఇజ్రాయెల్ టూరిస్టు యువతిపైన, హోమ్‌స్టే యజమానురాలిపైన ముగ్గురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వారి వద్ద ఉన్న రూ. 9500 నగదు, రెండు మొబైల్ ఫోన్లను కాజేశారు. ఈ బృందంలో ఉన్న ముగ్గురు పురుషులపై దాడి చేసి వారిని తుంగభద్ర కాలువలోకి తోసేశారు. డేనియల్, పంకజ్ ప్రాణాలతో బయటపడగా బిబ్బాస్ మృతదేహం తరువాత బయటపడింది. కొప్పల్ ప్రాంతంలోని సనపుర సరస్సువద్దకు రాత్రి పూట నక్షత్రాలను సందర్శించడానికి సాధారణంగా ఎవరూ వెళ్లరని, అక్కడ చిరుత పులులు, ఎలుగుబంట్లు ఎక్కువగా సంచరిస్తుంటాయని స్థానికులు చెప్పారు. ఈ దుర్ఘటన హంపీ క్షేత్ర పర్యాటక చరిత్రలో విషాద ఘట్టంగా మిగిలింది. హంపీ సర్కిల్ ఆర్కియాలజీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 202425 డిసెంబర్ వరకు 5.8 లక్షల స్వదేశీ టూరిస్టులు, 9357 మంది విదేశీ టూరిస్టులు హంపీని సందర్శించడానికి రాగా, వీరిలో ఇజ్రాయెల్, ఐరోపాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ఏటా హోలీ వేడుక జరుపుకోవడానికి హంపీకి టూరిస్టులు భారీ సంఖ్యలో వస్తుంటారు. కానీ ఈసారి టూరిస్టుల సంఖ్య బాగా తగ్గింది. అత్యాచార సంఘటన కూడా దీనికి కారణం కావచ్చు. హంపీ ప్రాంతంలో అనధికార అతిథి గృహాలు ఎక్కువగా నడుస్తున్నాయి. 2020 లో తుంగభద్ర నదిలోని విరుపాపుర గడ్డి ద్వీపంలో ఏర్పాటైన అక్రమ రిసార్టులను అధికారులు కూల్చివేశారు. ఇక్కడ విస్కీ పార్టీలు, డ్రగ్ వినియోగం భారీగా జరుగుతోందని స్థానికులనుంచి ఫిర్యాదులు కూడా పోలీసులకు అందుతున్నాయి. హంపీ ప్రాంతంలో టూరిస్టులపై అత్యాచార సంఘటన మరువక ముందే హంపీ ప్రాంతంలోనే మరో ఇజ్రాయెల్ టూరిస్టు మహిళపై అత్యాచారం జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఇదిలా ఉండగా, భారత పర్యటనకు వచ్చిన ఓ బ్రిటిష్ మహిళపై ఢిల్లీలోని హోటల్‌లో ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడిన సంఘటన జరిగింది. మహారాష్ట్ర, గోవాలో పర్యటించడానికి బాధితురాలు గత నెలలో భారత్‌కు చేరుకున్నారు. కొద్ది రోజుల పాటు ముంబైలో పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో కైలాస్ అనే 24 ఏళ్ల వ్యక్తితో పరిచయం అయింది. తనను కలిసేందుకు ఢిల్లీ రావాలని కైలాస్ కోరడంతో ఆమె ఢిల్లీ చేరుకున్నారు. మహిపాల్ పుర్ ప్రాంతంలో ఓ హోటల్‌లో గది తీసుకున్నారు. తొలుత ఆ రాత్రి హోటల్‌లో పనిచేసే వ్యక్తి లిఫ్ట్‌లో తనపై లైంగికంగా దాడి చేశాడని, ఆ తర్వాత కైలాస్ అత్యాచారానికి పాల్పడ్డాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. 2024 మార్చిలో జార□ండ్‌లోని దుమ్‌కా జిల్లా లో భారత్‌లో పర్యటించడానికి వచ్చిన స్పెయిన్ దంపతులపై దుండగులు దాడి చేయడమేకాక, స్పెయిన్ మహిళపై అత్యాచారం జరపడం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. బీహార్ మీదుగా నేపాల్ బయలుదేరిన వీరు ప్రపంచ యాత్రకు సిద్ధం అయ్యారు. దారిలో ఓ ప్రాంతంలో తాత్కాలిక గుడారంలో ఉన్న ఆమెపై స్థానిక యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిపై ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ దారుణంపై జార□ండ్ అసెంబ్లీలో తీవ్ర దుమారం రేగింది. మొత్తం ఏడుగురు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే దేశంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు తగిన భద్రత ప్రశ్నార్థకంగా తయారైంది. దేశం మొత్తం మీద శిక్షణ పొందిన, రిజిస్టర్ అయిన టూరిస్టు గైడ్లు ఉన్నప్పటికీ, ప్రత్యేక పోలీస్ బలగాల రక్షణ మాత్రం లోటుగా కనిపిస్తోంది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు కేంద్రం కూడా పర్యాటక ప్రదేశాలకు తగిన భద్రత కల్పించవలసిన అవసరం ఉంది.

# అభాండాలు, అసత్యాలు విపక్షాలకదే పని!

%అసత్యాలను పదే పదే వల్లెవేస్తే అవే వాస్తవాలవుతాయనే భ్రమల్లో ప్రతిపక్షాలున్నాయి. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనే అభద్రతా భావంతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ నిరాధార అవాస్తవ ఆరోపణలతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రభుత్వంపై అభాండాలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటీ నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేని ఈ పార్టీలు కలిసికట్టుగా కుట్రలు పన్నుతున్నాయి. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తమ సంక్షేమానికి పాటుపడేది ఎవరో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు. సబ్బండ వర్గాలు పోరాడి సాధించుకున్న తెలంగాణకు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో, కేంద్రంలో పదకొండేళ్ల బిజెపి పాలనలో తీవ్రఅన్యాయమే జరిగింది. రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం నుండి తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నిధులు, హక్కులపై బిజెపి ప్రభుత్వం వివక్ష చూపించినా పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ స్వార్థ రాజకీయ ప్రయోజనాలతో చోద్యంచూస్తూ కాలం గడిపింది. బిఆర్ఎస్ హయాంలో పాడిందే పాట, ఆడిందే ఆటగా కేంద్రంలోని బిజెపి తెలంగాణకు అన్యాయం చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై కేంద్రాన్ని నిలదీస్తుంటే ఈ పార్టీలు తట్టుకోలేక ప్రభుత్వంపై అవాస్తవాలతో ఎదురుదాడి చేస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధికోసం కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించడం లేదని ఒకపక్క బిజెపి విమర్శిస్తుంటే, సిఎం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని మరోపక్క బిఆర్ఎస్ ఆరోపిస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీని కలవకపోతే ఒకరు, కలిస్తే మరొకరు విమర్శించడం వారి అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం. తెలంగాణ హక్కుల సాధనకోసం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని నిలదీస్తుంటే రాష్ట్ర బిజెపి నేతలు ఇక్కడ భుజాలు తడుముకుంటున్నారు. రాష్ట్ర విభజన హామీలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కు, నవోదయ స్కూళ్లు, ఐఐఎం మొదలుగు వాటి గురించి ఎన్నిసార్లు కోరినా స్పందన లేదు. రాష్ట్ర నుండి ఒత్తిడి రావడంతో త్వరలో ఆర్ఆర్ఆర్‌కు మోడీ శంకుస్థాపన చేస్తారని బిజెపి నేతలు ప్రకటనలు చేయడం సంతోషకరం. రాష్ట్రానికి సంబంధించిన 28 ప్రధానమైన ప్రాజెక్టులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రేడియల్ రోడ్డు, మెట్రో రెండో దశ, హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రెయినేజీ వ్యవస్థ పనులు, హైదరాబాద్ బందర్ హైవే పనులు, మూసీ రివర్ ఫ్రంట్, గోదావరి మూసీ లింకు, పవర్ గ్రిడ్ పనులున్నాయి. విభజన హామీల్లో భాగంగా పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కోరితే సాంకేతిక కారణాలు చూపుతూ ప్రభుత్వం పరిశీలనలో లేదని రాజ్యసభలో తెలపడం రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్న వివక్షకు నిదర్శనం. న్యాయంగా రావాల్సిన నిధుల గురించి ప్రశ్నిస్తే మమ్మల్ని అడిగి హామీలిచ్చారా అంటూ ఎదురు ప్రశ్నించడం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికే చెల్లింది. దేశం లో ఒక పార్టీ మరో పార్టీని అడిగి హామీలిస్తుందా..? బిజెపి ఇతర రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీలను అడిగి హామీలిస్తుందా..? రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వానికి వెళ్తున్న పన్నుల్లో తెలంగాణలకు న్యాయంగా దక్కాల్సిన వాటా కోరుతున్నాం. విభజన హామీలను డిమాండ్ చేస్తున్నాం. అంతేకానీ కేంద్రం రాష్ట్రానికి ఇచ్చేది భిక్షకాదని బిజెపి నేతలు గ్రహించాలి. విశ్వనగరంగా రూపొందుతున్న గ్రేటర్ హైదరాబాద్‌లో మెట్రో ప్రాజెక్టు, మూసీ సుందరీకరణ కోసం కేంద్రం నుండి నిధులు రాబట్టాల్సిన రాష్ట్ర బిజెపి నేతలు కాంగ్రెస్‌పై ఎదురుదాడి చేయడం తెలంగాణ అభివృద్ధిపై వారికున్న చిత్తశుద్ధి తెలియజేస్తుంది. కేంద్రంలోని బిజెపి తమ హామీలను నెరవేర్చదు కానీ, రాష్ట్ర ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదని విమర్శించడం విడ్డూరం. పదేళ్లు తెలంగాణను పాలించి రాష్ట్రాన్ని దివాళా తీయించిన బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ 15 నెలల్లో చేసిన అభివృద్ధిని తట్టుకోలేక అల్లకల్లోలం అంటూ రాద్ధాంతం చేస్తోంది. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రాకుండా బాధ్యతారాహిత్యంగా ఉండే కెసిఆర్ అడపాదడపా ఫాంహౌస్ బయటకు వస్తూ ఏదో ఒక ప్రకటన చేస్తూ హడావుడి చేయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాలను ఏనాడు పట్టించుకోరు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళాశక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం, ఉచిత బస్సు ప్రయాణంతో రోజూ 30 లక్షల మంది మహిళలకు, గ్యాస్ సబ్సిడీతో 40 లక్షల కుటుంబాలకు, ఉచిత విద్యుత్‌తో 50 లక్షల కుటుంబాలకు, ఆరోగ్యశ్రీ పెంపుతో నిరుపేదలకు ప్రయోజనం కలుగుతున్నా ఇవి అభివృద్ధిగా, హామీలను నెరవేర్చినట్టుగా ప్రతిపక్షాలకు కనిపించడం లేదు. రైతు రుణమాఫీతో 22.50 లక్షల మంది ప్రయోజనం పొందారు. గతంలో రైతుబంధు రూ. 10 వేలు ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ రైతు భరోసా కింద రూ. 12 వేలు ఇస్తుంది. 4 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 40 లక్షల మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నా ప్రతిపక్షాలు వాటిని కప్పిపుచ్చుతూ హామీలను నెరవేర్చలేదని అసత్యాలను ప్రచారం చేస్తున్నాయి. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కెసిఆర్ తమ కుటుంబసభ్యులకే రాజకీయ ఉపాధి ఇచ్చుకున్నారు కానీ, యువతను పట్టించుకోలేదు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 55 వేలకు పైగా నియామకాలు చేపట్టి రికార్డు సృష్టిస్తే ప్రతిపక్షాలు అరిగిపోయిన రికార్డులా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్న వివక్షపై ప్రతిపక్షాలు ఏనాడు నోరువిప్పవు. తమ పదేళ్ల పాలనలో స్వార్థ రాజకీయాలకోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో లాలూచీపడి %ఓ%న కెసిఆర్ ఇప్పుడూ అదే పంథాను కొనసాగిస్తున్నారు. గతంలో తెరవెనుకయితే, ఇప్పుడు బహిరంగంగానే బిజెపికి చేదోడుగా ఉంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తే బిఆర్ఎస్, బిజెపి నేతలు గైర్హాజరు కావడం వారి బాధ్యతారాహిత్యాన్ని తెలియజేయడమే కాకుండా ఆ రెండు పార్టీలు ఒక్కటేనని మరోసారి నిరూపితమైంది. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోయాక జరిగిన పార్లమెంట్, ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయనేది బహిరంగ రహస్యమే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి చరిత్ర సృష్టించడమే కాక, రాబోయే స్థానిక ఎన్నికల్లో 42% టికెట్లు బిసిలకు ఇస్తుందని పార్టీ ఇప్పటికే ప్రకటించినా, బిఆర్ఎస్, బిజెపిలు దీనిపై తమ వైఖరిని తెలపకుండా కూడబలుకుకొని కులగణన ప్రక్రియే తప్పంటూ నిరాధార ఆరోపణలకు దిగుతున్నాయి. రాష్ట్ర అభివృద్ధికి, రాజకీయాలను ముడిపెడుతూ బిఆర్ఎస్ తీరుతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. గతంలో కెసిఆర్ పలు సందర్భాల్లో ప్రధాన మంత్రి మోడీ రాష్ట్రానికి వస్తే ప్రోటోకాల్ పాటించలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి భేషజాలకుపోకుండా రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం కేంద్రంతో సయోధ్యగా ఉంటూనే, రాష్ట్ర ప్రయోనాలకు భంగం కలిగితేమాత్రం వెనుకంజ వేయకుండా ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులతోపాటు కులగణన, బిసిలకు 42% రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రానికి అన్యాయం, యూనివర్సిటీలపై కేంద్రం పెత్తనం మొదలగు అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో తలపడడానికి కాంగ్రెస్ పోరుబాట పడుతోంది. ఈ పోరాటాలపై కాంగ్రెస్‌తో బిఆర్ఎస్ కలిసి వస్తుందా..? లేదా స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతుందా..? అనేది ఆ పార్టీ తేల్చుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ బిసిలకు స్థానిక ఎన్నికల్లో, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లపై, ఎస్‌సి వర్గీకరణపై చట్టసభల్లో ప్రత్యేక చర్చపెట్టి తీర్మానంచేసి కేంద్రానికి పంపనుంది. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే ఈ తీర్మానాలను కేంద్రం కూడా ఆమోదించేలా బిజెపి, బిఆర్ఎస్ కృషి చేయాలి. దీనిపై కుట్రలకు తెరలేపితే బడుగు బలహీనవర్గాల పక్షాన కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంతో తలపడడం ఖాయం. మొన్నటి ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మహిళను ఎంపిక చేయడమే కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తెలియజేస్తున్నది. మరోవైపు చాలాకాలం తర్వాత కెసిఆర్ బడ్జెట్ సమావేశాల కోసం శాసనసభకు రావడం సంతోషం. ఆయన ఈ సమావేశాల్లో ప్రజాభివృద్ధి కోసం ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇస్తారని ఆశిద్దాం. చింత చచ్చినా పులుపు చావదన్నట్టు కెటిఆర్‌లో అధికారం పోయినా అహంకారం మాత్రం తగ్గలేదు. అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగాన్ని ఆయన కాంగ్రెస్ కార్యకర్త ప్రెస్‌మీట్‌లా ఉందని గవర్నర్‌ను అవమానించడం దురదృష్టకరం.

# ప్రపంచంలో రాజధాని లేని దేశం ఉందని తెలుసా..!

## అతి చిన్న ద్వీప దేశం భూతల స్వర్గమే..

ప్రపంచంలో అధికారికంగా రాజధాని నగరం అంటూ లేని దేశం లేదు. అదే విధంగా దేశంలో రాష్ట్రాలకు రాజధాని, జిల్లాలు వంటి వాటికి ప్రధాన నగరాలు పరిపాలన కేంద్రాలుగా ఉంటాయి. అయితే మన దేశంలో పదేళ్లకు పైగా రాజధాని అంటూ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఇప్పటికే ఈ విషయంపై రకరకాల ఫన్నీ కామెంట్స్ చేస్తూ ఉంటారు పూర్వం రాజుల కాలంలోనైనా.. ఇప్పటి ఆధునిక కాలంలోనైనా సరే రాజధాని నేక ఒక సంప్రదాయంగా కొనసాగుతుంది. ఒక ప్రధాన నగరాన్ని ఎంపిక చేసుకుని దాని ఆధారంగా రాజ్యాన్ని లేదా దేశాన్ని పాలిస్తారు. నాటి రాజుల కాలం నుంచి నేటి దేశాల కాలం వరకూ ప్రపంచంలో అధికారికంగా రాజధాని నగరం అంటూ లేని దేశం లేదు. అదే విధంగా దేశంలో రాష్ట్రాలకు రాజధాని, జిల్లాలు వంటి వాటికి ప్రధాన నగరాలు పరిపాలన కేంద్రాలుగా ఉంటాయి. అయితే మన దేశంలో పదేళ్లకు పైగా రాజధాని అంటూ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఇప్పటికే ఈ విషయంపై రకరకాల ఫన్నీ కామెంట్స్ చేస్తూ ఉంటారు నెటిజన్లు.. అయితే అసలు ప్రపంచంలోనే రాజధాని అంటూ లేని దేశం ఒకటి ఉందని తెలుసా..!ప్రపంచంలోనే రాజధాని లేని దేశం ఉంది. అయినా సరే ఆ దేశం తమ దేశ కార్యాకలపాలను రాజధాని లేకుండా చక్కగా నిర్వహిస్తోంది. ఈ దేశం పేరు నౌరు అనే ద్వీప దేశం. ఈ దేశం గురించి అతి తక్కువ మందికి తెలుసు. ప్రపంచంలో అధికారికంగా రాజధాని నగరం అంటూ లేని దేశం నౌరూ ఒక్కటే. ప్రపంచంలో అతిపెద్ద ద్వీప దేశం ఇండోనేషియా.. అయితే అతి చిన్న ద్వీప దేశం నౌరు.నౌరు దేశం మైక్రోనేషియన్ దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఉంది. కేవలం ఈ దేశం 21 చదరపు కిలోమీటర్ల మేర మాత్రమే విస్తరించి ఉంది. చిన్న బంగాళదుంప ఆకారంలో కనువిందు చేసే ఈ దేశంలో వాతావరణం





ఆహ్లాదకరంగా ఉంటుంది. అందుకనే దీనిని 'ఆహ్లాదకరమైన ద్వీపం' అని కూడా పిలుస్తారు. ప్రపంచంలోనే అతి చిన్న స్వతంత్ర రిపబ్లిక్ దేశం అతి తక్కువ జనాభా గల దేశాల్లో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇక్కడ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. 2018 జనాభా లెక్కల ప్రకారం ఈ దేశంలో కేవలం 11 వేల మంది మాత్రమే నివసిస్తున్నారు. ఇక్కడ నివసించే వారు కొందరు క్రైస్తవ మతాన్ని నమ్మితే.. కొందరు అసలు ఏ మతాన్ని నమ్మని వారు కూడా ఉన్నారు. అంతేకాదు ఈ దేశానికి ప్రత్యేకంగా రక్షణ వ్యవస్థ అంటూ ఏమీ లేదు. ఈ ద్వీప దేశ రక్షణ బాధ్యతలను ఆస్ట్రేలియా పర్యవేక్షిస్తుంది.ఉంటుంది.

# మైనారిటీ మత పెద్దలతో యూనస్ సమావేశం..

## దోషులు ఎవరైనా శిక్ష తప్పదని హెచ్చరిక..

బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రధానిగా ముహమ్మద్ యూనస్ పదవిని చేపట్టిన తర్వాత ఆ దేశంలో పరిస్తితులు దారుణంగా ఉన్నాయి. హిందుల సహా మైనారిటీలపై దాడులు చేస్తున్నారు. అంతేకాదు సన్యాసి చిన్మయకృష్ణ దాస్ అరెస్టు చేశారు. బెయిల్ రాకుండా శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని హిందువులు సహా మైనారిటీలు ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వీధుల్లోకి వచ్చారు. ఈ పరిస్థితిలో మహ్మద్ యూనస్ మత పెద్దలతో జాతీయ సమైక్యతపై చర్చలు జరిపారు. %ద్ఘుఅస్త్రశ్రీఖుఎవంష్ట్ర%: మైనారిటీ మత పెద్దలతో యూనస్ సమావేశం.. దోషులు ఎవరైనా శిక్ష తప్పదని హెచ్చరిక.. బాధితులకు తక్షణమే పరిహారం
బంగ్లాదేశ్ లో హిందువులతోపాటు మైనారిటీలపై వరసగా దాడులు జరుగుతున్నాయి. హిందూ ఆలయాలను ధ్వసం చేస్తున్నారు. అయితే బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వానికి ఆ దేశంలోని హిందువుల సహా మైనార్టీలకు భద్రతను కల్పించాలని భారత్ పదేపదే సందేశాలు పంపింది. మరోవైపు బ్రిటన్, అమెరికా దేశాలు కూడా తమ గళం వినిపిస్తూ బంగ్లాదేశ్ లోని పరిస్థితిపై ఆందోళనను వ్యక్తం చేశాయి. చివరికి ఆ దేశ తాత్కాలిక ప్రధాని యూనస్ పరిపాలన అధికారులు స్వదేశీ, విదేశాల నుంచి వస్తున్న ఒత్తిడికి తలొగ్గారు. బంగ్లాదేశ్‌లోని అన్ని మతాల ప్రతినిధులతో తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహ్మద్ యూనస్ గురువారం సమావేశమయ్యారు. వివిధ మతాల ప్రతినిధులతో సమావేశం అయి తద్వారా బంగ్లాదేశ్‌లో అన్ని మతాలు సమానమే అనే ఐక్యత చిత్రాన్ని ప్రపంచం ముందు ప్రదర్శించడానికి తాత్కాలిక ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.సన్యాసి చిన్మయికృష్ణ దాస్ అరెస్ట్ .. అనంతరం ఆలయాలపై దాడులు, కృష్ణ దాస్ కేసు తీసుకుంటే ఇబ్బంది తప్పదనే హెచ్చరికలో ఆ దేశం ఒక రణరంగంగా మారింది. బంగ్లాదేశ్‌లోని హిందువులు సహా మైనారిటీలు కృష్ణ దాస్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వీధుల్లోకి వచ్చారు. ఈ ఆందోళన చేస్తున్న బృందాలపై వివిధ సర్కిల్‌ల్లో దాడులు జరిగాయి. ఈ పరిస్థితిలో మహ్మద్ యూనస్ మత పెద్దలతో జాతీయ సమైక్యతపై చర్చలు జరిపారు. గురువారం



మధ్యాహ్నం రాజధాని ఢాకాలోని బంగ్లాదేశ్ ఫారిన్ సర్వీస్ అకాడమీలో ఈ సమావేశం జరిగింది.అంతకుముందు వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి ప్రతినిధులతో తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు సమావేశం నిర్వహించారు. జాతీయ సమైక్యత పిలుపుపైమహ్మద్ యూనస్ విద్యార్థి నాయకులు, రాజకీయ పార్టీలు, మత సంఘాల నాయకులతో విడివిడిగా సమావేశం నిర్వహించనున్నట్లు యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, యూనస్ మంగళవారం సాయంత్రం విద్యార్థి నాయకులతో, బుధవారం ప్రధాన రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. గురువారం మత పెద్దలతో సమావేశమయ్యారు.ముస్లిం, హిందూ, క్రిస్టియన్ , బౌద్ధ సంఘాల నాయకులు హాజరైన సమావేశంలో యూనస్ మాట్లాడుతూ.. విదేశీ మీడియా నివేదికలు, ప్రజలు చెబుతున్నది విన్న తన మనస్సులో అనేక ప్రశ్నలు తలెత్తాయని.. ఈ విషయం గురించి తెలుసుకునేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్ల చెప్పాడు. ఖచ్చితమైన సమాచారం సేకరించి సమస్యను పరిష్కరించడంలో నాయకులు సహకారం అందించాలని కోరుతున్నారు.బంగ్లాదేశ్ పౌరులందరికీ సమాన హక్కులు ఉన్నాయని వారి హక్కులకు హామీ ఇచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే యూనస్ అన్నారు. దేశంలో మైనారిటీలపై దాడులు జరిగితే తక్షణమే సమాచారాన్ని సేకరించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని సూచించారు. దోషులు ఎవరైనా తమ చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా మంచి వాతావరణాన్ని సృష్టించేందుకు చర్యలు తీసుకోనున్నామని బాధితులకు తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్య సలహాదారుకి సూచించారు. "మా మధ్య విభేదాలు ఉన్నప్పటికీ మేము ఒకరికొకరు శత్రువులం కాదు" అని అతను మత పెద్దలకు చెప్పినట్లు డైలీ స్టార్ వార్తాపత్రిక పేర్కొంది.

# ప్రపంచంలోనే వింత ఉలాన్ కుటుంబం..

## కోతుల్లా నడుస్తూ శాస్త్రవేత్తలకు పెను సవాల్..

ఒకరిద్దరు కాదు ఆ కుటుంబం మొత్తంలో అందరూ వీపు వంచి నేలపై చేతులు పెట్టి అంటే కోతుల్లా నడుస్తారు. ఈ వింత ప్రపంచంలోని శాస్త్రవేత్తలకు పెను సవాల్ గా మారింది. 2 చేతులు , 2 కాళ్ళతో నడిచే టర్కిష్ కి చెందిని ఉలాస్ కుటుంబం గురించి ఒక డాక్యుమెంటరీని రూపొందించారు. "ది ఫ్యామిలీ దట్ వాక్స్ ఆన్ ఆల్ ఫోర్సెస్" అనే ఈ డాక్యుమెంటరీలో మొత్తం కుటుంబం, వారి జీవితాల కథ రికార్డ్ చేయబడింది. ఇది వైజ్ఞానిక ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది.డార్విన్ సిద్ధాంతం ప్రకారంకోతుల నుంచి మనుషులు వచ్చారన్నది అందరికీ తెలిసిన విషయమే. శతాబ్దాలు గడిచేకొద్దీ మానవ శరీర నిర్మాణం, జీవన శైలి, అలవాట్లు మారిపోయాయి. అయినప్పటికీ టర్కీలోని ఒక కుటుంబం ఇప్పటికీ 2 చేతులు, 2 కాళ్ళను ఉపయోగించి కోతుల వలె నడుస్తుంది. ఇలా ఒకరిద్దరు కాదు ఆ కుటుంబం మొత్తంలో అందరూ వీపు వంచి నేలపై చేతులు పెట్టి అంటే కోతుల్లా నడుస్తారు. ఈ వింత ప్రపంచంలోని శాస్త్రవేత్తలకు పెను సవాల్ గా మారింది.
2 చేతులు , 2 కాళ్ళతో నడిచే టర్కిష్ కి చెందిని ఉలాస్ కుటుంబం గురించి ఒక డాక్యుమెంటరీని రూపొందించారు. "ది ఫ్యామిలీ దట్ వాక్స్ ఆన్ ఆల్ ఫోర్సెస్" అనే ఈ డాక్యుమెంటరీలో మొత్తం కుటుంబం, వారి జీవితాల కథ రికార్డ్ చేయబడింది. ఇది వైజ్ఞానిక ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు చెందిన పరిణామాత్మక మనస్తత్వవేత్త ప్రొఫెసర్ నికోలస్ హంఫ్రీ.. ఈ విషయంపై స్పందిస్తూ మనం 2 కాళ్లపై నడవగల, నిలబడగల సామర్థ్యం కలిగి ఉన్నామని వ్యాఖ్యానించారు. అయితే ఇప్పటికీ ఈ ఉలాస్ కుటుంబం మాత్రం





చేతులు, కాళ్ల సాయంతో జంతువులా నడుస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. అలాగే ఆ కుటుంబంలోని 18 మంది పిల్లలలో 6 మందికి పుట్టుకతోనే అదే అలవాటు ఉంది. వీరు ఎవరూ స్ట్రైట్ గా నిలబడలేరు. నేలపైకి వంగి నడవడానికి వీరు తమ చేతులను, కాళ్ళను ఉపయోగిస్తారు.జలుబు, జ్వరం అనుకుంది.. తీరా చూస్తే.. చేతులు, కాళ్లు తీసేశారు..%బద్ధకాన్ని కేరాఫ్ అడ్రస్ ఈ భర్త.. చెమట కంపు.. భార్య ఏం చేసిందంటేఈ కేసు మానవ పరిణామానికి పెను సవాలు. ఈ సంఘటన మానవజాతి పరిణామాన్ని తారుమారు చేసింది. ఇలా 2 చేతులు, 2 కాళ్లతో నడిచేవారిలో చిన్న మెదడు చిన్నగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. అయితే ఈ సెరెబెల్లమ్ పరిమాణం ఉన్న వ్యక్తులందరూ ఒకే విధమైన ప్రవర్తన కలిగి ఉంటారని.. ఒకేలా నడుస్తారని చెప్పలేమని చెబుతున్నారు.
అలాగే లివర్‌పూల్ విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తలు నిర్వహించిన ఒక అధ్యయనంలో చతుర్భుజాలుగా నడిచే వ్యక్తులు.. సాధారణ మానవుల కంటే కోతుల మాదిరిగానే అస్థిపంజర లక్షణాలను కలిగి ఉన్నాయరని చెబుతున్నారు.

# ప్రపంచంలో అందమైన నల్లని గులాబీలు

## వికసించే ఒకే ఒక ప్రాంతం.. ఎక్కడంటే









ప్రకృతిలో అందాలు అనగానే పువ్వులు గుర్తుకొస్తాయి. రంగు, రూపు, వాసనలతో ఆకట్టుకుంటాయి. ఒకొక్క పువ్వుది ఒకొక్క తీరు. దేనికదే అందం అనిపిస్తాయి. అలాంటి అందమైన పువ్వుల్లో గులాబీ పువ్వులు కూడా ఒకటి. సుగంధానికి, ఆకర్షణకు పెట్టింది పేరు గులాబీ పువ్వు.. దీనిలో లెక్కకు మించి రకాలున్నాయి. అడవి జాతుల గులాబీలు 150 రకాలు ఉండగా.. మానవ సృష్టి అయిన సంకర జాతి గులాబీలు 30,000 వేల రకాలున్నాయి.

గులాబీ పువ్వుల్లో అతి పెద్ద పువ్వు సుమారు 33 ఇంచుల వెడల్పుతో ఉంటుంది. ఇక అతి చిన్న గులాబీ పువ్వు బియ్యం గింజ సైజ్ లో ఉంది. మార్కట్ లో రకరకాలు గులాబీ పువ్వులు రకరకాల రంగుల్లో దొరుకుతాయి. వీటిల్లో కొన్ని తీగ జాతికి చెందినవి కాగా.. మరికొన్ని మొక్క జాతికి చెందినవి.

గులాబీ పువ్వుల్లో అతి పెద్ద పువ్వు సుమారు 33 ఇంచుల వెడల్పుతో ఉంటుంది. ఇక అతి చిన్న గులాబీ పువ్వు బియ్యం గింజ సైజ్ లో ఉంది. మార్కట్ లో రకరకాలు గులాబీ పువ్వులు రకరకాల రంగుల్లో దొరుకుతాయి. వీటిల్లో కొన్ని తీగ జాతికి చెందినవి కాగా.. మరికొన్ని మొక్క జాతికి చెందినవి.

గులాబీలు అంటే గులాబీ రంగు, పసుపు, ఎరుపు, తెలుపు వంటివి ఎక్కువగా గుర్తుకొస్తాయి. అనేకాదు కొన్ని రంగుల కలయికతో ఉన్న గులాబీలు కూడా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నాయి. అయితే నలుపు రంగు గులాబీని ఎప్పుడైనా చూశారా.. అది కూడా ప్రకృతిలో సహజంగా పూచే బ్లాక్ కలర్ రోజ్ గురించి మీకు తెలుసా..

గులాబీలు అంటే గులాబీ రంగు, పసుపు, ఎరుపు, తెలుపు వంటివి ఎక్కువగా గుర్తుకొస్తాయి. అనేకాదు కొన్ని రంగుల కలయికతో ఉన్న గులాబీలు కూడా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నాయి. అయితే నలుపు రంగు గులాబీని ఎప్పుడైనా చూశారా.. అది కూడా ప్రకృతిలో సహజంగా పూచే బ్లాక్ కలర్ రోజ్ గురించి మీకు తెలుసా..

వెల్వెట్ గులాబీనే నలుపు రంగు గులాబీ అని అంటారు. ఇది చూసేందుకు నల్లగా కనిపిస్తుంది. నలుపు రంగు గులాబీ సహజంగా భూమిపై పెరిగే ఏకైక ప్రదేశం ఉంది. అవును ఈ నల్ల గులాబీలు ప్రపంచంలో టర్కీలో మాత్రమే పెరుగుతాయి.

వెల్వెట్ గులాబీనే నలుపు రంగు గులాబీ అని అంటారు. ఇది చూసేందుకు నల్లగా కనిపిస్తుంది. నలుపు రంగు గులాబీ సహజంగా భూమిపై పెరిగే ఏకైక ప్రదేశం ఉంది. అవును ఈ నల్ల గులాబీలు ప్రపంచంలో టర్కీలో మాత్రమే పెరుగుతాయి.

నగరాల్లో జీవన వేగాన్ని తగ్గించడానికి, పర్యావరణ సామరస్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఏర్పాటు అయిన రోజ్ యూనియన్ సంస్థ టర్కీలోని ఓ ప్రధాన నగరంలో పూచే నల్ల గులాబీని ప్రపంచానికి పరిచయం చేసింది.

నగరాల్లో జీవన వేగాన్ని తగ్గించడానికి, పర్యావరణ సామరస్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఏర్పాటు అయిన రోజ్ యూనియన్ సంస్థ టర్కీలోని ఓ ప్రధాన నగరంలో పూచే నల్ల గులాబీని ప్రపంచానికి పరిచయం చేసింది.

ఆగ్నేయ ప్రావిన్స్‌లోని హాల్ఫెటి జిల్లాలోని కొన్ని నేలల్లో మాత్రమే ఈ నల్ల గులాబీ సహజంగా పెరుగుతుంది. డార్క్ కలర్ తో నల్ల గులాబీ .. దీని రేకులతో ప్రసిద్ధి చెందింది. ఈ పువ్వు మార్చి-ఏప్రిల్, అక్టోబర్-నవంబర్లలో వెల్వెట్ రంగుని తలపించేలా డార్క్ నలుపు రంగును కలిగి ఉంటుంది. ఇతర సీజన్లలో ఈ పువ్వు రంగు కొద్దిగా మారుతుంది.

ఆగ్నేయ ప్రావిన్స్‌లోని హాల్ఫెటి జిల్లాలోని కొన్ని నేలల్లో మాత్రమే ఈ నల్ల గులాబీ సహజంగా పెరుగుతుంది. డార్క్ కలర్ తో నల్ల గులాబీ .. దీని రేకులతో ప్రసిద్ధి చెందింది. ఈ పువ్వు మార్చి-ఏప్రిల్, అక్టోబర్-నవంబర్లలో వెల్వెట్ రంగుని తలపించేలా డార్క్ నలుపు రంగును కలిగి ఉంటుంది. ఇతర సీజన్లలో ఈ పువ్వు రంగు కొద్దిగా మారుతుంది.

ఈ నల్ల గులాబీలు, టర్కిష్‌లో "కరాగుల్" అని పిలుస్తారు. ఇతర గులాబీ మొక్కలకంటే బలమైన ముళ్ళు ఉంటాయి. ఈ గులాబీ మొక్కలు ప్రత్యేకమైన %భూం% స్థాయితో సహా విలక్షణమైన లక్షణాలను కలిగి ఉన్న హల్ఫెటీ పట్టణంలోని నేలల్లో మాత్రమే పెరుగుతాయి. వెల్వెట్ గులాబీలు నల్లగా కనిపిస్తాయి.

ఈ నల్ల గులాబీలు, టర్కిష్‌లో "కరాగుల్" అని పిలుస్తారు. ఇతర గులాబీ మొక్కలకంటే బలమైన ముళ్ళు ఉంటాయి. ఈ గులాబీ మొక్కలు ప్రత్యేకమైన %భూం% స్థాయితో సహా విలక్షణమైన లక్షణాలను కలిగి ఉన్న హల్ఫెటీ పట్టణంలోని నేలల్లో మాత్రమే పెరుగుతాయి. వెల్వెట్ గులాబీలు నల్లగా కనిపిస్తాయి.

ఇర్రెసిస్టిబుల్ తీపి వాసనతో ఇంద్రియాలను మైమరపిస్తాయి. గులాబీ మొగ్గలు కూడా ముదురు రంగులో ఉంటాయి. మొగ్గ పూర్తిగా పువ్వుగా వికసిస్తే ఆ పుష్పం తీవ్రమైన రెడ్ వైన్ రంగులో కనిపిస్తుంది. ఇర్రెసిస్టిబుల్ తీపి వాసనతో ఇంద్రియాలను మైమరపిస్తాయి. గులాబీ మొగ్గలు కూడా ముదురు రంగులో ఉంటాయి. మొగ్గ పూర్తిగా పువ్వుగా వికసిస్తే ఆ పుష్పం తీవ్రమైన రెడ్ వైన్ రంగులో కనిపిస్తుంది.ఇప్పుడు హాల్ఫెటీ నివాసితులు తమ నల్ల గులాబీని బ్రాండ్‌గా మార్చాలనుకుంటున్నారు. ఎందుకంటే టర్కీలో గులాబీలతో చేసే వ్యాపారం ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. నేడు టర్కీ, బల్గేరియా దేశాల్లో ప్రపంచంలోని గులాబీ నూనె ఉత్పత్తిలో 80 శాతం వరకు ఉన్నాయి. ఇప్పుడు హాల్ఫెటీ నివాసితులు తమ నల్ల గులాబీని బ్రాండ్‌గా మార్చాలనుకుంటున్నారు. ఎందుకంటే టర్కీలో గులాబీలతో చేసే వ్యాపారం ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. నేడు టర్కీ, బల్గేరియా దేశాల్లో ప్రపంచంలోని గులాబీ నూనె ఉత్పత్తిలో 80 శాతం వరకు ఉన్నాయి.నల్ల గులాబీల పెంపకాన్ని ప్రోత్సహించడానికి వ్యాపార ప్రణాళికతో ముందుకు వచ్చిన తర్వాత ఇప్పుడు ఇస్తాంబుల్‌కు కొలోన్‌లు, టర్కిష్ డిలైట్ , ఐస్క్రీం కోసం ఈ నల్లని గులాబీ రేకులను సరఫరా చేస్తున్నారు. రోజు రోజుకీ ఈ గులాబీలకు డిమాండ్ పెరిగిపోతోంది. ముక్యంగా ఈ నల్లని గులాబీలతో కరాగుల్ వైన్ తయారు చేస్తున్నారు. ఈ వైన్ కు ఇస్తాంబుల్‌లో విపరీతమైన మార్కెట్ ఉంది. నల్ల గులాబీల పెంపకాన్ని ప్రోత్సహించడానికి వ్యాపార ప్రణాళికతో ముందుకు వచ్చిన తర్వాత ఇప్పుడు ఇస్తాంబుల్‌కు కొలోన్‌లు, టర్కిష్ డిలైట్ , ఐస్క్రీం కోసం ఈ నల్లని గులాబీ రేకులను సరఫరా చేస్తున్నారు. రోజు రోజుకీ ఈ గులాబీలకు డిమాండ్ పెరిగిపోతోంది. ముక్యంగా ఈ నల్లని గులాబీలతో కరాగుల్ వైన్ తయారు చేస్తున్నారు. ఈ వైన్ కు ఇస్తాంబుల్‌లో విపరీతమైన మార్కెట్ ఉంది.గువ హాల్ఫెటీలో పట్టణంలోని వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న ఒక గ్రీన్‌హౌస్‌లో 1,000 నల్లని గులాబీ మొక్కలు ఉన్నాయి. అయితే 2000వ దశకం ప్రారంభంలో యూఫ్రేట్స్ నదిపై ఒక ఆనకట్ట నిర్మాణ సమయంలో ఈ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి. ఈ పువ్వుని రక్షించుకోవడానికి ఆ పట్టణ ప్రజలు భారీ ర్యాలీ చేశారు. గువ హాల్ఫెటీలో పట్టణంలోని వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న ఒక గ్రీన్‌హౌస్‌లో 1,000 నల్లని గులాబీ మొక్కలు ఉన్నాయి. అయితే 2000వ దశకం ప్రారంభంలో యూఫ్రేట్స్ నదిపై ఒక ఆనకట్ట నిర్మాణ సమయంలో ఈ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి. ఈ పువ్వుని రక్షించుకోవడానికి ఆ పట్టణ ప్రజలు భారీ ర్యాలీ చేశారు.అయితే ప్రస్తుతం టర్కీలో పదహారుతో రంగుల నల్ల గులాబీలు సహా ప్రపంచవ్యాప్తంగా 20 రకాల నల్ల గులాబీలు ఉన్నట్లు వృక్షశాస్త్రజ్ఞుడు అలీ ఇకిన్సి చెప్పారు. అయితే హాల్ఫెటి జిల్లాలోని కొన్ని నేలల్లో దొరికే నల్ల గులాబీలు లాంటివి కావని అన్నారు. ఎందుకంటే ఇక్కడ నల్ల గులాబీ మొక్కను ప్రపంచంలో వేరే ఎక్కడ నాటినా అక్కడ పూసే పువ్వు నల్లగా లేదా రెడ్ వైన్ కలర్ లో ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం టర్కీలో పదహారుతో రంగుల నల్ల గులాబీలు సహా ప్రపంచవ్యాప్తంగా 20 రకాల నల్ల గులాబీలు ఉన్నట్లు వృక్షశాస్త్రజ్ఞుడు అలీ ఇకిన్సి చెప్పారు. అయితే హాల్ఫెటి జిల్లాలోని కొన్ని నేలల్లో దొరికే నల్ల గులాబీలు లాంటివి కావని అన్నారు. ఎందుకంటే ఇక్కడ నల్ల గులాబీ మొక్కను ప్రపంచంలో వేరే ఎక్కడ నాటినా అక్కడ పూసే పువ్వు నల్లగా లేదా రెడ్ వైన్ కలర్ లో ఉందని చెప్పారు.


# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం

## మూడేళ్లల్లో ఎఫ్‌డీలపై ముచ్చటైన రాబడి.. ది బెస్ట్ మూడు బ్యాంకులివే..!



ఫిక్స్‌డ్ డిపాజిట్ అనేది మీకు స్థిరమైన రాబడిని ఇచ్చే సురక్షితమైన పెట్టుబడి. ఎఫ్‌డీల్లో ఏడు రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు స్వల్ప లేదా దీర్ఘకాలిక కాలానికి పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఎంత పెట్టుబడి పెడతారు? ఎంతకాలం పెట్టుబడి పెడతారు? అనే దానిపై మీరు సంపాదించే వడ్డీ ఆధారపడి ఉంటుంది. ఎఫ్‌డీలపై వడ్డీ రాబడిని ప్రతి నెలా, ప్రతి 3 నెలలకు, ప్రతి 6 నెలలకు, ప్రతి సంవత్సరం, లేదా పెట్టుబడి ముగిసినప్పుడు ఒకేసారి ఎంచుకునే సదుపాయం ఉంది. సాధారణ, సీనియర్ సిటిజన్లు రూ. 8 లక్షలను మూడు ప్రధాన బ్యాంకుల్లో పెట్టుబడి పెడితే రాబడి ఎంత వస్తుంది? అనే విషయాన్ని ఓ సారి తెలుసుకుందాం.ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.

ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.

బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.

ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.

ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.

పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.8 లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,85,151 ఉంది. అంటే మూడేళ్లల్లో రాబడి రూ. 1,85,151. సీనియర్ సిటిజన్లకు అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,99,773గా ఉంటే రాబడి రూ. 1,99,773గా ఉంది.

## ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు అలెర్ట్.. టీడీఎస్ నిబంధనల మార్పు




ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఐటీ శాఖ కీలక అలెర్ట్ ఇచ్చింది. టీడీఎస్ నియమాలను సవరిస్తున్నట్లు ప్రకటించింది. ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) అనేది ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం ఒక వ్యవస్థ, ఇక్కడ జీతం, వడ్డీ, అద్దె లేదా కమీషన్ వంటి చెల్లింపు సమయంలో ఒక వ్యక్తి ఆదాయం నుంచి పన్ను తీసివేస్తారు. తగ్గించిన మొత్తాన్ని చెల్లింపుదారుడు ప్రభుత్వానికి జమ చేస్తాడు. ఈ నియమాలను మారుస్తు ఐటీ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.

పభుత్వానికి స్థిరమైన ఆదాయానికి హామీ ఇస్తుంది. మూలం వద్ద పన్ను తగ్గింపు (టీడీఎస్) నియమాలను సవరిస్తున్నట్లు బడ్జెట్ 2025 ప్రకటించారు. ఈ మేరకు ఏప్రిల్ 1, 2025 నుంచి నూతన నియమాలు అమలు కానున్నాయి. ఈ మార్పులు పన్ను చెల్లింపుదారులకు, ప్రధానంగా పెట్టుబడిదారులు, సీనియర్ సిటిజన్లు, కమిషన్ సంపాదించేవారికి ఆర్థిక ఉపశమనం అందిస్తారు. ఆ నియమాలు ఏంటో? ఓ సారి తెలుసుకుందాం.డివిడెండ్ ఆదాయం, మ్యూచువల్ ఫండ్ ఆదాయాలపై అధిక మినహాయింపు పరిమితి ద్వారా పెట్టుబడిదారులు ప్రయోజనం పొందవచ్చు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన 2025-26 కేంద్ర బడ్జెట్‌లో, ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చేలా స్టాక్‌ల నుంచి డివిడెండ్‌లు, ఎంఎఫ్ యూనిట్ల నుండి వచ్చే ఆదాయంపై టీడీఎస్ మినహాయింపు పరిమితిని రూ.5,000 నుండి రూ.10,000కి రెట్టింపు చేసింది.బడ్జెట్‌లో డివిడెండ్ ఆదాయంపై టీడీఎస్ పరిమితిని సవరించారు. ఈ మినహాయింపును రూ. 5,000 నుండి రూ. 10,000 కు పెంచింది, తద్వారా పెట్టుబడిదారులు తమ ఆదాయాలలో ఎక్కువ మొత్తాన్ని నిలుపుకునేందుకు అవకాశం ఇచ్చింది. %ఆపిల్ నుంచి అత్యంత సన్నని ఫోన్..లాంచ్ తేదీ, ఫీచర్స్ ఏంటో తెలుసా?సీనియర్ సిటిజన్లకు ఎక్కువ ఆర్థిక ఉపశమనం అందించడానికి ప్రభుత్వం టీడీఎస్ మినహాయింపు పరిమితిని రెట్టింపు చేసింది. ఏప్రిల్ 1, 2025 నుంచి బ్యాంకులు ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం వడ్డీ ఆదాయాలు రూ. 1 లక్ష దాటితేనే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు నుంచి వడ్డీ ఆదాయంపై టీడీఎస్‌ను తగ్గిస్తాయి.ఒక సీనియర్ సిటిజన్ వార్షిక వడ్డీ ఆదాయం ఈ పరిమితిలోపు ఉంటే టీడీఎస్ తగ్గించరు.


60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులకు వడ్డీ ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ. 40,000 నుండి రూ. 50,000 కు పెంచారు. ఈ చర్య ముఖ్యంగా ఎఫ్‌డీ వడ్డీని కీలక ఆదాయ వనరుగా ఆధారపడే డిపాజిటర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పుడు, బ్యాంకులు ఒక ఆర్థిక సంవత్సరంలో సంపాదించిన మొత్తం వడ్డీ రూ. 50,000 దాటితేనే టీడీఎస్‌ను తీసివేస్తాయి.

లాటరీలు, క్రాస్‌వర్డ్ పజిల్స్, గుర్రపు పందాల నుంచి వచ్చే ఆదాయాలకు సంబంధించిన టీడీఎస్ నియమాలను ప్రభుత్వం సవరించింది. గతంలో ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 10,000 దాటితే బహుళ చిన్న మొత్తాల్లో అందుకున్నప్పటికీ టీడీఎస్ తగ్గించేవారు. ఈ కొత్త నిబంధన ప్రకారం ఒకే లావాదేవీ రూ. 10,000 దాటినప్పుడు మాత్రమే టీడీఎస్ వర్తిస్తుంది.

# క్రీడలు

## నేను ప్రతీ రూపాయికి వర్తే వర్త్!

## 18 కోట్లపై కాస్లీ స్పిన్నర్ మాస్ లిప్టె



ఐపీఎల్ 2025 వేలంలో పంజాబ్ కింగ్స్ రూ.18 కోట్లకు యుజ్వేంద్ర చాహల్‌ను కొనుగోలు చేయడం సంచలనంగా మారింది. చాహల్ దీనిపై స్పందిస్తూ, మొదట్లో ఒత్తిడిగా అనిపించినా, తాను ఆ మొత్తం అర్హుడినేనని నమ్ముకున్నా నన్నారు. తన విజయ రహస్యం నమ్మకమేనని, తన బౌలింగ్ వేరియేషన్లు తనకు గెలుపు తీసుకువస్తాయని తెలిపారు. 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను టైటిల్ గెలిపించడమే తన లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 వేలంలో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచిన యుజ్వేంద్ర చాహల్ తన భారీ ధర గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టు అతన్ని విడుదల చేసిన తరువాత, పంజాబ్ కింగ్స్ ఈ లెగ్ స్పిన్నర్‌ను ఏకంగా రూ. 18 కోట్ల భారీ మొత్తం వెచ్చించి కొనుగోలు చేసింది. ఈ నిర్ణయం కొందరి నజర్లో అతని విలువ కంటే ఎక్కువగా కనిపించినా, చాహల్ మాత్రం దీనిని సమర్థించుకున్నాడు.ఐపీఎల్ 2025 వేలం అనుభవాన్ని వివరిస్తూ, మొదటి కొన్ని నిమిషాలు తాను పూర్తిగా భయంతో ఉండిపోయానని, అంత పెద్ద మొత్తం తనకు రావడం ఊహించలేదని చాహల్ పేర్కొన్నాడు. "నేను వేలం మొదటి కొన్ని నిమిషాలు మిస్ అయ్యాను. ఎందుకంటే అది చాలా ఒత్తిడిగా అనిపించింది. వేలంలో మీరు ఎంతకు అమ్ముడవుతారో, ఏ జట్టుకు వెళతారో మీకు తెలియదు. చాలా ఆలోచనలు మనసులో వస్తాయి" అని చెప్పాడు.అంత పెద్ద మొత్తం తనకు రావడం సరికాదేమో అన్న సందేహం తనలో కూడా కలిగిందని, కానీ తాను తనని తాను ప్రశ్నించుకున్నప్పుడు లోపలి నుండి వచ్చిన సమాధానం "అవును, నేను అర్హుడినే" అని చెప్పాడు.స్పిన్నర్‌గా తన ప్రయాణం గురించి చాహల్ మాట్లాడుతూ, తన విజయానికి ప్రధాన కారణం తన నమ్మకమేనని చెప్పాడు. "నా దగ్గర నాలుగు రకాల వేరియేషన్లు ఉన్నాయి అవి లెగ్ స్పిన్, రెండు రకాల గూగ్లీలు, ఫ్లిప్పర్. నేను వీటిని నమ్ముతాను. ఆటలో, మీరు పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఎప్పుడు వికెట్లు తీయాలో, ఎప్పుడు పరుగులు ఆపాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం" అని వివరించాడు.అతను తనను తాను కఠినమైన పరిస్థితులకు సిద్ధం చేసుకుంటాడని, ప్రత్యర్థి ఎవరో, ఎంతటి పేరున్న ఆటగాళ్లో ఆలోచించకుండా తన పని తాను చేస్తానని చెప్పాడు. "నా దగ్గర బంతి ఉంది, వారి వద్ద బ్యాట్ ఉంది. నేను యుద్ధంలో గెలవాలి. నేను 6'5" పొడవుగా లేను, శరీరంగా బలంగా లేను. కానీ నా బలం నా మైండ్‌లో ఉంది.

## బ్రాడ్‌కాస్టర్లపై కోహ్లీ గరం గరం!



విరాట్ కోహ్లీ మీడియా ప్రసారాల్లో ఆటపై కాకుండా వ్యక్తిగత జీవితంపై చర్చలు నడవడాన్ని తప్పుబట్టాడు. ఆటగాళ్ల ప్రయాణాలను హైలైట్ చేయాలని, క్రీడా విద్యపై దృష్టి పెట్టాలని సూచించాడు. టీ20 క్రికెట్ ఒలింపిక్స్‌లో చేరడం తనకు ఉత్సాహంగా అనిపించిందని చెప్పాడు. రిటైర్మెంట్ గురించి ఇప్పుడే ఆలోచించటం లేదని, ఆటను ప్రేమిస్తున్నంతకాలం ఆడుతూనే ఉంటానని కోహ్లీ వెల్లడించాడు. %భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ తాజాగా తనపై ప్రసార మాధ్యమాల్లో వచ్చే చర్చల గురించి ఘాటుగా స్పందించాడు. అతను చెప్పిన ప్రకారం, మ్యాచ్‌ల సమయంలో ఆట గురించి కాకుండా తన వ్యక్తిగత జీవితం లేదా ఇష్టమైన భోజనం గురించి చర్చించడాన్ని తనకు అస్సలు ఇష్టం ఉండదని స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలు అతను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియన్ స్పోర్ట్స్ సమ్మిట్‌లో పాల్గొన్నప్పుడు వచ్చాయి.

"ప్రసార కార్యక్రమం ప్రధానంగా ఆట గురించి మాట్లాడాలి. నిన్న నేను భోజనంలో ఏమి తిన్నానో, లేదా ఢిల్లీలో నాకు ఇష్టమైన చోళే భటురే ప్రదేశం గురించి కాదు" అని కోహ్లీ తన భావాలను వ్యక్తం చేశాడు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఒక అథ్లెట్ ఏమి అనుభవిస్తున్నాడో, అతని ప్రయాణం ఎలా ఉందో, ఆటకు సంబంధించిన విషయాలు ప్రధానంగా చర్చించాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుత క్రీడా ప్రసారాల్లో ఆటగాళ్ల వ్యక్తిగత జీవితం గురించి కాకుండా, వారి విజయాల వెనుక కథలను హైలైట్ చేయాలని కోహ్లీ అభిప్రాయపడ్డాడు. "భారతదేశం క్రీడలకు ప్రాధాన్యత కలిగిన దేశంగా మారాలనే లక్ష్యంతో మేము పనిచేస్తున్నాము. మాకు ఒక లక్ష్యం ఉంది, నేడు దానికి పునాది వేస్తున్నాము" అని చెప్పాడు."ఇది ఒక్క ఆటగాళ్లు, మౌలిక సదుపాయాలు కల్పించే వ్యక్తులు మాత్రమే బాధ్యత వహించాల్సిన విషయం కాదు. ఇది చూసే ప్రేక్షకులు కూడా సమాన బాధ్యత వహించాలి. మనకు సరైన క్రీడా విద్య అవసరం. అథ్లెట్లకు సంబంధించిన కథనాలను, వారి ప్రయాణాలను ప్రజలకు చేరవేయడం చాలా ముఖ్యం" అని ఆయన పేర్కొన్నాడు.ఇంతలో, టీ20 క్రికెట్ 2028 ఒలింపిక్స్‌లో చేరబోతున్న నేపథ్యంలో, కోహ్లీ ఆ విషయంపై తన ఉత్సాహాన్ని పంచుకున్నాడు. "ఈ వార్త విన్నప్పుడు నాకు చాలా సంతోషంగా అనిపించింది. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే టీ20 లీగ్స్, ముఖ్యంగా ఐపీఎల్, క్రికెట్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లాయి. ఇప్పుడు ఒలింపిక్స్‌లో పతకం గెలవడం గొప్ప అవకాశం" అని వ్యాఖ్యానించాడు.

"భారతదేశం ఒలింపిక్ ఛాంపియన్‌గా నిలవగలుగుతుందనే నమ్మకం నాకు ఉంది. క్రికెట్‌లో మనం ఇప్పటికే అనేక విజయాలు సాధించాం. ఇప్పుడు ఒలింపిక్స్‌లోనూ మన సత్తా చాటతామని నమ్ముతున్నా" అని కోహ్లీ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశాడు.

36 ఏళ్ల వయసులో ఉన్న కోహ్లీ తన భవిష్యత్తు ప్రణాళికల గురించి కూడా మాట్లాడాడు. "నేను రిటైర్మెంట్ గురించి ఇప్పుడే ఆలోచించటం లేదు. క్రికెట్ నా జీవితంలో ఆనందాన్ని, పోటీతత్వాన్ని, ప్రేమను అందించింది. నేను ఆటను ప్రేమిస్తున్నంతకాలం ఆడుతూనే ఉంటాను. కానీ భవిష్యత్తులో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే అవకాశం ఉండకపోవచ్చు" అని అంగీకరించాడు.

"నేను ఈరోజు చెప్పినట్లుగా, నేను ఏ విజయం కోసం ఆడటం లేదు. ఆటను ప్రేమిస్తాను, అందుకే నా స్థాయిలో అత్యుత్తమంగా ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాను" అని కోహ్లీ తన మనోభావాలను వెల్లడించాడు.

# అందుకేషట్‌డౌన్ ముప్పు ముంగిట అమెరికా.. గతంలో ఎన్నిసార్లు ఆర్థిక ప్రతిష్టంభన ఏర్పడింది





స్వల్పకాలిక నిధుల బిల్లును ఆమోదించడానికి కాంగ్రెస్ మల్లగుల్లాలు పడుతుండటంతో అమెరికా ఆర్థిక ప్రతిష్టంభన(షట్‌డౌన్) ప్రమాదంలో పడింది.యూఎస్ ప్రభుత్వం దగ్గర ప్రస్తుతం ఒక్కరోజుకు సరిపడా నిధులు మాత్రమే ఉన్నాయి.అంతేకాదు, రిపబ్లికన్ల అనుమతితో గురువారం రాత్రి అత్యవసరంగా ప్రవేశపెట్టిన సవరించిన ఖర్చుల బిల్లు కూడా తిరస్కరణకు గురైంది.ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందాలంటే 2/3 వంతు మెజార్టీ కావాలి.కానీ, ప్రతినిధుల సభ దీనిని 235-174 ఓట్లతో తిరస్కరించింది.అంటే డెమొక్రాట్లతో పాటు 38 మంది రిపబ్లికన్లు సైతం బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారు. బిల్లు ఆమోదం పొందితే అమెరికాకు షట్‌డౌన్ ముప్పు తొలగిపోయిండేది.హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్, డెమొక్రాట్లు రూపొందించిన మునుపటి బిల్లును అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనల్డ్ ట్రంప్ వ్యతిరేకించారు.బిలియనీర్ ఎలాన్ మస్క్ విమర్శల అనంతరం ఈ ద్వైపాక్షిక ఒప్పందాన్ని ట్రంప్ అడ్డుకున్నారు.దాని స్థానంలో తీసుకొచ్చిన ప్రత్యామ్నాయ బిల్లుకు ట్రంప్ అంగీకరించారు.రెండేళ్ల పాటు రుణాలపై సీలింగ్‌ను సస్పెండ్ చేయడం వంటి డిమాండ్లు ఇందులో ఉన్నాయి. అయితే, దీనికి కూడా ఆమోదం దక్కలేదు.సభ మైనార్టీ నాయకుడు, డెమొక్రాట్ల అగ్రనాయకుల్లో ఒకరైన హకీమ్ జెఫ్రీస్ ఈ ప్రతిపాదనను హాస్యాస్పదమైనదిగా అభివర్ణించారు.కుటుంబాలను విడదీయను.. ఫ్యామిలీ మొత్తాన్ని అమెరికా నుంచి పంపించేస్తాను: ట్రంప్ సెప్టెంబరులో కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. డిసెంబర్ నిధుల డెడ్‌లైన్ సమీపించడంతో స్పీకర్ జాన్సన్ ఆరు నెలల నిధుల పొడిగింపు బిల్లును ఆమోదించడానికి ప్రయత్నించారు. ఇందులో సేవ్ యాక్ట్ కూడా ఉంది, దాని ప్రకారం అమెరికాలో ఓటు వేయాలంటే పౌరసత్వ రుజువు అవసరం. దీంతో చాలామంది డెమొక్రాట్లు బిల్లును వ్యతిరేకించారు.

దీంతో ప్రభుత్వానికి నిధులు అందించే ద్వైపాక్షిక ఒప్పందాన్ని కాంగ్రెస్ ప్రతిపాదించింది. డిసెంబర్‌కు నిధులు అయిపోతాయని, అందుకే అన్నింటికీ ఓటువేయాల్సిన అవసరం లేదని, ఖర్చులకు సంబంధించిన అత్యవసర బిల్లు ఆమోదించాల్సి ఉందని రిపబ్లికన్ కాన్ఫరెన్స్‌లో జాన్సన్ విజ్ఞప్తిచేశారు.

ఖర్చుల బిల్లుకు సంబంధించిన వివరాలను కాంగ్రెస్ నాయకులు మంగళవారం (డిసెంబర్ 17న) విడుదల చేశారు. సభ్యుల సెలవులకు మూడురోజుల ముందు ఇది జరిగింది. ఈ బిల్లు మొత్తం 1,547 పేజీలు ఉంది.ఈ బిల్లుతో మార్చి 14 వరకు ప్రభుత్వానికి నిధులు సమకూరుతాయి. ఈ బిల్లు ఆమోదం పొందితే ట్రంప్ వైట్‌హౌస్‌లో తిరిగి అడుగుపెట్టిన తర్వాత 3 నెలల వరకు ప్రభుత్వ ఖర్చులకు ఇబ్బంది ఉండదు.ఇందులో 110 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 9.34 లక్షల కోట్లు) అత్యవసర విపత్తు సాయం, రైతులకు 30 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 2.54 లక్షల కోట్లు) సాయం వంటివి ఉన్నాయి.2009 తర్వాత తొలిసారి చట్టసభ్యులకు జీతాలు పెంచడం, బాల్టిమోర్‌లో కూలిపోయిన బ్రిడ్జి పునర్ నిర్మాణం, ఆరోగ్య రంగంలో సంస్కరణలు, మోసపూరిత ప్రకటనల నుంచి హోటళ్లు, ప్రత్యక్ష కార్యక్రమ వేదికలను నిరోధించే నిబంధనలు ఉన్నాయి.

అయితే, ప్రాథమిక వ్యయ బిల్లును తీసుకురాలేకపోయారని జాన్సన్‌ను కొంతమంది రిపబ్లికన్లు విమర్శించారు. డెమొక్రాట్ల మద్దతు పొందేందుకు బిల్లులో పెట్టిన విషయాలను వారు వ్యతిరేకించారు.

అయితే, ఈ ఒప్పందాన్ని జాన్సన్ సమర్థించారు. విపత్తు సాయం, రైతులకు మద్దతు వంటి నిబంధనలు అదనంగా చేర్చాలని అన్నారు. అయినప్పటికీ ఆ బిల్లుకు రిపబ్లికన్ల ఆమోదం దక్కలేదు. మరోవైపు, తాజాగా జాన్సన్, రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన సవరణ 'ఖర్చుల బిల్లు' కూడా ఆమోదం పొందలేకపోయింది.

బిల్లుపై సొంతపార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో జాన్సన్‌కు డెమొక్రాట్ల మద్దతు అవసరం. అయితే సవరణ బిల్లుపై జాన్సన్‌కు మద్దతుగా నిలిచేందుకు డెమొక్రాట్లు సిద్ధంగా లేరు. ద్వైపాక్షిక ఒప్పందాన్ని తిరస్కరించడంపై వారు అసంతృప్తితో ఉన్నారు."ద్వైపాక్షిక ఒప్పందాన్ని మీరు తిరస్కరించారు. దాని పర్యవసానాలకు మీరే బాధ్యత వహించాలి" అని డెమొక్రటిక్ హౌస్ మైనార్టీ లీడర్ హకీమ్ జెఫ్రీస్ ఎక్స్‌లో పోస్టుచేశారు.ప్రజాప్రతినిధి కాని మస్క్ తీశాలు పాటిస్తున్నట్లు కనిపిస్తున్న రిపబ్లికన్లపై మరికొందరు విమర్శలు చేశారు.ప్రతినిధుల సభలో డెమొక్రటిక్ అగ్రనేతల్లో ఒకరైన కనెక్టికట్ రిప్రజెంటేటివ్ రోసా డీలారో గురువారం సభలో.. 'ప్రెసిడెంట్ మస్క్' అనగానే ఇతర డెమొక్రాట్లు బిగ్గరగా నవ్వారు."ఇవేమీ చేయకండి. ప్రభుత్వాన్ని షట్‌డౌన్ చేయండి అని అధ్యక్షుడు మస్క్ చెప్పారు" అని ఆమె అన్నారు.బిల్లు ఆమోదం కోసం డెమొక్రాట్ల మద్దతుకు ఇప్పటికీ జాన్సన్ దారులు వెతకాల్సి ఉంది. ఎందుకంటే, సొంత పార్టీలోనే ఆయనపై వ్యతిరేకత ఉంది. అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో సమయం చాలా ముఖ్యమైనది. ఇలాంటి సంప్రదింపులు సాధారణంగా వారాల తరబడి సాగుతుంటాయి.

ప్రభుత్వాల పాలన సాగాలంటే వార్షిక నిధుల కేటాయింపే ఆధారం. ఖర్చులకు సంబంధించిన 12 బిల్లులను పాస్ చేయడంలో కాంగ్రెస్ విఫలమైతే ఖర్చు పెట్టడానికి నిధులుండవు. అత్యవసరం కాని విధులను ఆయా సంస్థలు నిలిపివేయాల్సి ఉంటుంది.సరిహద్దు భద్రత, వైద్యసేవలు, చట్టాల అమలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం ఉండదు.కానీ ప్రభుత్వ ఉద్యోగులకు చాలామందికి జీతాలుండవు. సామాజిక భద్రత, వైద్యావసరాలు వంటి వాటికి కార్డుల జారీ నిలిచిపోతుంది. అనుబంధ పోషకాహార కార్యక్రమానికి నిధులు తప్పనిసరి. కానీ షట్‌డౌన్ వల్ల వాటిపై ప్రభావం పడుతుంది. దీనికి సంబందించిన కార్యక్రమాల అమలు కూడా ఆలస్యమవుతుంది.ఇతర సంస్థలు కార్యకలాపాలు మొత్తంగా నిలిచిపోతాయి. ఆహార భద్రత తనిఖీలను ఫుడ్, డ్రగ్ అధికార యంత్రాంగం నిలిపివేస్తుంది. పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీ తనిఖీలు ఆగిపోతాయి. నేషనల్ పార్కులను మూసివేస్తారు.జాన్సన్ఫొటో సోర్స్,%జురూా%ఫొటో క్యాప్షన్,జాన్సన్‌కు ఓటు వేయబోమని, సభకు నేతృత్వం వహించే అవకాశం ఆయనకు కల్పించబోమని చాలామంది రిపబ్లికన్లు అంటున్నారు.జాన్సన్‌ను పంపించేస్తారా?ప్రస్తుత రిపబ్లికన్లపై ట్రంప్ ప్రభావానికి ఇది పెద్ద పరీక్ష. గురువారం జరిగిన ఓటింగ్‌లో పలువురు బిల్లును తిరస్కరించారు.స్పీకర్ జాన్సన్‌కు ఇది సవాలుగా మారింది. కాంగ్రెస్ తర్వాతి స్పీకర్ కోసం 15 రోజుల్లో ఎన్నిక జరగాల్సి ఉంది. ఇంతకుముందు జాన్సన్ గెలుపు ఖాయమనుకోగా, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు.ట్రంప్, మస్క్ నుంచి ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జాన్సన్ ఇప్పుడు నిధుల నిర్వహణలో సొంత పార్టీ నుంచి అనేక ప్రశ్నలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.జాన్సన్‌కు ఓటు వేయబోమని, సభకు నేతృత్వం వహించే అవకాశం ఆయనకు కల్పించబోమని చాలామంది రిపబ్లికన్లు అంటున్నారు. అయితే, రిపబ్లికన్ల మద్దతు కోల్పోవడంపై ఆయన దృష్టి లేదు. ఎందుకంటే కాంగ్రెస్‌లో పార్టీకి కేవలం ఐదు సీట్ల మెజార్టీ మాత్రమే ఉంది.2023 జనవరిలో కాలిఫోర్నియా రిపబ్లికన్ కెవిన్ మెక్‌కార్తీ స్పీకర్‌గా గెలుపొందారు. అయితే, 10 నెలల తర్వాత రిపబ్లికన్లు ఆయన్ను తొలగించారు. ఖర్చులను తగ్గించడంలో విఫలమైనందుకు, షట్‌డౌన్‌ను నివారించడానికి డెమొక్రట్లతో కలిసి పనిచేసినందుకు రిపబ్లికన్లు ఆయనకు సాగనంపారు.

# టన్నెల్ ఆఫ్ హోప్: ఒక మీటర్ వెడల్పున్న ఈ సొరంగం 4 లక్షల మందిని ఎలా కాపాడింది?





దురదృష్టకర పరిస్థితుల కారణంగా ఊహించని ఘటనలు చాలా జరిగాయి."ఆయుధాలు, ఆహారం, ఔషధం, చమురు పైప్‌లైన్‌లు, హై-వోల్టేజీ కేబుల్స్, టెలిఫోన్ కేబుల్స్, ప్రజలు.." ఇలా 49 ఏళ్ల ఎడిస్ కోలార్ ఓ జాబితాను చెబుతున్నారు."సైనికులు, పౌరులు, గాయపడినవారు, కొన్నిసార్లు మృతదేహాలు కూడా..." అంటూ ఆయన కొనసాగిస్తున్నారు."ఆ సొరంగం గుండా వెళ్ళగలిగేవన్నీ దాదాపు దాని గుండా వెళ్లాయి. అప్పుడు సరజెవో నగరవాసులకు ఉన్న ఏకైక మార్గం ఈ సొరంగం" అని ఆయన చెప్పారు.1993లో సరిగ్గా తన గ్రాండ్‌పేరెంట్స్ ఇంటి కింద నిర్మించిన ఒక సొరంగం గురించి వివరిస్తూ పై విషయాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

'ద టన్నెల్ ఆఫ్ హోప్' అని పిలిచే ఈ సొరంగాన్ని బోస్నియా రాజధాని సరజెవోలో నిర్మించారు. బోస్నియా యుద్ధం (1992-1995) సమయంలో ఈ సొరంగం కీలకపాత్ర పోషించింది. ఆ యుద్ధం కారణంగా లక్ష మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 22 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. అయితే, ఈ సొరంగం కారణంగా దాదాపు నాలుగు లక్షల మంది ప్రాణాలతో బయటపడగలిగారు.1990ల ప్రారంభంలో యుగోస్లేవియా విచ్ఛిన్నమైన సమయంలో అత్యంత జాతి వైవిధ్యాన్ని కలిగి ఉన్న బోస్నియా, హెర్జెగోవినా ప్రాంతాలు చాలా తీవ్రంగా ప్రభావితం అయ్యాయి.బోస్నియా, హెర్జెగోవినాలోని వివిధ జాతులు ఏళ్లపాటు భీకరంగా పోరాడిన తర్వాత 1995లో పశ్చిమ దేశాలు కాల్పుల విరమణను విధించాయి. 1999లో యుగోస్లేవియా తన ఉనికిని కోల్పోయింది.నాలుగేళ్ల బోస్నియన్ యుద్ధకాలంలో బోస్నియా, హెర్జెగోవినా రాజధాని అయిన సరజెవో పూర్తిగా సెర్బియా దళాల నిర్బంధంలో ఉంది.

20వ శతాబ్దంలో ఆధునిక యూరోపియన్ చరిత్రలో ఇదే సుదీర్ఘమైన నిర్బంధం. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో లెనిన్‌గ్రాడ్‌ను నాజీలు 872 రోజుల పాటు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఆ సమయంలో సరజెవోలో నివసిస్తోన్న దాదాపు 4 లక్షల మంది ప్రజల మనుగడకు ఒక మీటరు వెడల్పు, 1.7 మీ. ఎత్తు, దాదాపు 800 మీటర్ల పొడవున్న ఈ సొరంగమే ఏకైక మార్గం. ఈ సొరంగం గుండానే ఆయుధాలు, ప్రజల్ని, సామగ్రిని తరలించారు.మీటర్ల వరకు మాత్రమే సందర్శకులకు అనుమతి ఇస్తున్నారు1993 మార్చి- జూన్‌ల మధ్య ఈ సొరంగాన్ని తవ్వారు. సెర్బియా దళాల ముట్టడితో పూర్తిగా ఒంటరిగా మారిన ఈ నగరాన్ని ఐక్యరాజ్య సమితి నియంత్రణలో ఉన్న ఎయిర్‌పోర్ట్ ప్రాంతంతో అనుసంధానించాలనే లక్ష్యంతో ఈ సొరంగాన్ని నిర్మించారు.నగరవాసులే పారలు, గడ్డపారలతో ఈ సొరంగాన్ని తవ్వారు.ఈ సొరంగం నిర్మాణానికి ముందు, ఆ నగరంలోకి వెళ్లడానికి, అక్కడి నుంచి బయటకు రావడానికి అందుబాటులో ఉన్న ఏకైక మార్గం ఎయిర్‌పోర్ట్ రన్‌వే. ఇది చాలా ప్రమాదకరమైనది. ఈ మార్గం స్నైపర్‌లకు లక్ష్యంగా ఉండేది.ప్రస్తుతం ఈ సొరంగాన్ని ఒక మ్యూజియంగా మార్చారు. పర్యాటకులు సొరంగంలో కేవలం 20 మీటర్ల పొడవు వరకే సందర్శించగలరు. అయినప్పటికీ ఇది ఇప్పటికీ బోస్నియా, హెర్జెగోవినాలో ఎక్కువగా సందర్శించే ప్రదేశాలలో ఒకటిగా ఉంది.

ఫొటో క్యాప్షన్,టన్నెల్ ఆఫ్ హోప్ నిర్మించిన ప్రాంతంలోని ఇంటి పెరట్లో చిన్నతనంలో ఎడిస్ ఆడుకున్నారుతమ ఇంటి కింద సొరంగం నిర్మించినప్పుడు ఎడిస్ కోలార్ వయస్సు 18 ఏళ్లు."మా ఇల్లు వీధి చివరలో ఉన్నందున, యుద్ధం మొదలైనప్పుడు మొదట మా ఇంటిపైనే దాడి జరిగింది. విమానాశ్రయానికి కూడా మా ఇల్లు దగ్గరగా ఉండేది. అందువల్ల సొరంగం నిర్మాణానికి అత్యంత అనుకూలమైన ప్రదేశం కూడా ఇదేనని భావించారు" అని ఆయన వివరించారు.

తన ఇంటిపై బాంబు దాడి జరిగిన తర్వాత తండ్రితో పాటు సైన్యంలో చేరాలని ఎడిస్ నిర్ణయించుకున్నారు. వారు లేని సమయంలోనే ఆ ఇంటి కింద సొరంగం నిర్మాణం మొదలైంది. నాలుగు నెలల్లో సొరంగం తవ్వారు. దీనికోసం దాదాపు 300 మంది ప్రజలు పగలు రాత్రీ కష్టపడ్డారు.ఫొటో క్యాప్షన్,మ్యూజియంలోని కొంత భాగానికి ఎడిస్ బామ్మ గౌరవార్థం 'గ్రాండ్‌మా సిదాస్ రూమ్' అని పేరు పెట్టారుయుద్ధం జరిగినంత కాలం తన గ్రాండ్ పేరెంట్స్, సొరంగానికి దగ్గరలో ఉన్న అదే ఇంట్లో గడిపారని ఎడిస్ వివరించారు.వారు నివసించిన గది ఇప్పుడు మ్యూజియంలో భాగంగా ఉంది. ఆయన బామ్మ గౌరవార్థం మ్యూజియంలోని ఆ భాగాన్ని 'గ్రాండ్‌మా సిదాస్ రూమ్' అని పిలుస్తున్నారువారి కుటుంబం నేటికీ అదే ప్రాంతంలోని ఒక ఇంట్లో ఉమ్మడిగా నివసిస్తున్నారు. ఎడిస్ అదే మ్యూజియంలో పనిచేస్తున్నారు."ఆ ఇల్లును నేను ఇక నా పుట్టిల్లుగా చూడలేను. అది నేను పని చేసే ప్రదేశం" అని ఎడిస్ అన్నారు."మా ఇల్లు ఉన్న ప్రాంతంలో ఎలాంటి నిర్బంధం లేదు. నా తల్లికి క్యాన్సర్ ఉంది. ఆమెకు చికిత్స అందాలంటే నిర్బంధంలో ఉన్న సరజెవో ఆసుపత్రికి తరలించాలి. అప్పుడు నేను నా తల్లిని ఇదే సొరంగం గుండా ఆ ఆసుపత్రికి తీసుకెళ్లాను. కొన్ని నెలల తర్వాత ఆమె చనిపోయారు. ఆమె మృతదేహాన్ని మళ్లీ అదే సొరంగం ద్వారా మా ఇంటికి తీసుకెళ్లి ఖననం చేశాం" అని ఆయన వివరించారు.

యుద్ధం ముగియడానికి రెండు నెలల ముందు తాను గాయపడ్డానని అప్పుడు తనను కూడా సొరంగం ద్వారానే తరలించారని ఆయన గుర్తు చేసుకున్నారు.ములుగు: పూలకొమ్మ 'ఎన్‌కౌంటర్'లో ఏడుగురు మావోయిస్టులు మృతి, అనుమానం వ్యక్తం చేసిన పౌరహక్కుల సంఘం సొరంగంలో సులువుగా నడవలేమని ఆయన అన్నారు. అందులో ఎప్పుడూ నడుము లోతు వరకు భూగర్భజలాలు ఉండేవని చెప్పారు."అది చాలా ఇరుకుగా ఉండేది. అన్ని వస్తువులతో చిందరవందరగా ఉండేది. కేబుల్స్, చమురు పైపులు అందులో ఉండేవి. అందుకే జాగ్రత్తగా ప్లాన్ చేసుకొని ఎవరు? ఎప్పుడు వెళ్లాలో నిర్ణయించుకునేవాళ్లమని" ఆయన చెప్పారు.యుద్ధ సమయంలో ఈ సొరంగం స్థానికులకు మాత్రమే కాకుండా స్వతంత్ర బోస్నియా- హెర్జెగోవినా మొదటి అధ్యక్షుడు అలీజా ఇజెట్‌బెగోవిక్ వంటి ముఖ్యమైన వ్యక్తులకు కూడా ఇది ఒక కీలక మార్గంగా ఉపయోగపడింది."అప్పటికే ఆయన వృద్ధుడు. ఆయన శాంతి చర్చలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఆయన ఒక కుర్చీలో కూర్చునేవారు. ఆ కుర్చీని ఒక బండిపై ఉంచి సొరంగంలో నెట్టుతూ తీసుకెళ్లేవారు" అని మిథాత్ గుర్తు చేసుకున్నారు.టన్నెల్ ఆఫ్ హోప్ మ్యూజియంలోని ప్రదర్శనలో ఉంచిన వాటిలో ఆ కుర్చీ కూడా ఉంది.

# ట్యాక్స్‌లపై భారత్‌కు వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

%అమెరికా ఉత్పత్తులపై భారత్, బ్రెజిల్ వంటి దేశాలు అత్యధిక పన్నులు విధిస్తున్నాయి. 100, 200శాతం పన్నులు వేస్తున్నాయి. దేనికైనా ప్రతిచర్య ఉంటుంది. వాళ్లు మాపై పన్నులు విధిస్తే మేమూ అంతేస్థాయిలో పన్నులు వసూలు చేస్తాం. ఒకవేళ భారత్ 100శాతం పన్నులు విధిస్తే మేము వారిపై అలాగే ఛార్జ్ చేయకూడదా? ఆయా దేశాలు సుంకాలు వసూలుచేయడం అనేది వారి ఇష్టమే. కానీ, మేం కూడా అలాగే స్పందిస్తాం అని ట్రంప్ వివరించారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అత్యధిక సుంకాలు విధిస్తానని గతంలోనూ హెచ్చరించారు. తాజా వ్యాఖ్యలతో అధ్యక్ష బాధ్యత

# చంద్రుడు మీద మనం కట్టుకోబోయే ఇల్లు ఇలాగే ఉంటుందా?



'అనలాగ్ మిషన్" దీనినే హాబిటాట్-1గా పిలుస్తారు. దీనిని సంక్షిప్తంగా హాబ్- 1 అంటారు. అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు అక్కడి పరిస్థితులకు ముందుగానే అలవాటు పడటానికి వీలుగా భూమిపైనే అలాంటి పరిస్థితులను సృష్టించడమే అనలాగ్ మిషన్ లక్ష్యం. ఈమేరకు ఒక సిమ్యులేటర్‌లో అంతరిక్షంలాంటి పరిస్థితులను సృష్టించి వ్యోమగాములను అందులో ఉంచి పరీక్షిస్తారు.ఇస్రో మిషన్‌లో భాగంగా హాబ్-1ను ఇటీవల హిమాలయాలలోని లద్దాఖ్‌లో మూడు వారాల పాటు పరీక్షించారు.

ఈ సిమ్యులేటర్ వల్ల అంతరిక్ష పరిశోధనలకు ముందు వ్యోమగాములకు ఎదురయ్యే పరిస్థితులను గుర్తించడం పాటు సమస్యలకు పరిష్కారం కనుక్కునే మార్గాలు తెలుసుకోవచ్చని గుజరాత్‌లోని ఆకాలో పని చేస్తున్న స్పేస్ ఆర్కిటెక్ట్ ఆస్తా కచ్చా జాలా చెప్పారు.ఈ హాబ్ 1ను అంతరిక్షంలో ఉపయోగించే టెఫ్లాన్ షీట్‌తో తయారు చేశారు. ఇందులో పరిశ్రమల్లో వాడే ఫోమ్ ఉపయోగించారు. హాబ్ 1లో ఒక పరుపు, వస్తువులను నిల్వ చేసుకునే స్టోవేవేట్రే ఉన్నాయి. ఈ ట్రేను బయటకు తీసి వర్క్‌స్టేషన్‌గా ఉపయోగించుకోవచ్చు. హాబ్ 1లో ఆహారం, దుస్తులతో పాటు ఎమర్జెన్సీ కిట్లను భద్రపరిచే అరలు ఉన్నాయి. ఆహారాన్ని వేడి చేసుకునేందుకు కిచెన్, టాయిలెట్ ఉన్నాయి. ఒక వ్యోమగామి ఇందులో మూడు వారాలు గడిపి బయటకు వచ్చారు.చంద్రుడు, అంగారకుడు, ఏదైనా కావచ్చు అంతరిక్షంలో వనరులు చాలా పరిమితంగా ఉంటాయనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని హాబ్ 1ను డిజైన్ చేశారు అని కచ్చా జాలా చెప్పారు. "అంతరిక్షంలో వ్యోమగాముల వద్ద నీరు చాలా తక్కువగా ఉంటుంది. అందుకే డ్రై టాయిలెట్ డిజైన్ చేశాం చెత్తను పడేసేందుకు సరైన వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఇందులో ఎలాంటి దుర్వాసన రాకుండా ఉండేలా శ్రద్ధ తీసుకున్నాం" అని ఆమె తెలిపారు.లద్దాఖ్‌లో శాశ్వతంగా భారత దేశపు తొలి సిమ్యులేషన్ సెంటర్ ఏర్పాటు చేసే విషయమై ఆమె ఇస్రోతో సంప్రదింపులు జరుపుతున్నారు.్యప్షన్,చంద్రుడు లేదా అంగారకుడి మీద పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకుని హాబ్ 1 రూపొందించినట్లు స్పేస్ ఆర్కిటెక్ట్ ఆస్తా కచ్చాజాలా చెప్పారు. అంతరిక్షంలోకి పంపించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఈ మిషన్ అందుబాటులోకి వచ్చింది.గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో ముగ్గురు వ్యోమగాములను 400 (248మైళ్లు) కిలోమీటర్ల దూరంలోని భూ కక్ష్యలో మూడు రోజుల పాటు ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ మిషన్‌ను వచ్చే ఏడాదిలో ప్రారంభించనున్నారు. భారత్ తన మొదటి అంతరిక్ష కేంద్రాన్ని 2035 నాటికి ఏర్పాటు చేసి, 2040 నాటికి చంద్రునిపైకి మనిషిని పంపాలని భావిస్తోంది.

నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, రష్యా, చైనా, ఇతర దేశాలు, ప్రైవేటు సంస్థలు అనేక సిమ్యులేషన్ మిషన్‌లను నడుపుతున్నాయి. గగన్‌యాన్ మిషన్ కోసం ఎంపికైన నలుగురు భారతీయ వ్యోమగాములలో ఇద్దరు ప్రస్తుతం నాసాలో శిక్షణ పొందుతున్నారు.

"మనకు సొంత సిమ్యులేషన్ మిషన్ ఉంటే మన వ్యోమగాములకు శిక్షణ ఇవ్వడానికి విదేశీ అంతరిక్ష సంస్థలపై ఆధారపడవలసిన అవసరం లేదు" అని ప్రాజెక్ట్‌కు సహకరించిన లద్దాఖ్ విశ్వవిద్యాలయ రీసర్చ్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ సుబ్రత్ శర్మ చెప్పారు. లద్దాఖ్‌నే ఎందుకు ఎంచుకున్నారు అనే ప్రశ్నకు" భౌగోళికంగా చూసినప్పుడు, ఈ ప్రాంతం రాళ్లతో నిండిపోయి ఉంటుంది. నిస్సారమైన నేల, ఇక్కడి నేల, రాళ్లు , మార్స్ , చంద్రుడి మీద కొన్ని భాగాల్లో కనిపించేలా ఉంటాయి. అందుకే ఇది అంతరిక్ష పరిశోధనలకు సరైన ప్రాంతం అనిపించింది" అని ఆయన బీబీసీతో చెప్పారు.అంతరిక్షంలో స్థానికంగా లభించే పదార్థాలతో వ్యోమగాములు ఇళ్లను నిర్మించగలరా లేదా అనేది తెలుసుకోవడానికి, మిషన్ సమయంలో సేకరించిన మట్టి నమూనాలను యూనివర్సిటీ పరీక్షిస్తోంది.భూమి మీదే అంతరిక్ష అనుభవంభారత్- చైనా సరిహద్దుల్లో హిమాలయ ప్రాంతం 3,500 మీటర్ల ఎత్తులో ఉంది. ఇక్కడ విపరీత వాతావరణ పరిస్థితులు, పొడిగాలులు ఉంటాయి. ఒకే రోజులో ఉష్ణోగ్రతలు గరిష్టంగా 20 డిగ్రీల సెల్సియస్ నుంచి మైనస్ 18 డిగ్రీల సెల్సియస్‌కు మారిపోతుంటాయి.ఇది అంగారకుడి మీద ఉష్ణోగ్రతలకు ఏ మాత్రం సరిపోదు. అంగారకుడి మీద ఉష్ణోగ్రతలు మైనస్ 153 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు వెళతాయి. చంద్రుడి మీద కూడా ఇలాంటి పరిస్థితి ఉంటుంది. అక్కడ ఉష్ణోగ్రతలు మైనస్ 250 సెల్సియస్ డిగ్రీల కంటే కంటే తగ్గుతాయి. లద్దాఖ్‌లో ఉష్ణోగ్రతలు చంద్రుడు, అంగారకుడి మీద ఉన్నట్లుగా లేకున్నా మైనస్ ఉష్ణోగ్రతల మధ్య ఉండటం మనిషి సహనానికి పరీక్ష."పరీక్షల కోసం మీరు ప్రతీసారి అంతరిక్షానికి వెళ్లలేరు. కాబట్టి మీకు అలాంటి సౌకర్యాలు అవసరం. ఇక్కడ అలాంటి పరిస్థితుల్ని సృష్టిస్తాం" అని సుబ్రత్ శర్మ చెప్పారు.అంతే కాకుండా ఆయన మరో విషయాన్నీ గుర్తు చేశారు. లద్దాఖ్‌లో నిస్సారమైన నేలలు మైళ్ల కొద్దీ విస్తరించి ఉన్నాయి. అవి "ఈ గ్రహం మీద మీరు ఒక్కరే ఉన్నారనే భావన కలిగిస్తాయని" అన్నారుజూలా తయారు చేసిన హాబ్ 1లో మూడు వారాలు గడిపిన ఆస్ట్రోనాట్ కూడా ఇదే అభిప్రాయాన్ని భావనవ్యక్తం చేశారు. చల్లగా, ఏకాంతంగా ఉండే ఈ మంచు ఎడారిలో ఒక చిన్న సిమ్యులేటర్‌లో ఆయన మూడు వారాలు గడిపారు."నేను మానవాళి నుంచి, వారు జీవించే పరిస్థితుల నుంచి వేరు పడి ఒంటరి అయ్యాను. నేనిక్కడ ఎలా జీవించాలో ముందే నిర్ణయించారు. ఎప్పుడు నిద్ర లేవాలి, ఎప్పుడు నిద్ర పోవాలి?. ఇలా నేను ఇక్కడ ఉన్నన్ని రోజులు నా ప్రతీ కదలికను 24 గంటల పాటు కెమెరాలో పర్యవేక్షించారు. నా కార్యకలాపాలు, ఆరోగ్యం గురించిన డేటాను బ్యాక్ ఆఫీస్‌కు పంపించారు. అని పేరు చెప్పడానికి ఇష్టపడని 24 ఏళ్ల యువకుడు బీబీసీతో చెప్పారు."తొలి రోజుల్లో అంతా బాగానే ఉంది. అయితే అది ఒకరోజు జరిగినట్లే ప్రతీ రోజూ జరిగేది. ఆ విషయం నాకు అర్థమైంది. అది నా రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసింది. అది నా నిద్ర పోయే సమయాలను కొంతప్రభావితం చేసింది. నా ఏకాగ్రత దెబ్బతింది" అని చెప్పారు.సిమ్యులేషన్‌లో ఉన్న అస్ట్రోనాట్ తన నిద్ర తీరు, హార్ట్ బీట్, ఒత్తిడి స్థాయిలను పర్యవేక్షించేందుకు వీలుగా బయోమెట్రిక్ పరికరాలను ధరించారు. ఆ పరిస్థితులకు ఆయన శరీరం ఎలా స్పందిస్తుందో తెలుసుకోవడానికి ఆయన రక్తం, లాలాజలాన్ని ప్రతి రోజూ పరీక్షించేవారు.